WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
శుక్రవారం మే 2, 2025
సంపుటి - 21 | సంచిక 225 | పేజీలు -12 + 8 | వెల - 7
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

- వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ
- హాజరైన చిత్రరంగ ప్రముఖులు



**ముంబయి, (నినాదం):** భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. ▸▸తరువాయి 2లో

## TV3 CHANNEL

### కెటిఆర్‌కు లండన్ ఆహ్వానం

ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు 4



బలగాల ఆత్మస్థయిర్యం

## దెబ్బతీస్తారా

పహల్గామ్ ఘటనపై వ్యాజ్యంపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, (నినాదం):** వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా క్లిష్ట సమయం. ఉగ్రవాదంపై పోరులో ప్రతి పౌరుడు చేతులు కలపాలి.



## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

- వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**మహబూబ్‌నగర్,(నినాదం):** ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు.

వివరాలు 2లో..

# అధికారుల ఓర్పు మాఫియాదే తీర్పు





### అక్రమార్కుల చెరలో ఇండస్ట్రియల్ పార్కు

- కొండాపూర్ లో కొల్లగొడుతున్న కోట్ల మట్టి
- ఐఐసీ, ఫారెస్ట్, అసైన్డ్ భూముల్లోంచి తరలింపు
- అంతా తెలిసినా పట్టని అధికారులు

**స్టేట్ బ్యూరో, ఏప్రిల్ 30 (నినాదం) :** మట్టి మాఫియా నేర్పరితనం మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కు పనుల్లో తీర్పుగా మారింది.అన్ని హక్కులున్న అధికారిక కంపెనీలకే మట్టి సేకరణలో చుక్కలు చూపిస్తున్నరు. స్థానికులను అడ్డుపెట్టుకుని పెద్ద మొత్తంలో అక్రమానికి పాల్పడుతున్నారు. సర్కారుకు చెందిన కోట్ల సాయిల్ కొల్లగొడుతున్నారు. ఈ మాఫియా తీరు అధికార యంత్రాంగానికి పెద్ద సవాలుగా మారింది. వెరసీ ఇక్కడి రెవెన్యూ, ఫారెస్ట్, మైనింగ్, పోలీసు, పరిశ్రమల శాఖ అధికారులు సదరు మాఫియా కనుసన్నల్లోనే ఉంటారు. నామమాత్రంగా ఒకటో రెండో లైసెన్సులు పొంది ఏడుగురు మాఫియా సభ్యులు వివిధ ప్రాంతాల నుండి ఇక్కడి పారిశ్రామిక వాడకు మట్టిని తరలిస్తున్నారు. ఇదంతా బహిరంగ రహస్యమే అయినా అధికారులెవరూ స్పందించరు.

**ఇదీ అసలు కథ ....**

మెదక్ జిల్లా కొండాపూర్ లో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణంలో ఉంది. దీనికి గాను పారిశ్రామికవేత్తలు ఇతర ప్రాంతాల నుండి తక్కువ రేటుకు మట్టిని తెచ్చుకుంటే ఏడుగురు సభ్యులు గల స్థానిక ఓ ముఠా సభ్యులు లోకల్ ప్రజలను వెంటబెట్టుకుని అడ్డుకుంటున్నారు. లైసెన్సుదారులకు ఒక్కో ట్రిప్పుకు కొంత ముట్ట చెబుతారు. ఒకవేళ లైసెన్స్ తీసుకుని మట్టి తరలించినా మూడు మీటర్ల కంటే ఎక్కువ లోతు తవ్వకూడదనే నిబంధన ఉంది. కానీ వీరు అనుమతులు తీసుకున్న స్థలం నుండి కాకుండా పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా ఇతర స్థలం నుండి తరలిస్తారు. సుమారు 25 నుండి 30 ఫీట్ల వరకు లోతుకు తవ్వి మట్టి తరలిస్తున్నారు. దీంతోపాటు అక్రమంగా తరలింపు కాబట్టి రాత్రిపూట మాత్రమే మట్టిని తరలివస్తుంటారు. ఈ సమయంలో ప్రధాన కూడళ్ల వద్ద వారి మనుషులను కాపలా పెట్టుకుని ఆ ప్రాంతంలోకి ఇతరులు రాకుండా అడ్డుకుంటారు. దీనివల్ల అక్కడి పారిశ్రామికవేత్తలకు తీరని నష్టం వాటిల్లుతోంది. అదే పారిశ్రామికవేత్తలకు అనుమతులు ఇస్తే ఒక ట్రిప్పు మట్టి కేవలం రెండు వేలకే వస్తుంది. ▸▸తరువాయి 2లో

## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్



- తెలంగాణలోనూ తూతూ మంత్రంగా సర్వే
- ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, (నినాదం):** బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారత దేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ ▸▸తరువాయి 2లో

## మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలు

### మహిళల ఆర్థిక స్థిరత్వమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- 410 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని మే 1 (నినాదం న్యూస్):** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ▸▸తరువాయి 2లో

## కులగణనలో తెలంగాణ రోల్ మోడల్



### మా అనుభవాన్ని ఉపయోగించుకోండి

### మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం

- రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు
- రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి
- పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి
- ఏడాది కాలపరిమితిలో గణన పూర్తి చేయాలి
- మీడియా సమావేశంలో కేంద్రానికి సిఎం రేవంత్ సూచనలు



**హైదరాబాద్, (నినాదం):** కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన ▸▸తరువాయి 2లో

## అసకర్ తో చేరువైన మరింత సాంకేతికత

*మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్*



**శేరిలింగంపల్లి, ప్రతినిధి (నినాదం):** హైదరాబాద్ మహా నగరానికి తలమానికమైన హైటెక్ సిటీలో వివిధ రకాల పరిశ్రమలలో నైపుణ్యం, సాంకేతిక సేవలు

## సమ్మె ఆలోచన విరమించుకోండి




ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది..



## కూటమి పాలనలో విచ్చలవిడిగా స్కాములు

- ఇసుక, మట్టి, మద్యం ప్రతిదీ మాఫియానే
- స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీలో వైఎస్ జగన్

▸▸తరువాయి 2లో




## కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

### ప్రతి ఒక్కరూ కష్టపడే అవకాశం ఉండాలి

- యువత వ్యవసాయరంగంలో రాణించాలి
- ఉపాధి హామీ పతకం మనకు గొప్పవరం

**ఉపాధిశ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్**



5

**అమరావతి (నినాదం):** ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు.

మేడే సందర్భంగా గురువారం మంగళగిరిలో ఉపాధి శ్రామికులతో పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుంచి ఉపాధి శ్రామికులు హాజరయ్యారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన వారిలో వివిధ జిల్లాల నుంచి పది మంది అధికారులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కష్టపడడం నేర్చుకోవాలని, వ్యవసాయంలో యువత శిక్షణ పొందాలని అన్నారు.

## యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

### రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తా

- మహిళలు కూడా అన్నిరంగాల్లో రాణించాలి
- 175 నియోజకవర్గాల్లో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు

**నెల్లూరు పర్యటనలో పలు అభివృద్ధి పనులకు బాబు ప్రారంభం**



**నెల్లూరు, (నినాదం):** రైతుల్ని పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలని, దీనిని సాధించేందుకు అండగా ఉంటామన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలని, మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని అన్నారు. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదే అని, పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలిని .. ఉద్యోగాలు చేయడం కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికపై సీఎం మాట్లాడారు.

▸▸తరువాయి 2లో

# అధికారుల ఓర్పు మాఫియాదే తీర్పు

కానీ అక్రమార్కులు ఒక్కో ట్రిప్పుపై రూ 5400 వసూలు చేస్తున్నారు.
దీంతో ఒక్కో కంపెనీ యజమాని లక్షల్లో నష్టపోతున్నారు. ఇటు ప్రభుత్వానికి సైతం ఆదాయం రావడం లేదు.తీవ్ర నష్టం ఏర్పడుతోంది. కేవలం అక్రమంగా మట్టి తరలింపుదారులకే కోట్లాదిగా లాభం చేకూరుతోంది. ఒకరకంగా ఇది ప్రభుత్వాన్ని సైతం సవాలు చేయడమే. ఇంత జరుగుతున్నా అక్కడి అధికార యంత్రం కళ్ళప్పగించి చూస్తుందే తప్ప వీరిని కట్టడి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అనుకుంటే అక్రమంగా వెళ్తున్న సదరు టిప్పర్లను ఫారెస్ట్ అధికారులు నిలిపివేయవచ్చు. అనుమతులు తీసుకున్న స్థలంలో కాకుండా నిషేధిత ప్రాంతాల నుండి లేదా ఇతర భూముల నుండి మట్టిని తరలిస్తున్నందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకునేందుకు అవకాశం లేకపోలేదు. మట్టి తరలింపుకు అనుమతులు ఇచ్చిన మైనింగ్ అధికారులు వారు ఎక్కడి నుండి తీసుకువస్తున్నారనే దానిపై పర్యవేక్షణ చేయడం లేదు. పోలీసులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఫారెస్ట్, విజిలెన్స్ అధికారుల స్పందన లేదు. వీరందరికీ విషయం తెలుసు. స్థానిక పరిశ్రమల యజమానులు పలుమార్లు వీరు దృష్టికి తీసుకువచ్చారు. కానీ స్పందించడం లేదంటే అంతరార్థం ఇట్టే అర్థమవుతుంది. అధికార యంత్రాంగం మొత్తం అక్రమార్కుల వద్ద పెద్ద ఎత్తున లంచాలు తీసుకుంటున్నారన్న విమర్శలకు ఇది బలాన్ని ఇస్తుంది. కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆస్తులను అక్రమార్కులు అప్పనంగా కాజేస్తుంటే అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం చేష్టలుడిగి కూర్చోవడం జరుగుతుంది. ఇది సరైనది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎక్కడ అనుమతులు ఇచ్చారు, ఎవరెవరికి ఇచ్చారు, ఎంత స్థలంలో ఇచ్చారు, ఎన్ని టన్నులకు ఇచ్చారు విచారణ జరపాల్సిన అవసరం ఉందని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరో పక్కన మట్టి లేకపోవడం, ఉన్న స్థలం చదునుగా లేకపోవడంతో పరిశ్రమల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. స్థలం తీసుకున్న యజమానులు రెండు సంవత్సరాల లోపు అక్కడ పరిశ్రమ నిర్మించి ఉత్పత్తులు ప్రారంభించాలి. లేకుంటే ఐఐసి ఆ స్థలాన్ని తిరిగి తీసుకుంటుంది. లేదంటే ప్రస్తుత భూమి విలువపై సంవత్సరానికి ఒక శాతం, రెండవ సంవత్సరానికి రెండు శాతం ఫైన్ చెల్లించాల్సి ఉంటుంది. పెనాల్టీ కట్టకుంటే భూములు వెనక్కి తీసుకోవడంతో పాటు అంతకుముందు కొన్నప్పుడు వారు చెల్లించిన డబ్బులు నుండి పెనాల్టీ డబ్బులు పట్టు కొని మిగతావి యజమానులకు ఇస్తారు. అది కూడా వారి ఇష్టం వచ్చినప్పుడు. ఇప్పటికే చాలామందికి పెనాల్టీ నోటీసులు వచ్చాయి. ఈ విధంగా మట్టి సమస్య ఈ



పరిశ్రమలకు అతి ప్రధానమైనది. మరో పక్కన పరిశ్రమల యజమానుల సంఘం అనుమతులు తీసుకున్నా మట్టి తరలింపును అడ్డుకుంటామని అక్రమార్కులు బెదిరింపులకు దిగుతున్నారు. ఇలాంటి తరుణంలో మట్టి మాఫియా అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకొని వారిని నిలవరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రభుత్వం పరిశ్రమల యజమానులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తద్వారానే పరిశ్రమలు ప్రారంభం కావడానికి సులువు అవుతుంది. ప్రభుత్వ లక్ష్యం కూడా నెరవేరుతుంది.

# కులగణనలో తెలంగాణ రోల్ మాడల్

హైదరాబాద్, (నినాదం): సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడిరది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్‌-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటుకులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడిరచారు. కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు చెప్పారు. మంత్రుల కమిటీ- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని కుల గణన విధి విధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢల్లీజంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

### సమ్మె ఆలోచన విరమించుకోండి

ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలిపోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్‌లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటుబంం మాత్రం కోట్లు వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు‘ అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారుణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండిరగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్‌కు రాజ్యంగ బద్ధంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

అమరావతిలో భూములు ఇచ్చిన వారికి ప్లాట్లను అభివృద్ధి చేసి ఇస్తున్నాం, దీనివల్ల వారు కోటీశ్వరులు అవుతారు. ఎన్నో విద్యా సంస్థలకు భూములు ఇచ్చాం. నేను చేపట్టిన ఎన్నో ప్రాజెక్టులకు సంబంధించి ఏ రైతుకూ అన్యాయం చేయలేదు. అభివృద్ధిని సహించలేని కొందరు ఇబ్బందులు పెడుతున్నారు. నెల్లూరు జిల్లాలో తరతరాలుగా వెనుకబడిన యానాది కుటుంబాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేస్తాం. వీటిలో పరిశ్రమలను తీసుకువస్తాం. వ్యవసాయం తర్వాత పారిశ్రామిక రంగంలో కూడా ఉపాధి అధికంగా లభిస్తుందన్నారు. ఈ పార్కులలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం. గతంలో నేను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చాను. దానివల్ల ఎందరికో ఉద్యోగాలు వచ్చాయి. ప్రస్తుతం ఏఐ వచ్చింది, భవిష్యత్తు కూడా దీనికే ఉంటు-ంది. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కింద అమరావతిలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురంలలో రీజనల్ హబ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడిరచారు. విద్యా సంస్థలను, పరిశ్రమలను అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల ఎందరికో ఉపాధి వస్తుంది. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలి. విదేశాల్లో తెలుగువాళ్లు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలి. దీనిని సాధించేందుకు అండగా ఉంటాం. సింగల్ విండో కింద రుణాలు, సబ్సిడీ ఇస్తాం. పారిశ్రామిక రంగంలో కొత్త విధానానికి శ్రీకారం చుట్టాం. పరిశ్రమల్లో ఉత్పత్తుల మార్కెటింగ్ కు కూడా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదేనని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తాం. పారిశ్రామికవేత్తలను ఎవరూ బెదిరించకుండా చూసుకోవాలి. ఒక్కో పార్కుకు రూ.10-15 కోట్ల మేర నిధులు ఇస్తాం. వీటితో పాటు- ఐదు నుంచి పది ఎకరాలలో నానో పార్కులను కూడా ఏర్పాటు చేస్తాం. రైతులు కూడా పారిశ్రామికవేత్తలుగా మారవచ్చు, అదే మా లక్ష్యం అని సీఎం అన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలి. మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. రాష్ట్ర రాజధాని ఏదంటే ప్రజలు మా అమరావతి అనే చెప్పుకోవాలి. రామయ్య పట్నం పోర్ట్ వద్ద పరిశ్రమలు వస్తున్నాయి. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. దగదర్తిలో విమానాశ్రయ పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారుస్తాం. ఇలా రాష్ట్రమంతా అభివృద్ధి చేయాలనేదే నా ఆలోచన. ఆత్మకూరు నియోజకవర్గానికి సోమశిల నీటిని ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. తెలుగుదేశం పార్టీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేసింది. అందువల్లే నెల్లూరులో పది స్థానాల్లోనూ టీడీపీని గెలిపించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలను ఆత్మకూరులో పెడతాం. అభివృద్ధి ఫలాలు పేదలకు అందాలి, పేదల జీవితాల్లో మార్పు రావాలి. పెన్షన్లను కూడా పెంచాం, విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లను కూడా పెంచిన పార్టీ టీడీపీనే. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వనన్ని పింఛన్లను మన రాష్ట్రం ఇస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. ఇకపోతే ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా..నా రాజధాని అమరావతి అని ప్రతి ఒక్కరు చెప్పుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ప్రారంభించారు. అలాగే వర్చువల్‌గా 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం మొదలుపెట్టారు.14 ఎఫ్ఎఫ్‌సీలు,25 ఎంఎస్ఎంఈ పార్కులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దగదర్తిలో త్వరలోనే ఎయిర్ పోర్టు పనులు ప్రారంభించి, త్వరగా పూర్తి చేస్తామన్నారు. పోర్టులు,రైల్వే లైన్లు, నేషనల్ రోడ్లు వస్తాయన్నారు. ఇప్పటికే చాలా పరిశ్రమలు వచ్చాయి. ఇంకా పరిశ్రమలు వస్తాయన్నారు. సోమశిల నీరు ఆత్మకూరుకి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి ఆనం, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అసకర్ తో చేరువైన మరింత సాంకేతికత

అందించడానికి అందుబాటులోకి అసకర్ ఐటి సంస్థ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లు కొనియాడారు. గురువారం హైదరాబాద్ హైటెక్ సిటీ సైబర్ టవర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అసకర్ ఐటీ ఇంజనీరింగ్ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సంస్థ ఫౌండర్ ప్రభంజన్ రెడ్డి, జనరల్ మేనేజర్, హెచ్‌ఆర్ సాయికుమార్ లతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మెకానికల్, సివిల్ ,ఎలక్ట్రికల్, కెమికల్ వంటి కోర్ ఇంజనీరింగ్ శాఖలకు సేవలు అందిస్తున్న అసకర్ ఐటీ సంస్థ వారు ఏర్పాటు చేసిన ప్రధాన కార్యాలయం ద్వారా మరింత పురోభివృద్ధి సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అకాంక్షించారు. ఇంజనీరింగ్ రంగంలో వివిధ రకాల సేవలను అందించడంతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను, పరిష్కారాలను అందిస్తామని అసకర్ ఐటీ ఫౌండర్ ప్రభంజన్ రెడ్డి తెలిపారు. ప్రీ బిడ్ ఇంజనీరింగ్, బిల్డ్ ఇంజనీరింగ్, స్మార్ట్ కన్వర్షన్స్ , ప్రొక్యూర్ మెంట్ సపోర్ట్ , ఫ్యాబ్రికేషన్ , ప్రాజెక్ట్, నిర్వహణ, నాణ్యత నిర్వహణ, మ్యాన్ పవర్ తదితర సేవలను ఇంజనీరింగ్ , సాఫ్ట్‌వేర్ సంస్థలకు అందిస్తుందిస్తున్నామని వివరించారు. దీంతో పాటు చమురు, గ్యాస్ ,పెట్రోకెమికల్ , రిఫైనరీ, లోహాలు , ఖనిజాలు, పవర్ , క్రయోజెనిక్స్, రసాయనాలు, ఎరువులు, నీటి శుద్ధి , మౌళిక సదుపాయాలు, భవన రంగాల్లో ఇంజనీరింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు.

# ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్ మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

# బలగాల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు కాస్త బాధ్యతతో వ్యవహరించండి. అందులో సున్నితత్వాన్ని అర్థం చేసుకోండి. ఇలాంటి చర్యలతో మన బలగాల ఆత్మస్థయిస్థైర్యాన్ని దెబ్బతీయాలను కుంటున్నారా? మీక్కూడా దేశంపై బాధ్యత ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని ధర్మాసనం సూచించింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ముష్కరులు జరిపిన పాశవిక దాడితో యావత్ దేశం ఉలిక్కి పడిరది.
ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని దేశమంతా ఒక్కటైంది. ఈ నేపథ్యంలో పహల్గాం దాడి పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని కోర్టు పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి అంశాలను న్యాయ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించొద్దని, ఉగ్రవాద ఘటనల విచారణకు జడ్జీలు నిపుణులు కారని ధర్మాసనం వెల్లడిరచింది. అయితే, ఇతర రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే తాను ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసినట్లు- పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. విద్యార్థుల కోసమే అయితే హైకోర్టులకు వెళ్లొచ్చని తెలిపింది.
కోర్టు సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 26 మంది ప్రాణలు కోల్పోయారు. ఈ దాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి గట్టిగా బదులిస్తామని భారత్ స్పష్టంగా చెప్పింది.

# ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడిరచారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండిరగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం..

# కూటమి పాలనలో విచ్చలవిడిగా స్కాములు

**అమరావతి :**వైసిపి ప్రభుత్వ హయాంలో కార్యకర్తలకు అనుకున్న మేరన్యాయం చేయలేకపోయామని, జగన్ 2.0లో అందరికీ పెద్దపీట వేస్తామని మాజీ సిఎం, వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులతో గురువారం తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో విచ్చలవిడిగా స్కాములు జరుగుతున్నాయని తెలిపారు. ఇసుక, మట్టి, మద్యం ప్రతిదీ మాఫియా నడుస్తోందని విమర్శించారు. ఊరిలో ఎక్కడ చూసినా బెల్టు షాపులే దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దోపిడీ చేస్తున్నారని వివరించారు. రాష్ట్రమంతా దోచుకో, పంచుకో తినుకో అనే పద్ధతి నడుస్తోందని, అడ్డగోలుగా భూ దోపిడీ సాగుతోందని పేర్కొన్నారు. రూపాయికి ఇడ్లీ రాకపోయినా ఎకరం భూమి మాత్రం ఇస్తున్నారని విమర్శించారు. ఊరుపేరులేని కంపెనీలకు భూములు దారదత్తం చేస్తున్నారని, మొబిలైజేషన్ అడ్వాన్సులు పేరిట దోచుకుంటు-న్నారని వివరించారు. చంద్రబాబుకు ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెబుతారని విమర్శించారు. ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు చూపించిన తెగువ అమోఘమని, నిబద్ధతతో నిలబడ్డారని పేర్కొన్నారు. విశ్వసనీయ రాజకీయాలు అంటే వైసిపి ప్రజాప్రతినిధులను చూసి చంద్రబాబు నేర్చుకోవాలన్నారు. రాష్ట్రం రాక్షస పాలనలో ఉందని, దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓడినా ప్రజల గుండెల్లో ఉన్నామని తెలిపారు. వైసిసి కార్యకర్తలు ప్రజల వద్దకు కాలర్ ఎగరేసుకుని వెళ్లగలరని, టిడిపి శ్రేణులు వెళ్లే పరిస్థితి లేదని పేర్కొన్నారు. జగన్ హయాంలో ప్రతి ఇంట్లోకి నాలుగు వేళ్లు వెళ్లేవని, చంద్రబాబు వారి కంచాన్ని లాగేసుకున్నారని వివరించారు. కార్యకర్తలు పడుతున్న కష్టాలను చూశానని, వారివద్దకే జగన్ పాలన ఉంటుదని పేర్కొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలు

గురువారం మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం, ఇందిరా మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన 2.5 లక్షల విలువ గల మొబైల్ క్యాంటీన్, మార్కెట్ ఏరియాలో 5 లక్షల విలువగల నైనిక నైటీస్, ఫ్యాషన్ వేర్ మ్యాచింగ్ సెంటర్ ఆయన ప్రారంభించారు. పాత పాల కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలం పరిశీలించారు. మొబైల్ క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి అధికారులతో కలిసి టిఫిన్ చేసి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. మహిళలు ఆదాయ మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం ద్వారా 10 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని ఆయన తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. మంథని పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి జాబితాలో 410 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, ఇండ్ల స్థలం లేని వారికి కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వ స్థలం గుర్తించే కార్యక్రమం కలెక్టర్, ఆర్డీఓ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ప్రజలు ఓపికతో ఉండాలని ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద క్యాంటీన్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి వివిధ అంశాలలో మహిళలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం । తెలంగాణ
2 మే 2025
www.ninadam.co.in

IN THE COURT OF THE V ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: LB NAGAR.
O.S.NO. 331 OF 2025

Between: -
1) Gangam Madhusudhan S/o. G. SatyanarayanAged about: 47 Years, Occ: Private Service,R/o. H. No. 1-6-108/1/A, St. No. 35, Near Narashima Swamy Temple, Phanigiri Colony Indira Nagar, Chaitanyapuri, Saroornagar, Hyderabad. 500 060

2) Gangam Joshitha D/o. Gangam Madhusudhan Aged about: 18 Years, Occ: Student, R/o. H. No. 1-6-108/1/A, St. No. 35, Near Narashima Swamy Temple,Phanigiri Colony Indira Nagar, Chaitanyapuri, Saroornagar, Hyderabad. 500 060 ...Plaintiffs

AND

1) The Tahsildar, Saroornagar Mandal, Office at: Rd Number 13, Saroornagar, Gayatri Nagar, Hyderabad, Telangana 500035,
2) All concerned ...Defendants.

To:
All concerned. ..Defendant No.2

The above-named plaintiffs had filed the above suit O.S. No. 331 of 2025 on the file of the Hon'ble V Addl Junior Civil Judge, Ranga Reddy District, at: LB Nagar, for declaration to declare that the plaintiffs are the legal heirs of Late Gangam Swapna and for other reliefs. The said suit O.S. No. 331 of 2025 is posted to 20-06-2025 for the objections if any from the objectors, before the said Hon'ble Court either in person or through an Advocate at 10-30 A.M. failing which the matter will be decided ex-parte.

(By order of the Court)
M/S. S & T LAW ASSOCIATES
P.S. TEJAS
B.SAMYUKTHA
ADVOCATES FOR PLAINTIFFS
(O): M. No. 4-2-611/6, Mahakali Temple Lane, Ramkoti, Hyderabad
Cell: 8885264330

IN THE COURT OF THE HON'BLE VTH ADDL. DISTRICT CIVIL JUDGE RNAGA REDDY DISTRICT AT: LB NAGAR
OS NO. 609 OF 2024

Between:
M/s. Sri Sai Ram Projects Limited and 2 others ...Plaintiffs

AND

IRA Realty Tech Pvt. Ltd and 12 others ... Defendants

To,
**1) IRA Realty Tech Pvt. Ltd.,**
Rep by its Managing Director Sri Narsi Reddy R/o 4-49/2, Besides Anvaya Conventions Road Financial District, Vattinagulapally,Hyderabad, Telangana 500 032. **(Defendant No.1)**
2) M/s Ektha Gateway Towers LLP Rep by its partner Musani Sreenivasa Reddy SY NO-37, white fields, plot no.2&3, Suite 7&8 4th floor Ektha towers, Kondapur,Hyderabad Telangana 500084. **(Defendant No.2)**
3) **Sri D. Gopalji** S/o Late D. Nageshwar Rao Age: 46 years Occ: BusinessR/o 14-2-79, Chandanwadi, Gosha Mahal,Hyderabad **(Defendant No5)**
4) Sri Dandodikar Bajrang s/o Dandodikar Laxmanji age: 62 years R/o: H.No. 13-3-748/A/2,L.N Nagar, Jiyaguda, Hyderabad. **(Defendant No.6)**
5) Smt.M.Anjali w/o Sri M. Srinivas Goudaged about 44 years occ: House wife R/o H NoR/o: H.No. 16-7-732, Osmanpura, Chaderghat, Hyderabad, Telangana **(Defendant No.7)**
6) Sri T.Vijaya Rama Rao, s/o Late P. Raghava Rao aged: 64 years occ: Business R/o: H.No. 5-1-527, Jambagh, Hyderabad and presently at 2-6-245, Nakalgutta, Hanamakonda, Warangal. **(Defendant No.8)**
7) Smt. V. Vedavathi, w/o V. Venkat Narasimha Rao age: 65 years occ: Business Flat No. 234, Jamuna Arcade, Jambagh, Hyderabad,TS **(Defendant No.9)**
8) Smt. D. Vimala Bai W/o Late D. Nageshwar Rao aged about 59 years R/o 14-2-79,Chandanwadi, Goshamahal, Hyderabad. **(Defendant No.10)**
Defendants

Whereas the above-named Plaintiffs has instituted the above suit in **OS NO. 609 OF 2024** for permanent injunction. You the Defendants, in the above suit, are hereby summoned to appear before the court in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 12th day of June 2025, at 10:30 A.M, if you fail to appear before the court on 12-06-2025, the suit will be heard and determined your absence. Take notice that in default of your appearance the suit will be heard and determined your absence.

**(BY ORDER OF THE COURT)**
Sd/-
**M/s. D.Madhava Rao,** Advocates,
M/s. DMR Law Chambers,
#41, Ishaq Colony, Secunderabad.
Ph:9948964840
**D. Raghavendar Rao**
B.A., LLB (Hons)
Advocate High Court I T.S.
Cell: 96767 36767
raghav@dmrlawchambers.com
DMR Law Chambers
#41, Ishaq Colony,
Wellington Road, Near AOC Center,
Secunderabad-15.
www.dmrlawchambers.com

IN THE COURT OF THE HON'BLE VTH ADDL. DISTRICT CIVIL JUDGE RNAGA REDDY DISTRICT AT: LB NAGAR
IA No 935 of 2024 In
OS NO. 609 OF 2024

**Between:**
M/s. Sri Sai Ram Projects Limited and others. ..Petitioners/Plaintiffs

**AND**

IRA Realty Tech Pvt. Ltd and 12 others **.. Respondents/Defendants**

**To,**
**1) IRA Realty Tech Pvt. Ltd.,**
Rep by its Managing Director Sri Narsi Reddy R/o 4-49/2, Besides Anvaya Conventions Road Financial District, Vattinagulapally, Hyderabad, Telangana 500 032. **(Respondent No.1)**
2) **M/s Ektha Gateway Towers LLP**
Rep by its partner Musani Sreenivasa Reddy SY NO-37, white fields, plot no.2&3,Suite 7&8 4th floor Ektha towers, Kondapur, Hyderabad Telangana 500084. **(Respondent No.2)**
3)**Sri D. Gopalji** S/o Late D. Nageshwar Rao Age: 46 years Occ: business R/o 14-2-79, Chandanwadi, Gosha Mahal, Hyderabad **(Respondent No.5)**
4) Sri Dandodikar Bajrang s/o Dandodikar Laxmanji age: 62 years R/o: H.No. 13-3-748/A/2,L.N Nagar, Jiyaguda, Hyderabad. **( Respondent No.6)**
5) **Smt.M.Anjali** w/o Sri M. Srinivas Goud aged about 44 years occ: House wife R/o HNo R/o: H.No. 16-7-732, Osmanpura, Chaderghat, Hyderabad, Telangana. **(Respondent No.7)**
6) **Sri T.Vijaya Rama Rao**, s/o Late P. Raghava Rao aged: 64 years oce: Business R/o: 11.No. 5-1-527, Jambagh, Hyderabad and presently at 2-6-245, Nakalgutta, Hanamakonda, Warangal. **(Respondent No.8)**
7)**Smt.V. Vedavathi,** w/o v, Venkat Narasimha Rao age: 65 years occ: Business Flat No. 234,Jamuna Arcade, Jambagh, Hyderabad, TS **(Respondent No.9)**
8) Smt. D. Vimala Bai W/o Late D. Nageshwar Rao aged about 59 years R/o 14-2-79, Chandanwadi, Goshamahal, Hyderabad. **(Respondent No.10)**
.... Defendants

Whereas the above-named Plaintiffs has instituted the above **IA No 935 of 2024 In OS NO. 609 OF 2024** for Ad-interim Injunction. You the Respondents/ Defendants, in the above suit, are hereby issued NOTICE to appear before the court in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the IA or who shall be accompanied by some person able to answer all such questions on the 12 th day of June 2025, at 10:30 A.M, if you fail to appear before the court on 12.06.2025, the IA will be heard and determined your absence. Take notice that in default of your appearance the IA will be heard and determined your absence.

**(BY ORDER OF THE COURT)**
Sd/-
**M/s. D.Madhava Rao,**
Advocates,
M/s. DMR Law Chambers, #41, Ishaq Colony, Secunderabad.
Ph:9948964840
**D. Raghavendar Rao**
B.A., LLB (Hons)
Advocate High Court IT.S.
Cell: 96767 36767
raghav@dmrlawchambers.com
DMR Law Chambers
#41, Ishaq Colony,
Wellington Road, Near AOC Center,
Secunderabad-15.
www.dmrlawchambers.com

# కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి**




**హైదరాబాద్, మే1 (నినాదం న్యూస్) :** మే డే సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జీహెచ్ ఎంసీ పారిశుద్ధ కార్మికులు, విజయ డైరీ కార్మికులతో కలిసి ఐఎన్‌టీ యూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "మే డే సందర్భంగా కార్మికులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు. మీరు అందిస్తున్న సేవలే మన సమాజ నిర్మాణానికి బలమైన మూలస్తంభాలు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. వారి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. అదే విధంగా టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "కార్మికుల ప్రోత్సాహం, ధైర్యంతోనే తెలంగాణ ఉద్యమం విజయవంతమైంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మేము ఎల్లప్పుడూ కృషి చేస్తామని" అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు మరియు విజయ డైరీ కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి, వారి సేవలను గుర్తించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సన్నబియ్యం పంపిణీ పథకం పేదల ఆరోగ్యం కోసం రూపొందించింది

- **డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి**



**హైదరాబాద్, మే1 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డిలతో కలిసి తార్నాకలోని చింతల్ బస్తి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "సన్నబియ్యం పంపిణీ పథకం పేదల ఆరోగ్యం కోసం చిత్తశుద్ధితో రూపొందించింది. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు పోషకాలు సమృద్ధిగా అందుబాటులోకి వస్తాయి అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం పలు ప్రయోజనకరమైన పథకాలను చేపడుతోంది. ఇందులో భాగంగా సన్నబియ్యం పథకంతో పాటు పేదలకు ఉచిత విద్య, మెరుగైన ఆరోగ్య సేవలు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోంది. ఈ పథకాలు సామాజిక న్యాయం లక్ష్యంగా ఉంచుకొని ప్రజలకు మేలు చేయాలని సంకల్పించాయి. పథక ప్రారంభోత్సవంలో పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొని తమ అనుభూతులను వ్యక్తం చేశారు.

# ఉగ్రవాదులను వెంటనే హతమార్చాలి



**అల్వాల్, మే 1 (నినాదం న్యూస్) :** భారతీయులను అందులో హిందువులను వెతికి మరి 28 మందిపై దాడి చేసి చంపడం మహాగోరమని ఉగ్రవాదులను వెంటనే హతమార్చాలని బిజెపి నాయకులు అన్నారు. పెహల్గం లో హిందువుల పైన ఉగ్రమూకల దాడిని ఖండిస్తూభారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ నగర్ నుండి మెయిన్ రోడ్ మీ సవ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు కందుకూరి కరుణశ్రీ ,మాచర్ల శ్రీనివాస్, ఉదయ్ ప్రకాష్, అనురాధ, రమాకాంత్, దేవి, కాలనీ వాసులు అనిల్, సౌజన్య, నితిన్, లక్ష్మి, మహాలక్ష్మి, రజిని శ్వేత మాధవి తదితరులు పాల్గొన్నారు

# కార్మిక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేఎం ప్రతాప్

- **కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతా అండగా నిలుస్తా**



**కుత్బుల్లాపూర్, మే 1 (నినాదం న్యూస్) :** ప్రపంచ కార్మికుల దినోత్సవం, మే డే సందర్భంగా ఐడిఏ కూకట్పల్లి లో గల ఆల్ మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో, ఐడిఏ జీడిమెట్ల లో ఐఎన్‌టియుసి జెండాను కార్మిక యూనియన్ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కె.యం.ప్రతాప్ హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు మే డే శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం కేఎం ప్రతాప్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానన్నారు.ఎల్లవేళలా కార్మికులకు అండగా నిలిచి కార్మికుల శ్రేయస్సుకు శమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యూనియన్ జనరల్ సెక్రెటరీ శాంతారావు, ఉపాధ్యక్షులు రాంచందర్, శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి జయన్న, సంయుక్త కార్యదర్శి మల్లికార్జున్, కార్యనిర్వాహక కార్యదర్శులు సురేష్, చిన్నపురెడ్డి తదితరులు పాల్గొన్నారు

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
Chola Enter a better life
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032, టి.ఎన్.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డు ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు)ను సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా నిర్మాణాత్మకముగా స్వాధీనములోకి చేసుకోబడినవి, వాటిని దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడును.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా రుణగ్రహీత/తనఖాదారులు/ సందర్భాన్ని బట్టి సంబంధిత రుణగ్రహీత/ తనఖాదారులు/ (మరణించినందున) యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైని(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| [A] | [B] | [C] | [D] | [E & F] | [G] |
|---|---|---|---|---|---|
| రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | స్థిరాస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ | స్వాధీనతా రకము | రిజర్వు ధర (రూ.లలో)<br>బయానా (రూ.లలో) | వేలం తేదీ & సమయం |
| రుణ ఖాతా నెం (లు): HL22HBD000084153<br>శ్రీ/శ్రీమతి మహ్మద్ ఆసిఫ్<br>శ్రీ/శ్రీమతి జరీనా బేగం<br>ఇరువురి నివాసం: ఇ.నెం. 6-173, రామ్‌నగర్ కాలనీ, షాద్‌నగర్, చేతన్‌పల్లి ఫరూక్ నగర్ మండలం, చేతన్‌పల్లి రైల్వే గేట్, షాద్‌నగర్, తెలంగాణ - 509216 మరియు ప్లాట్ నెం. 111, సర్వే నెం. 692, గణేష్ నగర్ కాలనీ, రెసిడెన్షియల్, చేతన్‌పల్లి శివార్ గ్రామం, ఫరూక్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-509216. | తేది. 29.04.2025 నాటికి రూ. 37,86,578/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఫరూక్‌నగర్ మండలం, షాద్‌నగర్ మున్సిపాలిటీ చేతన్‌పల్లి గ్రామం, గణేష్ కాలనీ వద్ద సర్వే నెంబర్ 692 లో 125.0 చ.గజాల విస్తీర్ణముతో ప్లాట్ నెంబర్ 111 లో ప్లింత్ ఏరియాతో కలిగి ఆర్‌సిసి స్లాబ్ తో గ్రౌండ్ ఫ్లోర్ లో గల గృహము యావదాస్తి. ప్లాట్ సరిహద్దులు ఉత్తరం: 110, దక్షిణం: 112, తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెంబర్ 97. | [illegible] | రూ. 38,45,880/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై మాత్రమే)<br>రూ. 3,84,588/- (రూపాయలు మూడు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) | 19.05.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |

తనిఖీ తేది & సమయం : 15.05.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
పాల్గొనుటకు బిడ్/ బయానా/ అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 16.05.2025న సా॥ 05.00 గం॥ల వరకు

* చెల్లింపు తేదీ మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥నవి అదనము.
ఆస్తి తనిఖీకి సంబంధించి ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందుటకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు శ్రీ మల్యాల రవికిరణ్ వారిని మొబైల్ నెం. 9550507572, శ్రీ విక్రమ్ రెడ్డి వారిని మొబైల్ నెం. 9291506151, ఇ-మెయిల్ ఐడి: ravikiranmg@chola.murugappa.com / శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖవి, సంప్రదించు నెం.7305990872, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణ భారములు ఏమీ లేవు.

తేది : 29.04.2025
ప్రదేశం : రంగారెడ్డి, తెలంగాణ
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

# ఖమ్మం జిల్లా క్రీడా రంగానికి నూతన శోభ

- **ఖమ్మం పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్**
- **నేడు భూమి పూజ చేయనున్న మంత్రి తుమ్మల**
- **రూ.8.50 కోట్లతో ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం**
- **జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక కానున్న ఖమ్మం**
- **ఖమ్మం యువత,క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు**



**ఖమ్మం, మే1 (నినాదం న్యూస్):** ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నూతన శోభను సంతరించుకొనుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం సాయంకాలం 5-00 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. రూ 8.50 కోట్ల వ్యయంతో క్రీడాకారుల యువత కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఈ ట్రాక్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ట్రాక్ నిర్మాణానికి కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం జాతీయ అంతర్జాతీయ అథ్లెటిక్స్ కు వేదిక కానుంది.

**-మౌలిక సదుపాయాల లక్ష్యంగా మంత్రి తుమ్మల అడుగులు..**
ఖమ్మం జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియం తో పాటు మిగతా స్టేడియాలలో అన్ని మౌలిక వసతులు కల్పనకు చర్యలకు పూనుకున్నారు. ప్రప్రదమంగా ఖమ్మం జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియంలో అత్యాధునికంగులతో జాతీయ ప్రమాణాలతో ఈ సింథటిక్ ట్రాక్ నిర్మాణం చేస్తున్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నారు.

**-క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు...**
ఖమ్మం జిల్లా కేంద్రంలో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సింథటిక్ ట్రాక్ వల్ల క్రీడాకారులు మెరుగైన నైపుణ్యాలు మెలకువలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. యువత క్రీడాకారులకు సింథటిక్ ట్రాక్ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపయోగపడుతుంది. శిక్షణకు వజ్రాయుధం లాంటి ఈ ట్రాక్ లక్షలాదిమంది క్రీడాకారులను తయారు చేసేందుకు ఉపయోగపడుతుందని క్రీడాభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక ఉండే ఈ సింథటిక్ ట్రాక్ అరుదుగా కనిపిస్తుంది. ఖమ్మం నగరంలో దీనిని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు క్రీడాభిమానులు కృతజ్ఞతలు అర్ధధ్వానాలు వ్యక్తం చేస్తున్నారు.

**-సింథటిక్ ట్రాక్ తో అద్భుత ప్రయోజనం....**
సింథటిక్ అథ్లెటిక్ నిర్మాణంతో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలకు వేదిక కానుంది. అథ్లెటిక్ శిక్షణ మరియు పోటీకి మన్నికైన, స్థిరమైన మరియు సురక్షితమైన ఉపరితలాన్ని కలిగి ఉంటుంది. ఇది వేగవంతమైన సమయాలకు, గాయాల ప్రమాదాలను తగ్గిస్తుంది. సింథటిక్ ట్రాక్లు అన్ని వాతావరణాలకు అనుకూలంగా ఉంటాయి, కనీస నిర్వహణ అవసరం మరియు వివిధ అథ్లెటిక్ కార్యకలాపాల కోసం రూపొందించబడతాయి. సహజమైన అథ్లెటిక్ ట్రాక్తో పోలిస్తే, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్స్ అథ్లెట్ల కోసం మెరుగైన ఉపరితలాన్ని మరియు సౌకర్యాన్ని సింథటిక్ ట్రాక్ అందిస్తుంది. అందువలన జిల్లా స్థాయి నుండి యొక్క కొరకు సింథటిక్ ట్రాక్ తప్పనిసరి అయినది.అంతే కాకుండా 2024 లో జరిగిన క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయి లోనే అథ్లెటిక్స్ నందు మన సర్దార్ పటేల్ స్టేడియం నందు శిక్షణ తీసుకున్న క్రీడాకారులు ఎక్కువ (12) బంగారు పతకాలు మన ఖమ్మం జిల్లా వాళ్ళు కావటం గమనార్హం. మన జిల్లా నుండి ఎక్కువ మంది నందు జాతీయ స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి లో పతకములు సాదించుటకు సింథటిక్ ట్రాక్ ద్వారా అనేక అవకాశాలు మెరుగుపడతాయి..

# పేదల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి అభిమతం

- **జెఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్**



జవహర్ నగర్ మే 1 ( నినాదం న్యూస్): పేదల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి అభిమతమని పేదల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన రవి అనారోగ్యానికి గురవ్వగా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో రవి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో ఆరు గ్యారెంటీ పథకాలు ఒక్కొకటిగా అమలవుతున్నాయని ఇందిరమ్మ రాజ్యంలో పేదలు సంతోషంగా ఉండాలనే మా అభిమతం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కులగణనను చేసి దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచిందని ప్రగతిలో దేశంలోనే ఉన్నత స్థానం లో నిలిచిందని పేదలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఉద్దేశంతో సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకం భాస్కర్ పటేల్, యాదగిరి యాదవ్, బుజ్జి, వినీత్, రాజు యాదవ్ ,అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- **సొంటి రెడ్డి పున్నారెడ్డి**
- **శిబిరానికి తరలివచ్చిన వందలాది మంది రోగులు**
- **శిబిరంలో అవసరమైన వారికి కావలసిన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ**



**కుత్బుల్లాపూర్, మే 1 (నినాదం న్యూస్) :** శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్, లలితా ఆస్పత్రి వారు సమన్వయంతో గాజులరామారం డివిజన్ ఉమాదేవి నగర్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరముకు విశేష స్పందన లభించిందని ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి హాజరైన రోగులకు అవసరమైన వారికి వైద్యులు ఈసీజీ తీయడంతోపాటు ఉచితంగా వివిధ రకాల పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో బిపి షుగర్ రోగులకు కావలసిన పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. అనంతరం పేషెంట్లు మాట్లాడుతూ ఉచిత పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత మందులు ఇవ్వడం చాలా ఆనందంగా ఆనందంగా ఉన్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ మహమ్మద్, లాల్ గిరి, దండే సతీష్ ,మరలింగ ,కమిటీ సభ్యులు సమ్మయ్య యాదవ్ , రాములు గౌడ్ , అశోక్ చారి ,ఎస్పీ గోపాల్ , వెంకట సాయి , మనోజ్ ,రోహిత్, సాయి , స్వరూప్ ,వంశీ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి శ్రామికులే "వెన్నెముక"

- **సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**
- **ప్రపంచ కార్మిక దినోత్సవం**



**చేవెళ్ల, మే 1(నినాదం న్యూస్):** దేశ అభివృద్ధిలో కార్మికులు కర్షకులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని సిఐటియు జిల్లా సహాయ కార్య దర్శి అల్లి దేవేందర్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో కార్మికుల తో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి సిఐటియు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అలీ దేవేందర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మేడేను కార్మికులు జరుపుకుంటున్నారని మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మనదేశంలో కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోర్సుగా మార్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టేలా చేస్తున్నారని అన్నారు మే డే పోరాటం ఎనిమిది గంటల పని విధానం కోసం జరిగిన పోరాటమని కానీ నేటి మన పాలకులు ఎనిమిది గంటల పని విధానాన్ని తీసివేసి 12 గంటలకు పొడిగించా లని చూస్తున్నారని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారు లకు అనుకూలంగా అనేక కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నారని అన్నారు రాబోయే రోజులలో కార్మిక వర్గం కార్మిక వ్యతిరేక చట్టాలపై అనేక పోరాటాలు సమరశీల ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు స్వప్న ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు యలాల ప్రభాకర్ రెడ్డి చేవెళ్ల మున్సిపల్ యూనియన్ నాయకులు దస్తగిరి ఎల్లయ్య గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నర్సింలు మల్లయ్య అంగన్వాడి టీచర్లు మున్సిపల్ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు ట్రాన్స్పోర్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నుపై 5శాతం పర్సెంట్ రాయితీ సద్వినియోగం చేసుకోండి

- **మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్**






**చేవెళ్ల మే 0 1 (నినాదం న్యూస్ ):** పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కమిషనర్ ఓ ప్రకటన ద్వారా తెలుపుతూ. 30, 4,2025 సంవత్సరానికి ఇంటి పన్ను చెల్లించిన వారికి ప్రభుత్వం 5 రాయితీని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోందని,ఈ గడువు ముగియగా మరో మారు అవకాశం కల్పిస్తూ, 07 05 2025 వరకు గడువును పొడిగించిందని, ఈ అవకాశాన్ని మున్సిపల్ పరిధిలో గ్రామాల ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ గడువు 3, 5, 2025 పొడిగించిందని, ప్లాట్ల యజమానులు పైన తెలిపిన గడువులోపు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సదునోగపరుచుకోవాలని తెలిపారు.

# చికాగో వీరుల పోరాట ఫలితమే 8గంటల పనిసమయం : బుస్స చంద్రయ్య




**కొడంగల్, మే1 (నినాదం న్యూస్) :** అమెరికాలోని చికాగో వీరుల త్యాగ ఫలితమే ప్రస్తుత ఎనిమిది గంటల పని సమయం అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అన్నారు.మే డే సందర్భంగా బొంరాస్ పేట్ మండల కేంద్రంలో ఆటోయూనియన్,ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, హాస్టల్ వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది,మధ్యాహ్న భోజనం సిబ్బంది ఆధ్వర్యంలో మేడే సంబురాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రమజీవులకు అండగా వారి కష్టానికి తగ్గ ఫలితం దక్కేదాకా ఎర్రజెండా అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఒకవైపు పని దినాలు పెంచి మరోవైపు లేబర్ కోడ్ రూపంలో నూతన చట్టాలను తీసుకొచ్చి కార్మిక వర్గ ప్రజాతంత్ర హక్కులను అణచివేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అధ్యక్షులు పకీరప్ప, ఉపాధ్యక్షులు మొగులప్ప, కార్యదర్శి వెంకటలక్ష్మి, సుగుణమ్మ, మాఫీ వెంకటయ్య, విజయ్ కుమార్, రెహనా, నవనీత, యాదమ్మ, వెంకటమ్మ, టి రాజు, డి రాములు , తదితరులు పాల్గొన్నారు.

# కుడితిలో పడ్డ ఎలుకలా కాంగ్రెస్ !

సంపాదకీయం

కులగణనపై కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకోవడంలో రాజకీయ ఎత్తుగడ ఉండే ఉంటుంది. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా కేబినేట్ కులగణన నిర్ణయం తీసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. ఓ రకంగా కులగణనతో మోడీని ఇరుకున పెట్టాలని చూసిన రాహుల్‌ను గట్టి దెబ్బే కొట్టారని అనుకోవాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ రాహుల్ ఎంతగా వగచినా...ఇక్కడ చేసిన కులగణనతో ఒరింగేమీ లేదు. కులగణన చేపట్టామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ముందుగా సిఎం సీటును బిసిలకు ఇవ్వలేరు. ఇవ్వాలని రాహుల్ కూడా పట్టుబట్టలేరు. అలాగే కులగణన కావాలంటూ గొంతుచించుకుంటున్న రాహుల్ తమ కుటుంబంలోని మూడు పార్లమెంట్ సీట్లను ముగ్గురు బిసిలకు ఇవ్వలేరు. కేవలం రాజకీయ డ్రామాల కోసం ఏదో ఒక సమస్యను తెరపైకి తేవడం, వాదులాడడం, గొంతు చించుకోవడం తప్ప..నిజంగా పేదలకు మంచి చేయాలన్న ధృఢసంకల్పం రాజకీయ నాయకుల్లో కొరవడుతోంది. దళితులు, ఆదివాసీలు, బిసిల పేర్లు చెప్పి ఓట్లు దండుకునే యత్నం తప్ప మరోటి కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యలో కొన్నేళ్లు తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..కులగణనపై నోరు మెదపలేదు. పదేళ్ల యూపిఎ పాలనలో కూడా రాహుల్‌కు ఈ ధ్యాస రాలేదు. మోడీ అధికారంలో రావడం...పాతుకు పోగానే రాజ్యాంగం, కులగణన గుర్తుకు వచ్చి ఊరూవాడా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణలో కూడా అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికల ముందు ప్రస్తావించిన సమస్యలపై పట్టింపు లేదు. అవినీతిలో కెసిఆర్ మునిగాడని, పదిలక్షల కోట్లు సంపాదించారని పదేపదే పాటపాడుతున్న అధికార కాంగ్రెస్ అవినీతిని రుజువు చేయలేక చతికిల పడిరది. అందుకే రాజకీయాల్లో ఎవరి ఎజెండాలు వారివే. వాటిని తిప్పికొట్టేందుకు సహజంగానే ఎత్తులు వేస్తుంటారు. కాంగ్రెస్‌ను మరింత దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో ఇక వారికి ఈ అంశంపై మాట్లాడే అవకాశం లేకుండా చేయడమే మోడీ ఎత్తుగడగా కనిపిస్తోంది. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే చూడాలి. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ, రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోకసభలోనే వ్యతిరేకిం చారంటూ బిజెపి నుంచి విమర్శలు వచ్చాయి. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులగణన గురించి ఆలోచన చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్న బిజెపి ప్రశ్నలకు కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు. కాంగ్రెస్ తన విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని దానిచుట్టే కార్యాచరణను రూపొందించుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్ల ఆధిక్యతను సాధించకుండా చేయటంలో కాంగ్రెస్ రాజ్యాంగం, కులగణన ప్రచారం బాగానే అడ్డుపడిరది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ, దీనికి తామే రోల్ మోడల్ అని రేవంత్‌రెడ్డి ఇప్పటికీ పదేపదే ప్రచారం చేస్తున్నారు. అందుకే బిజెపి ఓ రకంగా ఎత్తుకు పైఎత్తు వేసిందనే చెప్పాలి. కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రంను దెబ్బతీసే ఆలోచనలో భాగంగానే బిజెపి జనగణన–కులగణను ఆమోదించి ఉంటుంది. ఓ రకంగా రాజకీయంగా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం గానే చూడాలి. ఇది కాంగ్రెస్ చంకలు గుద్దుకుని ఎగిరే సందర్భం కూడా కాదు. బిజెపిని తక్కువ అంచనా వేసిన రాహుల్ తను తీసుకున్న గోతిలో తానే పడ్డారు. బిజెపి ఇలా చేస్తుందని ఊహించవుండరు. కులగణనపై కాంగ్రెస్ రాజకీయం గా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని చెప్పాల్సిందే. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే అసలు రంగు బయటపడుతుంది. ఒక్క కులంతోనే సరిపుచ్చకుండా సామాజికంగా వారి ఆర్థిక స్థిగతులను కూడా వెలికి తీస్తే మంచిది. అప్పుడు కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు అర్థం లేకుండా పోతుంది. ఎందుకంటే మారిన ప్రపంచ పరిస్థితుల్లో కులాల ఆధారంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని నిర్వచించలేని రోజులు ఇవి. కుల రిజర్వేషన్లు వచ్చినా అవి కేవలం..ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ. ప్రైవేటు రంగానికి కూడా రిజర్వేషన్లను వర్తింపచేయాలనే డిమాండు ఉధృతమైనా ఆచరించడానికి ఆయా సంస్థలు సిద్దంగా లేవు. అలా చేస్తే వారు బిచాణా ఎత్తేస్తారు. నిజానికి కులాలకు ఎంతవరకూ రిజర్వేషన్లు ఉండాలన్న విషయంపై రాజకీయంగా ఇప్పటివరకూ ఏకాభిప్రాయం లేదు. కులజనాభాను బట్టి వాటాలు నిర్ణయించి, ఉద్యోగావకాశాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తే..అది రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తుంది. ముందుగా రాజకీయంగా పదవులను ఇవ్వాలని కోరుతారు. సిఎంలు మొదలు మంత్రుల వరకు ఇప్పుడు పదవులు అనుభవిస్తున్న వారు చాపచుట్టేసి ఇంట్లో కూర్చోవాల్సి వస్తుంది. రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మిగతా చోట్ల డిమాండ్ అన్నది సాధ్యం కాదు. అందుకే కేవలం కులాల లెక్కలు సేకరించడంతో పాటు, ఆర్థిక స్థిగతులను కూడా పక్కాగా తెలిస్తేనే ఏయే కులాల్లో ఎంతమంది పేదలు ఉన్నారో తేలుతుంది. జనాభా సేకరణలో కులలెక్కలు చేపట్టం మొదలయితే ఇక ప్రతిసారీ ఇది కొనసాగించాల్సి ఉంటుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వ హయాంలో పదేళ్లక్రితం వందకోట్లకు పైగా ఖర్చుపెట్టి చేసిన కులగణనపై ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయారు. ఇప్పటికీ ఆ కుల నివేదికను బయటపెట్టలేక పోతున్నారు. కర్ణాటకలో రెండు ప్రధాన కులాలైన వక్కలిగలు, లింగాయతులు తమ జనాభాను తక్కువగా చూపించారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తెలంగాణ కులగణనపైనా విమర్శలు ఉన్నాయి. చాలాందిని లెక్కల్లోకి తీసుకోలేదన్న విమర్శలు ఈ క్రమంలో కులగణన ద్వారా ఏం సాధిస్తారో కాంగ్రెస్ చెప్పగలగాలి. పార్టీపరంగా అమలుచేయగలగాలి. అప్పుడే డిమాండ్‌కు అర్థం ఉంటుంది. మొత్తంగా కులగణన చేపట్టాలన్ననిర్ణయంతో కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యిందనే చెప్పాలి.

# విశిష్టాద్వైత మతోద్ధారకుడు రామానుజుడు


రాజాదరణ పొంది ప్రాబల్యాన్ని సంతరించుకున్న జైన, బౌద్ధ, శైవ మతాలు స్థానిక ఆచార వ్యవహారాలలో కలసి, అనేకానేక శాఖలుగా విభజితాలై, వేర్వేరు సిద్ధాంతాలను ప్రతిపాదిస్తూ తమ శాఖలు గొప్పవని నొక్కి చెబుతూ, మూల ఉపనిషత్తుల సారాన్ని ప్రజలకు చేరువ చేయజాలని సమయాన, విశిష్టాద్వైతాన్ని ప్రతిపాదించి ఉద్ధరించారు శ్రీ రామానుజాచార్యులు. త్రిమతాచార్యులలో, ద్వితీయులైనా, కర్తవ్య నిర్వహణలో అద్వితీయులు. అసమాన ధైర్యాన్ని ప్రదర్శించి, సాటిలేని భక్తి తత్పరునిగా తత్వవేత్తగా, ఆస్తిక హేతువాదిగా, పరమ యోగిగా, శంకర భగవత్పాదుల అద్వైత సిద్ధాంతంలోని దోషాలను సరిదిద్ది, నాటికి ప్రబల ప్రచారంలో ఉన్న సంప్రదాయాలన్నీ, దేవుడిని కొలవడానికి భిన్న మార్గాలే కాని, వైదిక మతానికి బదులుగా పాటించాల్సినవి కానే కాదని నొక్కి చెప్పిన ధీశాలి ఆయన. రామానుజులు జన్మించేనాటికి చోళులు, శైవ మతానుయాయులు అయినప్పటికీ, వైదిక మతాలను వ్యతిరేకించ లేదు. చాళుక్యులు శైవ మతస్తులు అయి ఉండి, తర్వాత జైన మతాన్ని ఆలపించారు. హొయసల రాజులు, జైన, వీరశైవ మతాలను ఆదరించారు. మౌర్యుల కాలానికి బౌద్ధం క్షీణ దశకు చేరుకుంది. మద్రాసుకు 30 మైళ్ళ దూరాన గల, శ్రీపెరుంబుదూరులో, హరిత గోత్రోద్భవులు, ఆపస్తంభ సూత్ర, యజుర్వేద శాఖాధ్యాయులు, శ్రీమాన్ అసూరి సర్వ క్రతు కేశవ సోమయాజి దీక్షితార్ మరియు కాంతిమతి దంపతులకు కలియుగ సంవత్సరం 4118 క్రీస్తు శకం1017 వైశాఖ శుక్ల పక్ష షష్టి గురువారం జనన మొందారు. కేశవ తన కుమారునికి, ప్రాథమిక విద్య స్వయంగా నేర్పగా, అనంతరం కాంచీపురానికి వెళ్లి యాదవ ప్రకాశుల వద్ద వేదాంతం అభ్యసించి, మూలానికి వ్యాఖ్యానం చేయడంలో గురు – శిష్యులకు భేదాభిప్రాయాలు కలువగా తమ విశిష్టాద్వైతాన్ని నెగ్గించుకున్నారు రామానుజులు. దీనితో గురువు కాశీకి కలసి తమతో పయనమైన, శిష్యుడిని చంపించే కుట్ర చేయగా, అది తెలుసుకుని, తప్పించుకొని కంచికి చేరారు. శ్రీరంగంలోని వైష్ణవ గురువైన అలవందారు, రామానుజుని ప్రతిభ గురించి విని శిష్యుడైన, పెరియ నంబిని పంపగా, వెనువెంటనే ఆయన పయనమయ్యారు. రామానుజుడు, శ్రీరంగం చేరే సమయానికి, ఆలవందారు తుది శ్వాస వదిలారు. భౌతిక దేహ వేళ్లలో, 3 విచిత్రంగా ముడుచుకొని ఉండడాన్ని గమనించారు. ఆయన మూడు కోరికలు తీరకుండా ఉండిపోయారని, అలవండారు శిష్యుల ద్వారా విని, మూడు కోరికలు అయిన, బ్రహ్మసూత్రాలకు, సహస్ర నామాలకు, తరువాయి మొళికి వ్యాఖ్యానాలు రామని, వాగ్దానం చేయడంతో మూడు వేళ్ళు తెరుచుకున్నాయని చెబుతారు. తర్వాత మధురాంతకంలో పెరియ నంబికి శిష్యులుగా మారారు. విద్యాభ్యాస సమయాన, తన భార్య గయ్యాలి తనం కారణంగా, గురువు శ్రీరంగం వెళ్లనందుకు నొచ్చుకున్న రామానుజులు, సంసార బంధం వీడి, సన్యాసాశ్రమం స్వీకరించారు. తిరు కోటి యార్ నంబి ప్రఖ్యాతి విని, తనను శిష్యునిగా స్వీకరించమని, ఆరు మార్లు ప్రాధేయ పడినా, ఫలితం లేక పోగా, ఏడవ సారి చేర బిలిచి, మంత్ర రహస్యం ఎవరికీ చెప్ప కూడదని వాగ్దానాన్ని పొంది, ఉపదేశం చేశారు. మోక్ష సంపాదనకు ఆ మంత్ర శక్తి సాధనం లేదని భావించి, ఒక వైష్ణవాలయం గోపురం ఎక్కి, గురువుకు చేసిన ప్రమాణాన్ని పక్కన పెట్టి, ఉపదే దేశిత మంత్రాన్ని, బహిరంగంగా ఎలుగెత్తి ప్రకటించారు. గురువు కోపంతో నరకానికి వెళతావు అని అన్నప్పుడు, జన సమూహానికి మోక్షం లభిస్తే, తాను ఒక్కడు నరకానికి వెళ్ళడానికి సిద్ధమని బదులు ఇచ్చారాయన. శిష్యుని ఉన్నత ఆదర్శానికీ, సంతోషించి, గురువు ఆశీర్వదించారు. అద్వైత వేదాంతి యగు, యజ్ఞమూర్తితో, శ్రీరంగంలో 16 రోజులు వాదించి, ఓడించగా, ఆయన శైవం పుచ్చుకున్నారు. బ్రహ్మసూత్రాలకు భాష్యం, వేదాంత సారం, వేదాంత దీపం, వేదాంత దీపిక, వేదార్థ సంగ్రహం శ్రీరంగ గద్యం, వైకుంఠ గద్యం, మొదలైన రచనలు చేశారు. తిరుపతి దేవస్థానంలో పూజాదికాలపై, తగాదా రాగా రామానుజులు మధ్యవర్తిగా ఉండి, వైష్ణవ ప్రాబల్యానికి కట్టుదిట్టం చేశారు. చేసిన వాగ్దానం ప్రకారం బ్రహ్మసూత్రాలకు వ్యాఖ్యానాలు రాయగా, పరాశర బట్టు చేత సహస్ర నామాలకు, తమ చుట్టమైన తిరుక్కురైప్పిరన్ చేత తిరువాయి మొలి మీద వ్యాఖ్యానాలు రాయించారు. కావేరీ తీర సాలిగ్రామం అనే చోట 12ఏళ్లు నివసించి, జైనులను ఓడించి, బిత్తి దేవుని వైష్ణవునిగా మార్చారు. చాత్తాద శ్రీవైష్ణవులు అమ్మంగార్ల కైంకర్యం చేసే సంప్రదాయాలను ఏర్పరిచారు. మేల్కోటలో, రామ ప్రియ అనే విగ్రహాన్ని తెప్పించి, ప్రతిష్టింపజేసి, రథోత్సవం నాడు ఆలయంలో పంచములకు ప్రవేశం కల్పించారు. శ్రీరంగంలో మత ప్రచారానికి 74 మంది శిష్యులను నియమించారు. వ్యాస సూత్ర భాష్యం గీతా భాష్యం, తర్క భాష్యం తదితరాలు రాయడం చేత "భాష్యకారుడు" అని త్రిదండి కావడం వల్ల "యతి రాజు" అని, "ఎంబరు మానారు" అని, లబ్ద ప్రతిష్టులు అయినారు. రామానుజులు ఆనాటి ఆచార వ్యవహారాలు, చాందసంగా మారి, సామాజిక ప్రగతికి అడ్డు రాకముందే, గుర్తించి వాటిని, మానడమో, మార్చడమో చేయాలని కర్తవ్య నిర్దేశం చేశారు. గురువు చెప్పేదంతా గుడ్డిగా నమ్మక తర్కానికి గురిచేసి, తప్పో, ఒప్పో నిర్ణయించుకోవడం పాపం కాదని, హితవు పలికారు. సమాజ శ్రేయస్సు కన్నా, వ్యక్తిగత శ్రేయస్సు ముఖ్యం కాదని రామానుజులు నొక్కి చెప్పారు. **రామ కిష్టయ్య సంగనభట్ల... 9440595494**

# గాలి వాన బీభత్సం...

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

ప్రకృతి వైపరీత్యాలు ఇటు రైతులను అటు ప్రజలను ఆగం చేస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో గాలి వాన బీభత్సం సృష్టించాయి. బుధవారం రాత్రి, గురువారం ఉదయం ఒక్కసారిగా బారీ పెనుగాలులతో కూడిన వర్షం రెండు జిల్లాలను అతలాకుతలం చేసింది. అకాల వర్షంతో కోతకు వచ్చిన వరిపంట నేలవాలిపోయింది. వందలాది ఎకరాల్లోని మామిడి పంటకు తీరని నష్టం జరిగింది. అలాగే చేతికచ్చిన పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. పెనుగాలులకు అనేక గ్రామాల్లో విద్యుత్ స్థంబాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లపై చెట్లు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి అనేక గ్రామాల్లో అంధకారంలోనే ఉండిపోయాయి.








**పెనుగాలుల బీభత్సం...**

గతంలో ఎన్నడూ లేని విధంగా బుధవారం సాయంత్రం రెండు జిల్లాల్లో పెనుగాలులు బీభత్సం సృష్టించాయి. ఒక్కసారి ఆకాశం మేఘావృతమై బారీ గాలులతో కూడిన వర్షం కురిసింది. పెద్ద ఎత్తున గాలులు వీచడంతో జనజీవనం స్థంబించి పోయింది. ఎక్కడ ఉన్న వారు అక్కడే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సుమారు గంట పాటు పెనుగాలులు వీచిన అనంతరం బారీ వర్షం కురిసింది.

**అంతా వర్షార్పణం...**

పుట్టెడు పెట్టుబడులతో పంటలు సాగిచేసిన రైతుకు పంట చేతికందే సమయంలో అకాల వర్షాలు నిండా ముంచుతూనే ఉన్నాయి. కురిసిన అకాల వర్షంతో చేతికందిన పంటలు వర్షార్పణం అయ్యాయి. వందల ఎకరాల్లో కోతకచ్చిన వరిపంట నేలవాలి పోయింది. అలాగే చేతికచ్చిన వరి పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే అక్కడ అకాల వర్షంతో దాన్యం పూర్తిగా తడిసిపోయింది. వేలాది క్వింటాళ్ల వరి దాన్యం అకాల వర్షానికి తడిసిపోవడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వందల ఎకరాల్లోని మామిడి తోటల్లో కాయలు నేలరాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది.

**విరిగి పడ్డ విద్యుత్ స్థంబాలు...**

గాలీ వాన బీభత్సానికి రెండు జిల్లాల్లో వందలాది విద్యుత్ స్థంబాలు విరిగి పడిపోయాయి. రెండు జిల్లాల్లో ఎక్కువగా అటవీ గ్రామాలు ఉండటంతో పెను గాలులకు చెట్టు విరిగి విద్యుత్ స్థంబాలు, వైర్లపై పడిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో పెనుగాలులతో కూడిన వర్షం కురియడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి అనేక అటవీ గ్రామాలు ఉదయం వరకు అంధకారంలోనే ఉండిపోయాయి.

**అన్నదాతల ఆగమాగం....**

అకాల వర్షాలు అన్నదాతలను ఆగమాగం చేస్తున్నాయి. పంట చేతికందే సమయంలో ప్రకృతి వైపరీత్యాలతో తీరని నష్టాన్ని మిగిల్చుతోంది. యాసంగి సీజన్‌లో సరైన సాగునీరు అందకపోయినా అనేక కష్టనష్టాలను ఓర్చి సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో అకాల వర్షాలు నిండా ముంచుతున్నాయి. ఇటీవలి కాలంలో రెండు మూడు సార్లు కురిసిన అకాల, వడగండ్ల వర్షాలతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఓ వైపు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం వర్షంలో తడవకుండా రక్షించుకోవడంతో పాటు పొలాల్లోని కోతకు వచ్చిన పంటను ఎలా కాపాడుకోవాలో తెలియక సతమతమవుతున్నారు.

**ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు...**

అకాల వర్షాలతో పంట నష్టోయిన రైతులను ఆదుకోవాలంటూ రైతులు వేడుకుంటున్నారు. యాసంగి సీజన్‌లోపలుమార్లు అకాల వర్షాలతో తీరని నష్టం జరిగిందని, చేతికంద పంట చేజారి పోయిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను నష్టపరిహారం అందించడంతో పాటు తడిసిన వరి ధాన్యంను కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# సమాజ సేవలో మమేకమైన పద్మజా నాయుడు



పద్మజా నాయుడు (నవంబర్ 17, 1900 – మే 2, 1975) స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి, సుదీర్ఘ కాలం పాటు గవర్నర్ గా పని చేసిన మహిళ. ఆమె హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంయుక్త వ్యవస్థాపకురాలు. పురుషుల ఆధిపత్య ప్రజా రంగంలో, సామాజిక సేవకురాలిగా, రాజకీయ నాయకురాలిగా, పాలకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. పద్మజా నాయుడు 1900 నవంబర్ 17న హైదరాబాద్‌లో జన్మించారు. ఆమె (బెంగాలీ) తల్లి ప్రఖ్యాత కవి, భారత స్వాతంత్ర్య సమర యోధురాలు సరోజిని నాయుడు. ఆమె (తెలుగు) తండ్రి ముత్యాల గోవిందరాజులు నాయుడు వైద్యుడు. ఆమెకు జైసూర్య, లీలమణి, ఆదిత్య, రణధీర అనే నలుగురు తోబుట్టువులు. పద్మజా నాయుడు పెద్దగా చదువు కోలేదు. చిన్ననాడు చేరిన మహబూబియా బాలికల ఉన్నత పాఠశాలలో నాలుగేళ్ళు మాత్రమే చదివారు. బాల్యంలో తరుచుగా అనారోగ్యానికి గురికావడంతో ఆమె చదువు సరిగా సాగలేక పోయింది. ఆమె నేర్చుకున్న విద్య, సంస్కారం అంతా తన తల్లి వివాసమైన గోల్డెన్ థ్రెషోల్డ్‌కు వచ్చి పోయే వారి మధ్యే సాగి పోయింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వర్క్స్ శాఖను ఏర్పాటు చేసి ఆమె పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. ప్రజారోగ్య పరిరక్షణకై ఆమె ఎంతో మంది ముస్లిం స్త్రీలను సభ్యులుగా చేర్చుకొని ప్లేగు రిలీఫ్ కమిటీని ఏర్పాటు చేశారు. పౌరుల స్వేచ్ఛ కొరకు, జాగిర్దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా స్థాపించ బడిన స్వదేశీ లీగ్ అనే సంస్థకు అధ్యక్షురాలిగా పనిచేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలోనే, ఆమె తన సంపాదకత్వంలో 'వన్ వరల్డ్' అనే పత్రికను నడిపారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితులైన కొందరు ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్స్ అసోసియేషన్ స్థాపించగా, సంస్థకు పద్మజా నాయుడు సహకారాన్ని అందించారు. 1935లో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు, రైతుల దుర్భర పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి ఏర్పడిన హైదరాబాద్ సహాయక సంఘానికి ఆమె అధ్యక్షురాలుగా వ్యవహరించారు. అనేక ప్రాంతాలు పర్యటించి, భాధితులకు తక్షణ సహాయం అందేలా ఏర్పాట్లు చేశారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు.

అప్పటికి మహిళలకు ప్రత్యేకమైన జైళ్ళు లేకపోవడం, పలుకుబడి కలిగిన కుటుంబానికి చెందిన వారు కావడం మూలాన ఆమెను హయత్ నగర్ లోని బేగం గారి దేవిడిలో సకల సౌకర్యాలు కలిగిన రాజభవనంలో నిర్బంధించారు. దానికి ఆమె సంతోషించక తనతో పాటు అరెస్ట్ అయిన తక్కిన మహిళలకు ఎందుకు ఆ వసతులు కల్పించలేదని ప్రశ్నించారు. చైనా యుద్ధ సమయంలో ఆమె తనకున్న విలువైన బంగారు ఆభరణాలను నేషనల్ డిఫెన్స్ ఫౌండేషన్ కు సమర్పించారు. భారతదేశం నుండి " క్రమబద్ధమైన బ్రిటీష్ ఉపసంహరణ" కోరుతూ మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఖాదీ గురించి గాంధీ సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసేందుకు, విదేశీ వస్తువులను బహిష్కరించడానికి కృషి సల్పారు. పద్మజా నాయుడు భారత రాజ్యంగ సభకు 1950 లో ఎన్నికై రెండేళ్ళు ఆ పదవిలో కొనసాగారు. ఆ తరువాత ఆమె 1956 నుండి 1967 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా తల్లితో పాటు పనిచేసిన పద్మజ, 21 యేళ్ల వయసులోనే హైదరాబాదులో భారత జాతీయ కాంగ్రెస్ సహ వ్యవస్థాపకురాలు అయ్యారు. స్వాతంత్ర్యానంతరం పద్మజా నాయుడు పార్లమెంటుకు ఎన్నికైనారు. కానీ అనారోగ్యం వల్ల రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తరువాత పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పని చేశారు. అర్ధ శతాబ్దానికి పైగా ఉన్న ఆమె ప్రజా జీవితంలో, స్వచ్ఛంద సేవలో ఔత్సాహికురాలై, ఆమె మానవ సంక్షేమ నిర్దేశిత, అంతర్జాతీయ మానవతా సంస్థ రెడ్‌క్రాస్ సొసైటీ తో సంబంధం కలిగి ఉండేది. బంగ్లాదేశ్ శరణార్థుల సహాయచర్యలప్పుడు భారత రెడ్ క్రాస్ సంస్థ ఛైర్ పర్సన్ గాను పని చేసి, ప్రముఖ పాత్ర పోషించారు. పద్మజా నాయుడుకు భారత్ సేవక్ సమాజ్, అఖిల భారత హస్తకళల బోర్డు, నెహ్రూ స్మారక నిధి వంటి సంస్థలతో అనుబంధం ఉండేది. పద్మజ తన కవితా సంకలనం "ది ఫెదర్ ఆఫ్ డాన్" పేరుతో 1961లో ప్రచురించారు. 1975లో పద్మజా నాయుడు స్మృత్యర్థం డార్జిలింగులోని జంతు ప్రదర్శన శాలను పద్మజా నాయుడు హిమాలయ జంతు ప్రదర్శన శాలగా మార్చగా, నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేశారు. పద్మజా నాయుడు తన తల్లి (సరోజిని నాయుడు) నివాసం ది గోల్డెన్ థ్రెషోల్డ్‌ను 1970 లలో హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి (యుఒహెచ్) అప్పగించారు. భారతజాతికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆమెకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. పద్మజా నాయుడు 1975 మే 2 న పరమపదించారు.

# కెటిఆర్‌కు లండన్ ఆహ్వానం

## ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు

హైదరాబాద్, :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండి యా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆ ర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు– ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు– భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుదని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకం గా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్ లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సు లో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ–ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ–ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణా లను ప్రపంచానికి బలంగా చాటొచ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.



# మొబైల్ మాయలో నేటి యువత

ప్రపంచంలో అనేక విషయాల మార్పులతో పాటు,శాస్త్ర సాంకేతికతలో మరియు వైజ్ఞానిక రంగంలో నూతన ఒరవడికి దారులు ఏర్పాడ్డాయి.ప్రస్తుత్త కాలంలో అతి ప్రధానంగా తీవ్రమైన ప్రభావం చూపుతూ సమాజానికి అదుపుతప్పిన సరికొత్త అలవాట్లను పరిచయం చేస్తున్న సాంకేతిక సాధనాలలో ఒకటి మొబైల్. దీనిని చరవాణి,దూరవాణి,సెల్ ఫోన్ అని వివిధ పేర్లతో పిలువబడుతున్న దీని లక్ష్యం మాత్రం ఒక్కటే. దూరంగా ఉన్న వాళ్ల క్షేమ సమాచారాన్ని,వివిధ విషయాలను తెలుసుకోవడం.కానీ నేటి కాలంలో ఈ మొబైల్స్ వల్ల దూరంగా ఉన్న వాళ్ల విషయాలను తెలుసుకోవడం దేవుడుయేరుగు పక్కన ఉన్న వారిని మరియు చుట్టూ ఉన్న పరిసరాలను పట్టించుకోవడమే కరువుయింది. ఈ మధ్య కాలంలో అనగా కొన్ని సంవత్సరాల నుండి మొబైల్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. ఒక సర్వే ప్రకారం మన భూలోక జనాభా 7 బిలియన్లు అయితే అందులో 5బిలియన్ల మొబైల్స్ వాడకంలో ఉన్నాయాట!ఈ ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒకరికి సెల్ ఫోన్ అనేది ఒక అత్యవసర వస్తువుగా మారిపోయింది.నేటి సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉన్న వ్యక్తిని మొదలుకొని స్కూల్ కి వెళ్ళే పిల్లవాడికి,కాలేజీ కి వెళ్ళే యువతీయువకులకి మరియు వృద్ధాప్యదశలో ఉన్న వృద్ధుల వరకూ మొబైల్స్ వినియోగం ఊపందుకుంది. మంచి ఆలోచనాలతో,ఒక గొప్ప ఆశయంతో కనుగొని మొబైల్స్ ను వాడుకోవడానికి శాస్త్రవేత్తలు అందుబాటులోకి తీసుకచ్చారు. కానీ నేటి తరాన్ని,సమాజాన్ని ప్రస్తుత్తం ఆ మొబైల్స్ దారుణంగా వాడుకుంటున్నాయి.గంటల కొద్దీ అనవసరమైన విషయాలగురించి,పనికిమాలిన అవసరాల గురించి చాలా మంది మొబైల్స్ తో ఆడుకుంటున్నారు.మొబైల్స్ కి అనుసంధానం అయిన వివిధ సోషల్ మీడియా కు సంబంధించిన ఫేస్ బుక్,వాట్సాప్,ఇన్ స్టాగ్రామ్ ఇలా మొదలైన వాటిలో విద్వేషపూరితమైన, అసందర్భమైన విషయాలను అనేక రకాలుగా పోస్టులు పెడుతూ వికృతనాదాన్ని పొందుతున్నారు. కొంత మంది మాత్రం ఎదుటి వాళ్ల మనోభావాలను విలువలను గాలికి వదిలేసి స్టేటస్ లు ,ఫోటోలు,విడియోలు అప్ లోడ్ చేస్తూ రాక్షసానాదం పొందుతున్నారు. వ్యక్తిగతమైన, ఉన్నతమైన, విజ్ఞానపరమైన చరిత్రలను,తెలియని ఎన్నో మంచి విషయాలను తెలుసుకోవడానికి వినియోగించుకోవాల్సిన మొబైల్స్ ను,సాంకేతికతను ఎందుకు పనికిరాని విషయాలకు వాడుతూ ఒక ఉన్మాదపూరిత వాతావరణాన్ని సృష్టిస్తున్నారు.కనీసం పక్కన ఉన్న వారిని ప్రేమగా,ఆపాయ్యత గా పలకరించే మానవ సంబంధమైన విలువలను సైతం ఈ మొబైల్స్ పక్కదారి పట్టిస్తున్నాయి అనడంలో ఆశ్చర్యం లేదు.నేటి సమాజంలో చాలా మంది వారికి సంబంధించిన వ్యక్తిగతవిషయాలను మొబైల్స్ ద్వారా వివిధ సోషల్ మీడియాలో బహిరంగంగా ప్రచారం చేసుకుంటూ,అల్లరిపాలు అవుతూ,ఆర్థికంగా నష్టపోతూ,కుటుంబ గొడవలతో మానసిక ఆవేదనకు గురి అవుతూ ఆత్మహత్య చేసుకున్న సంఘటనాలు మనం చూస్తూనే ఉన్నాం.అంతేకాకుండా అధిక సమయం మొబైల్ వాడకం వల్ల దాని నుండి వెలువడే రేడియేషన్ తో అనారోగ్య సమస్యలు వ్యాపిస్తాయాని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మితిమీరిన పోకడలతో,ఎక్కువ సమయం మొబైల్ వినియోగం పై ప్రతి ఒకరం దృష్టి పెట్టి,ఎవరికి వారు నిత్య జీవితంలో మొబైల్ వాడకం పట్ల నియంత్రణ కలిగి ఉండి ఉన్నతమైన విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని అలవర్చుకోని మంచి నడవడికకు నాందిఅవ్వాలి.అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను, మొబైల్స్ ను వినియోగించాలి.అది అందరికీ ఆర్యోగకరం,ఆదర్శనీయం.వీని వాడకం తగ్గించాలి. అవసరం మేరకే వాడేలా నిర్ణయం తీసుకోవాలి.వారం లో ఒక్క రోజు అయిన పూర్తిగా సెల్ ఫోన్ ముట్టకుండా వుండాలి.సొల్లు కబుర్లు మానివేయాలి. ముఖ్య విషయములు మాత్రమే మాట్లాడాలి. చిన్న పిల్లలకి సెల్ ఫోన్లు ఇవ్వకుండా తల్లి దండ్రులు జాగ్రత్త పడాలి.

**కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా.9848445134.**

# ప్రధాని సమక్షంలో అమరావతి పునర్నిర్మాణ పనులు





- మాజీ సిఎం జగన్‌కు ఆహ్వానం పలికిన ప్రభుత్వం

**అమరావతి, మే 1(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునరుజ్జీవన పనులకు ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వ ఆహ్వానం పంపించింది. అమరావతి రీ లాంచ్ పనుల ప్రారంభోత్సవం కోసం మే2వ తేదీన ముహూర్తం నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమరావతి పనులను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతోంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా ఈ పనులను ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగానే మే 2వ తేదీన జరుగనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభకు హాజరు కావాలని జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వం ఆహ్వానపత్రికను పంపించింది. తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లి ప్రొటోకాల్ అధికారులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ని(బుధవారం) సాయంత్రం జగన్ ఇంటి దగ్గర లేకపోవడంతో ఆయన పీఏ కే. నాగేశ్వరరెడ్డికి ఆహ్వాన పత్రికను ప్రోటోకాల్ అధికారులు అందించారు. గతంలో కూడా అమరావతి ప్రారంభోత్సవానికి చంద్రబాబు ప్రభుత్వం ఆహ్వానం పంపించిన జగన్ మాత్రం రాలేదు. అయితే రేపటి కార్యక్రమానికి జగన్ వస్తారా రారా అనే విషయం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు రాజధానులను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా ప్రభుత్వం అమరావతి రాజధాని పనులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ మేరకు చర్యలు చేపట్టింది. రాజధాని అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మే 2వ తేదీన పర్యటించనున్నారు. అమరావతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. మోదీ పర్యటన సందర్భంగా ఏపీ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. ఈ ఏర్పాట్లను దగ్గరుండి మంత్రి నారాయణ పర్యవేక్షిస్తున్నారు. ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు మంత్రి నారాయణ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ప్రధాని సభకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తి అయినట్లు తెలుస్తోంది.

## జగన్ రాబందుల పార్టీ అధ్యక్షుడు : నిమ్మల

**అమరావతి,మే1(నినాదం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైసిపికి కాదు రాబందుల పార్టీకి అధ్యక్షుడని ఎపి జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ప్రకృతి విపత్తు వల్ల జరిగిన ప్రమాదాన్నీ రాజకీయం చేస్తారా? అని నిమ్మల ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో నిమ్మల పర్యటించారు. మన రైతు- మన రామానాయుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బారికేడ్లు, పరదాలు, ముందస్తు అరెస్టులతో నాటి జగన్ పాలన సాగిందని మండిపడ్డారు. రాజధాని పునర్నిర్మాణం..రేపటి రోజు దేశ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. రైతుల త్యాగంతో, ప్రతి పౌరుడు గర్వించేలా రాజధాని నిర్మాణం జరుగుతుందని రామానాయుడు పేర్కొన్నారు.

## మామిడికాయల వ్యాపారి దారుణ హత్య

**తిరుపతి,మే1(నినాదం న్యూస్):** తిరుపతి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. పాకాల మండలం దామలచెరువులో మామిడి కాయల వ్యాపారి హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని దుండగులు ఆయనపై తీవ్రంగా దాడి చేసి హత్య చేశారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మామిడి కాయల వ్యాపారి సత్రాల అశోక్ పై దుండగులు రాయితో తీవ్రంగా దాడి చేసి హతమార్చారు. అనంతరం అతని వద్దనున్న బంగారం అపహరించుకొని పోయారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఈ దారుణమైన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### మద్యం కుంభకోణం కేసులో

# కీలక పరిణామం

- విదేశాలకు పారిపోతుండగా రాజ్ కసిరెడ్డి పిఎ దిలీప్ అరెస్ట్



**విజయవాడ,మే1(నినాదం న్యూస్):** ఏపీ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తును సిట్ అధికారులు ముమ్మరం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డితోపాటు మరో ఇద్దరిని ఇప్పటికే అరెస్టు చేశారు. వారంతా ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా రాజ్ కసిరెడ్డి పీఏ పైలా దిలీప్‌ను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఏపీ మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి పీఏ పైలా దిలీప్‌ను చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. చెన్నై నుంచి విదేశాలకు పరారయ్యేందుకు ప్రయత్నిస్తుండగా.. దిలీప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దిలీప్‌ను రాత్రికి విజయవాడకు తీసుకొచ్చే అవకాశం ఉంది. రాజ్ కసిరెడ్డి పీఏ వద్ద కీలక ఆధారాలు ఉన్నట్లు- సిట్ బృందాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో ఏపీ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తును సిట్ అధికారులు ముమ్మరం చేశారు. ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డితో పాటు మరో కొందరిని ఇప్పటికే అరెస్టు చేశారు. అయితే గత కొన్ని రోజులుగా పోలీసుల ఎదుట హాజరుకాకుండా.. రాజ్ కసిరెడ్డి పీఏ పైలా దిలీప్ తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో ఫోన్ లొకేషన్ ద్వారా అతడి కదలికలపై సిట్ బృందం నిఘా పెట్టింది. గురువారం చెన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు- గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన కీలక సమాచారం దిలీప్ వద్ద ఉన్నట్లు- సిట్ బృందం భావిస్తోంది. గత కొన్ని రోజులుగా పోలీసుల ఎదుట హాజరుకాకుండా దిలీప్ తప్పించుకొని తిరుగు తున్నాడు. గురువారం దుబాయ్‌కి పారిపోయేందుకు చెన్నై ఎయిర్‌పోర్టుకు చేరుకున్న దిలీప్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఫోన్ లొకేషన్ ద్వారా అతడి కదలికలపై నిఘా పెట్టిన సిట్ బృందం.. చెన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు గుర్తించి అక్కడ అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ సాయంత్రం విజయవాడకు తీసుకొచ్చే అవకాశం ఉంది. మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డిని సీఐడీ కస్టడీకి అప్పగించేందుకు విజయవాడ కోర్టు అనుమతిచ్చింది. రేపటి నుంచి వారం రోజుల పాటు- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అతడిని విచారించేందుకు అంగీకరించింది. ఈ కేసులో కీలకంగా ఉన్న కసిరెడ్డిని విచారించేందుకు 10 రోజుల కస్టడీకి అప్పగించాలని సీఐడీ పిటిషన్ దాఖలు చేయగా.. వారం రోజులకు న్యాయస్థానం అనుమతిచ్చింది.

### పలకరిస్తూ..

# పెన్షన్లు పంచిన కలెక్టర్



**విజయవాడ,మే1(నినాదం న్యూస్):** ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని రామలింగేశ్వరనగర్‌లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దాయనా బాగున్నారా.. పెన్షన్ సమయానికి అందుతోందా?, ఆరోగ్యం ఎలా ఉంది? ఎవరైనా మిమ్మల్ని డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? అంటూ లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,28,388 పెన్షన్లకు రూ. 98.14 కోట్లు- మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలకు అనుగుణంగా సమాజం నుంచి పేదరికాన్ని దూరం చేయడం, నూరు శాతం అక్షరాస్యత, తలసరి ఆదాయాన్ని గణనీయంగా పెంచడం, ప్రతి కుటు-ంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రోత్సహించడం.. ఇలా పూర్తిస్థాయిలో పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలిపారు. ఇదే సమయంలో ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అమరావతి పునర్నిర్మాణ సభ

- 58 వేల కోట్ల విలువైన పనులకు మోడీ శంఖుస్థాపన
- భారీగా ఏర్పాట్లు చేసిన కూటమి ప్రభుత్వం
- మధ్యాహ్నం 12కల్లా సభాప్రాంగణానిరి బస్సుల రాక
- సభికులకు బస్సుల్లోనే మంచినీరు, ఆహారం అందచేత
- మరోమారు అధికారులతో సమీక్షించిన మంత్రుల బృందం



**అమరావతి,మే1(నినాదం న్యూస్):** ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం గురువారం జరగనుంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా ఇది ప్రాంభం కానుంది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన కేవలం గంటా 25 నిమిషాలు పాటు ఉండనుంది. ఈ సందర్భంగా 58 వేల కోట్ల విలువైన పనుల శంఖుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రధాని మోదీ చేతుల మీద జరగనున్నాయి. రాజధాని అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని రానున్న తరుణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవాడ కలెక్టరేట్లో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. మోడీ అమరావతి పర్యటనను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులకు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి దిశానిర్దేశర చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రధానంగా ట్రాఫిక్ రోడ్లు, వర్షం వస్తే వచ్చే ఇబ్బందులపై దృష్టి పెట్టాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు ఇచ్చారు. అమరావతి పునఃనిర్మాణ పనులు పెద్ద ఎత్తున ప్రారంభం కానున్న వేళ రాజధానికి తరలివచ్చే వారి కోసం ప్రభుత్వం రవాణా వసతిని కల్పిస్తోంది. ఇందుకోసం ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు, ఆర్టీసీ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. రాజధాని చుట్టుపక్కల ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఎక్కువ మంది రానున్నారు. సభకు 6600 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒక్కొక్క బస్సులో 120 ఆహార పొట్లాలు,100 అరటి పండ్లు, 120 నీటి సీసాలు, 60 ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, 60 మజ్జిగ ప్యాకెట్లు ఉంటాయి. బస్సులు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు సభకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు. దారిలో అల్పాహారం, సభకు వచ్చే సమయానికి భోజనం చేసి ప్రాంగణంలోకి చేరుకుంటారు. సభ నుంచి ప్రజలు తిరిగి బస్సు వద్దకు వచ్చే సమయానికి రాత్రి డిన్నర్‌కు సంబంధించిన ఆహారం ఆయా బస్సుల వద్దకు చేర్చే బాధ్యత పౌరసరఫరాల శాఖ తీసుకుంది. సభకు ఎలాంటి వాటర్ బాటిళ్లు తీసుకు రాకూడదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కిచిడి, చట్నీతో పాటు- ఒక ఆరెంజ్ పండు అందరికీ అందిస్తారు. తిరుగు ప్రయాణంలో దారిలోనే డిన్నర్ ముగించుకుని ఇంటికి చేరుకుంటారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అధికారులు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మార్గ మధ్యలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. సభాప్రాంగణంలో ప్రతి గ్యాలరీలోనూ ఆరుగురితో కూడిన వైద్య బృందం ఉంటుంది. ఎవరైనా అస్వస్థతకు గురైతే ఎక్కడికి తరలించాలో గ్యాలరీ ఇంఛార్జ్ అధికారి సమన్వయం చేసుకుంటారు. మెడికల్ క్యాంప్ల ఏర్పాటు కూడా జరిగిందని మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. ప్రధాని మోడీ అమరావతి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.

## ఎన్టీఆర్ భరోసా పెనన్షన్లతో సామాజిక భద్రత


- ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి



**విజయవాడ,మే1(నినాదం న్యూస్):** పేదలకు ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత ఏర్పడుతోందని.. పేదల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు, శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నట్లు- రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ , ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా గురువారం సీసీఎల్ఏ జయలక్ష్మి అధికారులతో కలిసి విజయవాడ తూర్పు నియోజకవర్గం, వార్డు సచివాలయం-82 పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న పక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం సరైనవిధంగా అందుతుందా.. లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వార్డు సచివాలయం పరిధిలో 294 పెన్షన్లు ఉండగా.. ఎం.శ్రీను, బి.భూలక్ష్మి (దివ్యాంగ పెన్షన్లు), వై.వెంకటేశ్వరమ్మ, దుర్గా భవాని (విడో పెన్షన్లు)లకు పెన్షన్లు అందించే పక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జి.జయలక్ష్మి మాట్లాడుతూ అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు- తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నియోజకవర్గాలు, మండలస్థాయి అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణతో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం జరుగుతోందని తెలిపారు. సీసీఎల్ఏ వెంట యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## పాతపద్ధతిలో విఐపి బ్రేక్ దర్శనాలు

**తిరుమల,మే1(నినాదం న్యూస్):** తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాల కొత్త షెడ్యూల్ గురువారం నుంచి అమల్లోకి వచ్చింది. గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 5.30 గంటలకు మొదలై ఉదయం 11 గంటలకు ముగిసేవి. అయితే రాత్రి వేళల్లో కంపార్టుమెంట్లలో వేచి ఉండే భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించాలనే ఉద్దేశంతో గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను ఉదయం 10 గంటలకు మార్చారు. అయినప్పటికీ జనరల్ బ్రేక్ దర్శన భక్తులకు మాత్రం ఉదయం 8 గంటల నుంచి 10 గంటలోపు దర్శనం చేయిస్తున్నారు. ఇక, రెండవ నైవేద్యం గంట.. అంటే ఉదయం 10 గంటల తర్వాత ప్రొటోకాల్, రెఫరల్, శ్రీవాణి, ఉద్యోగులకు దర్శనం చేయిస్తున్నారు. దాదాపు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ బ్రేక్ దర్శనాలు నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటైన ధర్మకర్తల మండలి తిరిగి బ్రేక్ దర్శనాల్లో పూర్వపు విధానాన్ని అమలుచేయాలని తీర్మానించింది. ఇందులో భాగంగా గురువారం నుంచి తిరిగి పాత పద్ధతిలో బ్రేక్ దర్శనాలను ప్రవేశపెట్టేందుకు టీటీడీ సిద్ధమైంది. ప్రొటోకాల్, రిఫరెల్, జనరల్ బ్రేక్ దర్శనాలను ఉదయం 7.30 గంటల లోపు పూర్తి చేసి తర్వాత వీలైనంత మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించి తిరిగి 10.15 గంటల నుంచి 11.30 గంటలలోపు శ్రీవాణి, టీటీడీ ప్రస్తుత, రి-టైర్డ్ ఉద్యోగులకు దర్శనం కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇక సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలనూ గురువారం నుంచి రద్దు చేసిన క్రమంలో ఉదయం గంట, మధ్యాహ్నం గంటన్నర అదనంగా సామాన్య భక్తులకు దర్శన సమయం లభించనుంది.




# కులగణనను స్వాగతించిన వైసిపి

- అట్టడుగు వర్గాలకు మేలు జరుగుతుందని వెల్లడి

**అమరావతి,న్యూఢిల్లీ,మే1(నినాదం న్యూస్):** కులగణనను వైసిపి స్వాగతిస్తోందని, జనగణనతో పాటే కులగణన జరిగితే అట్టడుగు వర్గాలకు మేలు జరుగుతుందని వైసిపి నేత పోతిన మహేష్ అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో తొలిసారి కులగణన చేసింది వైసిపి ప్రభుత్వమేనని తెలిపారు. నివేదికను కూటమి ప్రభుత్వం బయటకు రానీయడం లేదని, తక్షణం నివేదికను బయటకు ఇవ్వాలని కోరారు. కులాల వారీగా జనగణన చేపట్టాలన్న కేంద్ర నిర్ణయాన్ని వైసిపి స్వాగతిస్తోందని పేర్కొన్నారు. 1931లో ఒకసారి కులగణన జరిగిందని, తరువాత చేయలేదని తెలిపారు. దీనివల్ల అన్ని కులాల వారూ సామాజిక, ఆర్థికంగా పురోగతికి అవకాశం ఉంటు-ందని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు, వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు జగన్ కృషి చేశారని తెలిపారు. బిసి కులగణన చేస్తామని 2021లోనే వైసిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని పేర్కొన్నారు. 2024లో ఆరుగురు సీనియర్ అధికారులను ఏర్పాటు- చేసి కులగణన చేసిందని వివరించారు. కూటమి ప్రభుత్వానికి పేదల పట్ల ప్రేమలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు.

## మేడే స్ఫూర్తితో పోరాటం చేద్దాం : యూనియన్ నాయకులు

**విజయనగరం,మే1(నినాదం న్యూస్):** పోరాట దినం మేడే స్ఫూర్తితో విద్యుత్ ఉద్యోగులు హక్కులు,సమస్యలపై పోరాడదామని అందుకు విద్యుత్ ఉద్యోగులు సిద్ధం కావాలని విద్యుత్ ఉద్యోగులు యూనియన్ లక్ష్మణరావు, ప్రసాదరావు, రాజేంద్ర ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. గురువారం యూనియన్ కార్యాలయంలో జెండాను సీనియర్ నాయకులు ప్రసాదరావు ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద విద్యుత్ శాఖ సూపరెండెంట్ ఇంజినీర్ మువ్వల లక్ష్మణరావు జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు- చేసిన మజ్జిగ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా మేడే అంటే కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు దినోత్సవం అన్నారు. నాటి కార్మికులు పోరాట ఫలితంగా అనేక హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు.నేడు అదే స్ఫూర్తితో హక్కులు, పీఆర్సీ వంటి సమస్యలపై పోరాడదామని అందుకు ఉద్యోగులు సిద్ధం కావాలని కోరారు. హక్కులు కాపాడుకోవడం అనేది మన బాధ్యత అన్నారు. నా పరిధిలో ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. అదే విధంగా శాఖ పరంగా ప్రజలకు అందించే సేవల్లో ఉద్యోగుకు ఇదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. కార్యక్రమంలో రూరల్ ఈ ఈ సురేష్ బాబు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# కార్మికులకు అండ ఎర్రజెండా

**- అనంతగిరిలో ఘనంగా మేడే వేడుకలు**



**కోదాడ, మే1 (నినాదం న్యూస్) :** కార్మికులకు అండ ఎర్రజెండా అని అనంతగిరి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. మండలంలో, శాంతినగర్ గ్రామం తో పాటు మేడే సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలో సిపిఐ ఏఐటియుసి, జెండా ఆవిష్కరణ చేశారు . ముందుగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి కార్మికుల నినాదాలు చేశారు అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ...పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడులు గా కేంద్ర ప్రభుత్వం మార్చిందని విమర్శించారు ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి రైల్వే బ్యాంకింగ్ రంగాలకు స్వదేశీ విదేశీ ప్రైవేట్ పెట్టబడును ఆహ్వానిస్తుందని ఆయన విమర్శించారు ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు మోడీ అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల కాలంలో దేశంలో ఉన్న అన్ని రంగాలు దెబ్బతిన్నాయ వ్యవసాయ పారిశ్రామిక రంగాలు దెబ్బతిన్నాయని ఆయన విమర్శించారు దేశంలో మతతత్వ రాజకీయాలు రెచ్చగొట్టి కేంద్ర ప్రభుత్వం కాలం గడుపుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్మికు తమ హక్కుల కోసం ఉద్యమించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తన ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రానున్న కాలంలో మేడే పోరాటస్ఫూర్తితో హక్కుల కోసం కార్మికులందరూ ఐక్యమై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్మిక సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మెరుపులతో కూడిన వర్షం బీభత్సం



**జయశంకర్ భూపాలపల్లి, మే1 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం లో వర్షం బీభత్సం సృష్టించింది. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో పాటు, పలు ప్రాంతాల్లో అక్కడక్కడ పిడుగు పాటు తో స్థానికంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈదురుగాలులు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో పలు ప్రాంతాల్లో చెట్లు,నేల కూలి నట్టు తెలుస్తోంది. దీంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థకు అంతరాయం కలిగింది. మల్హార్ మండలం మొత్తం విద్యుత్ నిలిచి పోయింది. మొత్తం చీకటి మయం అయిపోయింది. కరెంట్ లేకపో వడంతో. ప్రజలు స్థానికులు తీవ్ర ఇబ్బందులు, ఎదురుకున్నారు, వర్షం కాస్త తగ్గడంతో స్థానిక విద్యుత్ అధికారులు, అప్రమత్తమయ్యారు వెంటనే నగరంలో విద్యుత్ పునరుద్దరణ చర్యలు చేపట్టారు. నేల కూలిన చెట్ల ను తొలిగించి విరిగి పడిన స్తంభాలను ,సరిచేసి విద్యుత్ అందించారు.

# మేడే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రిక్షా కార్మికులకు రేషన్ పంపిణీ




**నేరేడుచర్ల, మే 1(నినాదం న్యూస్) :** ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం 15 మంది రిక్షా కార్మికులకు రేషన్ సరుకులు మరియు కూరగాయలు పంపిణీ చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కార్మికుల దైనందిన జీవితంలో కొంత భరోసా కలిగించే లక్ష్యంతో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి తెలిపారు.ఈ కార్యక్రమానికి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...కార్మికులు సమాజ నిర్మాణానికి కీలక శక్తి అని,వారు మెరుగైన జీవితం గడపాలన్న దృష్టితో చిన్న సహాయాన్ని అందించేందుకు లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది అని తెలిపారు.కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు,చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాం రెడ్డి,పూర్వాధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి,క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారి షేక్ యూసుఫ్,క్లబ్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి,నీలా శీను,శ్రీనివాసరావు,రాచకొండ శ్రీనివాసరావు,బసవ కోటేశ్వరరావు,లాయర్ విశ్వనాథం,సరికొప్పుల నాగేశ్వరరావు,తక్కేళ్ల నాగార్జున,బుద్ధారెడ్డి తదితరుల పాల్గొన్నారు.న్నరు.

# కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా

**- చేల్లం పాండురంగారావు**



**చింతపల్లి, మే 1 (నినాదం న్యూస్) :** ఏఐటీయూసీ నిరంతరం కార్మికులకు అండగా ఉంటుందని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్ల పాండురంగరావు అన్నారు ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని వి టి నగర్ లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన కార్మిక పతాకాన్ని ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు 24 గంటల పని విధానాన్ని తగ్గించాలని కార్మికులు నిర్వహించిన పోరాటంలో అమరుల రక్తతర్పణంతో ఎరిపెక్కిన అరుణ పతాకం కార్మిక జెండాగా కార్మికులకు అండగా నిలిచిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమ వైపు ఆలోచించి, కార్మికులకు రావాల్సినటువంటి హక్కుల పైన ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఊరే లక్ష్మణ్, హమాలి, గ్రామపంచాయతీ, మార్బుల్ గ్రానైట్ కార్మిక నాయకులు, పుల్లెంల నరసింహ, పాలకూర్ల భాస్కర్, అంజయ్య యాదయ్య, వెంకటమ్మ, కాసగోని గణేష్, ఆనంద్, నరసింహ, శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వత్తిడి పట్టుదలతోనే దేశంలో జన గణనలో కులగణన

- **కుల గణన పారదర్శకంగా చేయాలి టైం బాండ్ తో చేయాలి**
- **సీడబ్ల్యూసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి**

**మహేశ్వరం, మే 1 (నినాదం న్యూస్) :** రాహుల్ గాంధీ గారి చిత్రపటానికి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చెస్తున్న చల్లా వంశీచంద్ రెడ్డి కేంద్రం లో ఎన్ డి ఏ బీజేపీ ప్రభుత్వం కులగణన చేస్తామని చేసిన ప్రకటన రాహుల్ గాంధీ గారి ఒత్తిడి మేరకే తెలంగాణ చేసి చూపించారని మాత్రమే ఒప్పుకుని ముందడుగు వేసి ప్రకటన చేసారని సభ్యులు ఏఐసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి అన్నారు కడ్తాల్ మండల కేంద్రం లో కాంగ్రెస్ నాయకులతో కలిసి పార్లమెంట్ లోని కాంగ్రెస్ పక్ష ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారి చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్ర పాఠానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఈ దేశంలో అన్ని అన్నీ రాష్ట్రాలలో జనగణన లో కులగణన చేసి ఏ సామాజిక వర్గం ఎంత ఉన్నదో తేల్చి ఆయా వర్గాలకు సామాన అవకాశాలు కల్పించాలని ముఖ్యంగా విద్య, ఉద్యోగ, ఉపాధి స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఆర్థికంగా దేశ రాష్ట్ర బడ్జెట్లలో తగిన వాటా ఇచ్చి ఈ దేశంలో అందర్నీ సరి సమానంగా చూడాలని ఎవరెంతో వారికంత అనే నినాదం తో ప్రజల కలలు సాకరం చేసి నెరవేరుస్తానని ప్రాంతాలకు అతీతంగా కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా మనమంతా ఒక్కటే మన మంతా సమానమే అనే నినాదం తో రాహుల్ గాంధీ గారు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర చేపట్టి ఆయా రాష్ట్రంలో దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్లమెంట్లో మెజార్టీ రాగానే ఈ దేశంలో కులగనణ లు వేసి అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ప్రాంతీయ వాదనలతో పాటు దేశ సామజిక నిర్మాణాన్ని అర్థం చేసుకోవడానికి గొప్ప ప్రయత్నం అని దేశ భవిష్యత్ అభివృద్ధి బాట పడుతుందని అయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో తెలంగాణలో గెలిస్తే కులగణన చేసి అందులో ఏ ఏ సామాజిక వర్గం ఏ కులం ఎంతుందో తెలిసి అందరికీ న్యాయం జరిగే విధంగా ముఖ్యంగా బీసీలకు తగు న్యాయం జరిగే విధంగా విద్య ఉద్యోగ రాజకీయ ఉపాధి అన్ని అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఆ హామీ మేరకు తెలంగాణలో గెలవగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి ఎస్ సి,ఎస్టి, బిసి, ఓసి,కుల గణన చేసి ముఖ్యంగా



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి ఆదుకోవాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన ఘనత రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి దక్కిందన్నారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానప్పటికీ అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో కులగనలు చేసి దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శమైనది అన్నారు రాహుల్ గాంధీ గారు అలుపెరుగని యోధుడిలా దేశంలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ గారు పట్టు పట్టడం వల్లనే ఈరోజు కేంద్ర ప్రభుత్వం బిజెపి ఎన్ డి ఏ ప్రభుత్వం కులగణన చేయాలని నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ పక్షాన స్వాగతిస్తున్నాము కులగణన విషయంలో కేంద్రం ప్రజలు మోసం చేయకుండా దానికి ఒక టైం లిమిట్ పెట్టి కులగణన పారదర్శకంగా చేసి రాహుల్ గాంధీ గారు కలలుగంటున్న సమ సమాజం నిర్మాణానికి భాగ స్వాములు కావాలని వంశీ చంద్ రెడ్డి గారు అన్నారు ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ డి సి సి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్ డి సి సి ప్రధాన కార్యదర్శి నేనావత్ భి క్య నాయక్ కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సభావత్ బిచ్య నాయక్ అమనగల్ అధ్యక్షులు జగన్ మార్కెట్ డైరెక్టర్ అజీమ్ రామకృష్ణ జవహర్లాల్ లక్ష్మణ్ నాయక్ హీరో సింగ్ నాయక్ నాయక్ యాదయ్య బాలరాజ్ బాలరాజ్ రామచందర్ నాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి, మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య,, జగన్, రాజేందర్ శీను నాయక్ ఆరీఫ్, తులసిరాం,చెన్నకేశవులు, భరత్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికులందరూ ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాటం చేయాలి

- **పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప.**
- **ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి**
- **139వ మే డే దినోత్సవం**



**చేవెళ్ల, మే1 (నినాదం న్యూస్):** కార్మికులందరూ ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని సిఐటియు రాష్ట్ర సమితి సభ్యులకి రామస్వామి అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో కేంద్రంలో 139వ మే డే ను పురస్కరించుకొని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన ఏఐటియుసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షులు కే రామస్వామి హాజరై ఏఐటియుసి జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని దినాలను సాధించుకున్న రోజే మేడే అని మేడే ఆవిర్భ వించి139 సంవత్సరాలు అవుతుందని అమెరికా దేశంలోని చికాగో నగరంలో పారిశ్రామిక వాడలో 18వ శతాబ్దంలో 16 గంటల పని దినాలు 24 గంటల దినాలు అమలులో ఉండేవి అని కార్మికులు వెట్టిచాకిరి కి విముక్తి లభించాలని కార్మికులందరూ సంఘటితమై 8 గంటలు పనికి కేటాయించాలని ఎనిమిది గంటలు వినోదానికి కేటాయించాలని 8 గంటలు విశ్రాంతికి కేటాయించాలని ఎనిమిది గంటల పని దినాల కోసం కార్మిక వర్గం యాజమాన్యాలతో వీ రోచితంగా పోరాడి సాధించుకున్న రోజు అని అంతర్జాతీయ కార్మిక దినోత్సవముని తెలిపారు ఈరోజు మన దేశంలో ఉన్న పాలక పక్షాలు సాధించుకున్న ఎనిమిది గంటల స్థానంలో 12 గంటలు కార్మికులు పనిచేయాలని చట్టాలను తీసుకురావడం చాలా బాధాకరం అని కేంద్రంలో మోడీ వచ్చిన తర్వాత కార్మికులపై కార్మిక వర్గంపై రైతులపై దాడి మొదలు పెట్టాడని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారీ వర్గానికి కొమ్ముకాస్తూ నాలుగు కోడు లుగా చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు ఈ మే డే ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి కార్మికుడు ఐక్యమత్యంగా ఉండి సంఘటితంగా పోరాటాలు చేసి కార్మికుల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు డప్పు శివయ్య కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల మీనాక్షి శివ బిఓసి జిల్లా కార్యవర్గ సభ్యులు జే శ్రీనివాస్ రామచందర్ మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్ గీత పరిమళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ నియోజకవర్గం ఏఐటీయూసీ బాధ్యులు డాక్టర్ శౌరీలు పార్టీ సీన్లు ప్రజాసంఘాల నాయకులు కార్మికులు ఇంద్రారెడ్డి మాధవరెడ్డి నర్సింలు శేఖర్ శ్రీకాంత్ కృష్ణ శ్రీను పురుషోత్తం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వంపై

# చికాగో అమర వీరుల స్ఫూర్తితో పోరాడాలి

- **సీఐటీయూ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్**




**కుత్బుల్లాపూర్, మే 1 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ మార్కెట్ ఆటో డ్రైవర్స్ యూనియన్ స్టాండ్ వద్ద, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం దీపక్ నైట్రేట్ దగ్గర, సెంట్రింగ్ భవన నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద జగద్గిరిగుట్ట డంపింగ్ యార్డ్ దగ్గర, శ్రీరామ్ నగర్ సెంట్రింగ్ యూనియన్ అడ్డా వద్ద, షాపూర్ నగర్ రైతు బజార్ హమాలీ యూనియన్ అడ్డా వద్ద, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్లోడింగ్ హమాలీ యూనియన్ అడ్డా ప్రాంతాలలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్, ఈ దేవదానం, మండల నాయకులు పసుల అంజయ్య కరుణాకర్, రావుల స్వాతి, జి వెంకన్న, వెంకయ్య, మధు, ఖలీల్, తదితరులు పాల్గొని జండావిష్కరణలు చేశారు. అనంతరం షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో జరిగిన మేడే బహిరంగ సభలో నాయకులు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వంపై మేడే అమరవీరుల స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలన్నారు. అమెరికా చికాగో నగరం హే మార్కెట్ లో వేలాదిమంది కార్మికులు రోజుకు 16 గంటల, నుండి18 గంటల డ్యూటీలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళన నిర్వహించారని పేర్కొన్నారు. ఆనాడు ఉన్న బ్రిటిష్ ప్రభుత్వం, యజమానులు కలిసి కార్మికుల ఆందోళన పై పోలీసులచే విచక్షణారహితంగా కాల్పులు జరిపి వందలాదిమంది కార్మికుల ప్రాణాలను బలి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో అప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో రోజుకు 18 గంటల పని వేళలు మార్చాలని నిరసనలు చేపట్టిన పోరాట ఫలితంగా 8 గంటల పని, కార్మిక చట్టాలు వచ్చాయని గుర్తు చేశారు. నేడు దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికులను బానిసలుగా మార్చే చట్టాలను తెచ్చి రోజుకు 12 గంటల పని వేళలు తీసుకువచ్చే విధంగా కార్మిక చట్టాలు, హక్కులను సమూలంగా నిర్వీర్యం చేసి కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కును కాల రాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయట్లేదన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు పరం చేస్తున్నారని, కార్పొరేట్ శక్తులకు రాయితీలుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని అన్నారు. కార్మికులను కుల, మత భేదాలతో విభజిస్తూ కార్మికుల ఐక్యతను దెబ్బతిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం పై కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని సూచించారు. మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని మే 20న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిచ్చాయని అన్ని వర్గాల ప్రజలు సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, శ్రీనివాస్ ముత్యాలు, జహీర్ అనిల్, చందు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం

# చేసిన బీఆర్ఎస్ నాయకులు

- **ఫ్లెక్సీల వివాదం బీఆర్ఎస్ నాయకులు వర్సెస్ మున్సిపల్ కమిషనర్ వాగ్వాదం**

**చెన్నూర్, మే1 (నినాదం న్యూస్) :** చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరించి కాంగ్రెస్ కు కొమ్ము కాస్తూ బిఆర్ఎస్ నాయకుల ఫ్లెక్సీలు తొలగించారని ఆరోపిస్తూ మున్సిపల్ ఆఫీసు ముందు కూర్చొని ఆగ్రహం వ్యక్తం చేసిన నాయకులు చెన్నూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆందోళన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను రాత్రికి రాత్రే తొలగించడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన. ఒక్క బిఆర్ఎస్ పార్టీ కి చెందిన ఫ్లెక్సీలను తొలగించడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టిన పార్టీ నాయకులు, కార్యకర్తలు. చెన్నూరు మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు అంటూ ఆగ్రహం. ఒక మున్సిపల్ అధికారి అయ్యుండి ఒక పార్టీకే ఏకపక్షపాతం వ్యవహరించడంపై మండిపడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. మున్సిపల్



కమిషనర్ చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బెలిమున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన బి ఆర్ఎస్ నాయకు

# కార్మికుల ఐక్య పోరాటంతోనే హక్కులు సాధ్యం

- **కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నమే మేడే**
- **కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం**
- **సీఐఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్**



**భీమదేవరపల్లి మే 1 (నినాదం న్యూస్):** శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా శ్రమ గౌరవం కోసం కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నం, కార్మికుల రక్తంతో రాసిన చరిత్రే మేడేనని, కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ అన్నారు. గురువారం 139వ మేడే సందర్భంగా భీమదేవరపల్లి మండలం ములకనూర్ లో సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై అరుణ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ 1886న చికాగోలో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోసం కార్మికులు సాగించిన పోరాటంలో చికాగోలోని హేమార్కెట్ స్క్వేర్‌లో కార్మికులు శాంతియుత ర్యాలీ చేస్తుండగా, కార్మిక ఉద్యమాన్ని అణిచివేసేందుకు పెట్టుబడిదారులు పోలీసులతో కార్మికులపై కాల్పులు జరిపించడం జరిగిందని, ఈ హింసాకాండలో ఎంతో మంది కార్మికులు చనిపోయారని, అదేవిధంగా అనేక మంది కార్మికులు గాయపడ్డారని, ఆ కార్మికుల రక్త దర్పణం నుండి కార్మికుల ప్రాణత్యాగాల, ఐక్యత నుండి పుట్టిందే ఎర్ర జెండా మేడే అని అన్నారు. ఆ పోరాట ఫలితమే కార్మికులకు హక్కులు సిద్ధించాయని కొనియాడారు. కాని కేంద్ర బిజెపి ప్రభుత్వం 100 సంవత్సరాలకు పైగా కార్మికులు ఎన్నో పోరాటాలు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లుగా తీసుకరావడం జరుగుతుందన్నరు. అంటే సామాన పనికి సమాన వేతనం అడిగే హక్కు, సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు ఇలా చెప్పుకుంటూ పోతే కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడంతో పాటు 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతుందన్నరని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేయడం అంటే దేశంలో అన్ని రంగాలలో పని చేస్తున్న 55 కోట్ల కార్మికులను మోసం చేసి ఆధాని అంబానీ పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు దేశ సంపాదను అప్పనంగా అప్ప చెప్పి కార్మికవర్గాన్ని బానిస యుగానికి తీసుకుపోయే కుట్రలు చేస్తుందని మండి పడ్డారు. కార్మికులందరు ఏకతాటిపైకి వచ్చి కార్మిక హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొంగల రామచంద్రారెడ్డి, నాయకులు ఆదరి రమేష్, మార్పు కృష్ణారెడ్డి, సుంచు కుమారస్వామి, సంజీవరెడ్డి, బోడ బాలరాజు, ఖమ్మంపల్లి కిషోన్, గౌడ తిరుపతి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో వీహెచ్ఎస్ఎన్ డీ ప్రోగ్రాం



**గరిడేపల్లి మే 1 (నినాదం న్యూస్) :** సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు గురువారం రోజు గరడేపల్లి మండలంలోని పరెడ్డిగూడెం అంగన్వాడీ కేంద్రంలో వి హెచ్ ఎస్ ఎన్ డి ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరిగినది. అంగన్వాడి సెంటర్ కి వచ్చే 0 నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు బరువులు ఎత్తులు తీయడం అదే విధంగా ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హెూమ్ రేషన్ ద్వారా బాలామృతము,పదహారు గుడ్లను ఇంటికి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక,అంగన్వాడి టీచర్ సునీత, ఆశా వర్కర్ స్వర్ణ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

- **విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్పీ కిరణ్ ఖరె**




**మహాదేవపూర్ మే 1 (నినాదం న్యూస్):** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సరిహద్దు అంతర్రాష్ట్ర ప్రజా భరోసా వాలీబాల్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు సమర్థవంతంగా జరిగేలా కృషి చేసిన పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు క్రీడల వల్ల యువత మానసిక ఉల్లాసం తోపాటు ఆరోగ్యం ఏకాగ్రత పెరుగుతుందని అటవీ గ్రామాల్లో ఉన్న యువత ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడలు దోహదపడతాయని క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోవాలని క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో చత్తీస్గడ్ బీజాపూర్, మహారాష్ట్ర గడ్చిరోలి క్రీడాకారులతోపాటు ములుగు భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు పాల్గొనగా ములుగు జిల్లా పసుర మండలం రంగాపూర్ జట్టు విజేతగా నిలిచిందని రన్నర్‌అప్ గా మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి జట్టు మూడవ స్థానంలో భూపాలపల్లి జట్టు, మహారాష్ట్ర గరిచిరోలి జిల్లా గుమ్మలకొండ జట్టు కన్సిలేషన్ బహుమతిగా గెలుపొందగా వారికి నగదు బహుమతులను ట్రోఫీలు మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, ఎస్సైలు రమేష్, మహేంద్ర కుమార్, తమాషా రెడ్డి తో పాటు క్రీడాకారులు, రెఫరీలు పోలీసులు ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా 'మే'డే వేడుకలు



**వెల్గటూర్,మే01(నినాదం న్యూస్):** మండలంలో మేడే వేడుకలు కార్మిక,కర్షకులు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద లేబర్ యూనియన్ అధ్యక్షుడు గాజుల రాజయ్య శ్రామిక శక్తికి,ఐక్యత కు నిర్వచనంగా జెండా ఎగురవేసి ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. కర్షక, కార్మికుల హక్కుల కోసం,అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతా మని ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మికులు పంబాల సతీష్,పోచయ్య, భూమయ్య, గంగన్న, రాజు, వినోకర్, లచ్చయ్య, లింగయ్య, హమాలీ సంఘం నాయకులు గాలి పెల్లి రమేష్, అశోక్, సురేష్, ఎల్లయ్య, నాయకులు సందీప్ రెడ్డి,ఉదయ్, నరేష్, వెంకటేష్, రాజయ్య, నర్సయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం



**నిజామాబాద్ ప్రతినిధి, మే 1 (నినాదం న్యూస్) :** కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం చేస్తామని సీపీఎం నగర కార్యదర్శి సుజాత అన్నారు. గురువారం మే డేని పురస్కరించుకొని నాగారం గోశాల వద్ద సుజాత జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చిందన్నారు. దీంతో షాపింగ్ మాల్, ఆస్పత్రుల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులుగా పని చేస్తున్న వారు శ్రమదోపిడీ గురువతున్నారన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలు తీసుకురాకుండా భవిష్యత్తులో ఉధృతంగా పోరాటాలు చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, రేఖ, లలిత, జమున, జ్యోతి, మాధవి, సత్యశీల, లక్ష్మి, సునీత, ఫిరంగి భాయ్, శాలుబాయ్, రాణి, రేఖ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**- ఎల్ హెచ్ పీఎస్ , వీరనారీ మాతా. సావిత్రీబాయి పూలే ఆశయసాధన సమితిల నిరసన**



**ఖమ్మం, మే 01( నినాదం న్యూస్):** ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని ఆదివాసీ లపై దాడి ఉగ్రవాదుల దాడితో సమానమైనదని, పహల్గామ్ లో అమాయక పౌరులను హతమార్చిన ఉగ్రవాదులను బహిరం గంగా ఉరితీయలని అదే విధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా రూపొందించిన వక్ఫ్ సవరణ చట్టం 2025ను వెంటనే ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేస్తూ లంబాడీ హక్కుల పోరాట సమితీలి – నంగారా భేరీ, వీరనారీ మాతా సావిత్రీ బాయి పూలే ఆశయ సాధన సమితి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషన్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబెద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రకటించారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితీ (ఎల్ హెచ్ పీఎస్)– నంగారాభేరీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు భద్రు నాయక్, వీరనారీ మాతా సావిత్రీబాయి పూలే ఆశయసాధన సమితి భూక్యా ఉపేంద్ర బాయి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ ఎస్కే.నజీమా, వీరనారీమణుల ఆశయ సాధన సమితీ అధికార ప్రతినిధి త్రివేణి మాట్లాడుతూ.. మావోయిస్టులను హతమార్చేందుకుగాను కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల జీవితాలను అస్తవ్యస్తం చేస్తోందని తన పౌరులపైనే పాశవికంగా ఉగ్రవాదుల వలే దాడులను దిగడం సమంజసం కాదని పేర్కొన్నారు. కాశ్మీర్ వంటి సున్నిత ప్రదేశంలో కేంద్ర బలగాల మోహరింపు లేకపోవడం విస్మయం కలిగిస్తోందని, ఈ దుర్మార్గానికి ఒడిగ్టిన ఉగ్రవాదులను వెతికి పట్టుకుని బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. పేద ముస్లింల అభివృద్ధికి వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు వక్ఫ్ సవరణ చట్టం 2025ను తీసుకువచ్చామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు సంబంధించిన విషయంలో ముస్లిమేతరులకు చోటు కల్పించడం వక్ఫ్ భూముల అంశంలో కబ్జాలకు పాల్పడిన వారికి విదించే శిక్షను, జరిమానాను తగ్గించడం వెనుక దురుద్దేశ్యాలు స్పంస్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఆపరేషన్ కగార్ పహల్గామ్, వక్ఫ్ సవరణ చట్టం ఇలా పలు అంశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ.. అసలైన విషయాలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం నుంచి దృష్టి మరలిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కే.విజయ , జిల్లా నాయకురాలు లలితా బాయి, జయమ్మ, జాన్సీ , ప్రమీల,సుభద్ర , రజియా, లక్ష్మి, సుధ , మేరీ, శ్రీదేవి, చందన, కవిత, శ్రీలత, రాణి, కోమలీ , సుజాత, సంధ్య, సరోజని, భవాని, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఉచిత ఆరోగ్య శిబిరం



**చింతపల్లి, మే 1 (నినాదం న్యూస్ ) :** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా వైద్యురాలు ఇందిర మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా బాబా ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరంలో అనేకమంది ఆయుర్వేద మందులు వాడుతూ దీర్ఘకాలిక రోగాల నుంచి ఉపశమనం పొందారని తెలిపారు. ఆయుర్వేద వైద్యం దీర్ఘకాలిక రోగాలను దూరం చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు కుంభం పుల్లారెడ్డి, ఆశా వర్కర్లు బాలమణి, అలివేలు, గిరిజ, అటెండర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుదాం

**అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం**

**జమ్మికుంట, మే 1 (నినాదం న్యూస్ ):** అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయ ఆవరణలో గ్రూప్. సి. బ్రాంచ్ అధ్యక్షులు కామ్రేడ్ పోలు రవికుమార్ మే డే పతాకవిష్కరణ చేయగా ఉద్యోగుల మే డే వర్ధిల్లాలి నినాదాలతో కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఏ ఐ పి ఈ యు గ్రూప్ సి రాష్ట్ర అధ్యక్షులు యు మహేందర్ మాజీ సీనియర్ గ్రూప్ సి నాయకులు ఈ సమ్మయ్య మాట్లాడుతూ కేంద్ర ఉద్యోగుల సమస్యలు తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని, ఉద్యోగ సమస్యల పోరాటమే ఎజెండాగా కలిగిన ఎర్ర జెండా సంఘాలను ప్రభుత్వం అణచి వేస్తుందని అయినా ఉద్యోగ సమస్యలకొరకై నిరంతరం పోరాడాడు దామని పిలుపునిస్తూ. .దేశంలో 47 కోట్ల మంది శ్రమ జీవులలో కేవలం 7 కోట్ల మంది మాత్రమే ఉద్యోగ భద్రత, తగిన వేతనాలతో జీవిస్తున్నారని, మిగత వారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టడుతున్నారు. రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే నాయకులు పాలకులు ఎందుకు సమాన పనికి సమాన వేతనం అన్న సుప్రీమ్ కోర్ట్ తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ఎంతో మంది పోరాటాల త్యాగ ఫలితమే ఈ మే. డే. అని, శ్రామిక వర్గం జీవించడానికై సరిపడే వేతనాల కొరకై పోరాడాలని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలలో 15 చట్టాల ను అడ్రస్ లేకుండా చేసిందని, మిగతా 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్‌గా అమోదించి అమలు చేయ దం వల్ల ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థ లలో పనిచేసే కార్మి కులు ఉద్యోగులు కట్టు బానిసలుగా మారబోతున్నారని చివరకు ఆయా సంస్థల ను కూడా నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం అడుగులు వేయ బోతుందని, ఈ ప్రజా ఉద్యోగ కార్మిక చర్యలను ప్రశ్నించి నిరసన తెలిపే ఉద్యోగ సంఘాలను అణచి వేసే ధోరణిని ప్రభుత్వం అనుసరిస్తుందని, కేంద్ర ఉద్యోగుల ప్రధాన



డిమాండలైన 8వ వేతన కమిటీ ఏర్పాటులో జాప్యన్ని నిరసిస్తూ వెంటనే ఏర్పాటు చేయాలనీ., 5సంవ త్స రల ప్రజా సేవ పేరుతో ఎన్నికయ్యే ఎంపీ , ఎమ్మెల్యే లకు అధిక జీతాలు సదుపాయాలు పెంచే విషయంలో ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ 40 సంవత్సరాల పాటు ప్రజా సేవ చేసే ఉద్యోగుల జీతాలు, పెన్షన్‌ల విషయంలో లేదని, ఎన్‌పిఎస్ / యు పిఎస్ పెన్షన్ పథకాలను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ, ఇండిపెండెంట్ డెలివరీ , పోస్టల్ యాక్ట్ రద్దు, గ్రా మీణ తపాలా ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హెూదా కల్పించి వెంటనే అమలు చేయాలని సాధారణ చార్టర్ అఫ్ డిమాండ్స్ అమలు కొరకు రాబోయే మే 20 దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలనీ, పోస్టల్ ఉద్యోగుల డిమాండ్స్ నెరవేర్చకపోతే నిరవధిక సమ్మెకు వెళ్లే యోచనలో ఉన్నట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రూప్ సి. కార్యదర్శి జక్కు రజనీ కాంత్, సీనియర్ నాయకులు సిహెచ్ గోపి కిషన్, %ూ%4 రాష్ట్ర ఆర్గనైసింగ్ కార్యదర్శి బానోత్ తిరుపతి నాయక్, డివిజన్ కార్యదర్శి సంకటి హరీష్, నాయకులు సమ్మ రాజు, సామల వేణు, సందీప్, అనిల్, అట్ల సత్యం, రెహ్మాన్, జీడియస్ నాయకులు ఎర్ర రాజు, దేవయ్య, స్వామి ,సతీష్, శివాజీ ,అపూర్వ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా 139వ మేడే ఉత్సవాలు

**కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేయాలి**

**సిఐటియు జిల్లా కార్మిక నాయకులు చెల్పురి రాము**



**జమ్మికుంట, మే 1 (నినాదం న్యూస్) :** ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే ఉత్సవాలను సిఐటియు కార్మిక విభాగం ఇల్లందకుంట మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంఘాలైన హమాలి కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల, ఆధ్వర్యంలో మల్యాల, శ్రీరాములపల్లి, వంతడుపుల, ఇల్లందకుంట గ్రామాల్లో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు చెల్పూరీ రాము మాట్లాడుతూ ప్రపంచ కార్మికులను ఏకం చేసే దిశగా 19వ శతాబ్దంలో 1886 సంవత్సరం లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం ఉండాలని జరిగిన సమ్మెలో అనేకమంది కార్మికులు పాల్గొనడం జరిగింది ఈ సమ్మెలో పాల్గొన్న కార్మికులపై అమెరికా ప్రభుత్వం కాల్పులు జరిపి అనేకమంది కార్మికులను తూటాలతో చంపడం జరిగింది వారి స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై మే 1న మేడే ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు.

భారతదేశంలో కూడా లక్షలాది మంది కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ బడా కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ కార్మికుల పొట్ట కొట్టడం జరుగుతుంది అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామన్నారు. దేశంలో కార్మికుల కోసం భారత రాజ్యాంగం 44 కార్మిక చట్టాలను కేటాయిస్తే ఈమధ్య కాలంలో 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం 44 కార్మికుల చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లు గా చేయడం జరిగింది. దీంతో పాటు దేశంలో కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థలైన ఆదాని,అంబానీలకు వత్తాసు పలుకుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా మే 20 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసి హక్కుల కోసం పోరాటం చేయాలి అని పిలుపునిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమాలలో. రైతు సంఘం మండల సహాయ కారదర్శి తిప్పర పోయిన శ్రీకాంత్, సంతోష్, వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు రమేష్, గురుకుంట్ల కట్ట స్వామి, రాజేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జమ్మకం వెంకన్న, రావుల ఎల్లయ్య, సారయ్య, శ్రీనివాస్, రవి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కొత్తూరు మల్లయ్య, రాజు, సంపత్, కార్మికులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా "మేడే" వేడుకలు

- **ఎర్రజెండా లతో భారీ ర్యాలీ తీసిన కార్మికులు**
- **కార్మిక, కర్షకుల సంక్షేమమే నాకు ముఖ్యం**
- **కే డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్**



**జమ్మికుంట, మే 1 (నినాదం న్యూస్) :** మే డే ను పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలో సుమారు 300 మంది కార్మికులు ఎర్రజెండాలను చేత పట్టుకుని భారీ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ హమాలి వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి భారీ ర్యాలీతో బయలుదేరి గాంధీ చౌరస్తా మీదుగా పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ దగ్గర గల అమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం కార్మికుల నినాదాలు మధ్య జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా హమాలి వర్కర్స్ యూనియన్ కోసం పనిచేశామని కార్మికుల సంక్షేమమే తన లక్ష్యమని ప్రజాక్షేత్రంలో ఉన్నన్ని రోజులు అటు రైతుల పక్షాన ఇటు కార్మికుల పక్షాన పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కష్టాన్ని నమ్ముకుని బ్రతికే మనిషి కార్మికుడని అలాంటి కార్మికుడికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని కార్మికుల సమస్యల పోరాటమే ఎజెండాగా కార్మికులు పోరాటం చేయాలని ఆయన సూచించారు. దేశంలో సుమారు 47 కోట్ల మంది శ్రమజీవులు ఉండగా కేవలం ఏడు కోట్ల మంది మాత్రమే ఉద్యోగ భద్రత తగిన వేతనాలతో జీవిస్తున్నారని మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడుతున్నారని రమేష్ తెలిపారు. రాజ్యాంగం భద్రతల గురించి గొప్పలు చెప్పే నాయకులు పాలకులు ఎందుకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదో తెలపాలని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంతోమంది పోరాటాల త్యాగ ఫలితమే ఈ మేడే అని శ్రామిక వర్గం జీవించడానికి సరిపడే వేతనాల కొరకై పోరాడాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాల%శ్రీశీ% 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేసిందని మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోర్సుగా ఆమోదించి అమలు చేయడం వల్ల ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలలో పనిచేసే కార్మికులు ఉద్యోగులు కట్టు బానిసరిగా మారబోతున్నారని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం కార్మిక నాయకుడు సామ్రాజ్యం మాట్లాడుతూ, ప్రజాసేవ పేరుతో ఎన్నికైన ఎమ్మెల్యే ఎంపీలకు అధిక జీతాలు సదుపాయాలు పెంచే విషయంలో ప్రభుత్వానికి ఉన్నశ్రద్ధ నిరంతరంతనకష్టాన్ని నమ్ముకుని చెమటను వడుస్తూ పని చేస్తున్న కార్మికులపై లేదని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో కార్మికులకు రావలసిన న్యాయమైన డిమాండ్ల కొరకు పోరాటాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జమ్మికుంట హమాలి సంఘం అధ్య క్షులు రాజేశ్వరరావు తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్మికులు మహిళలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

## వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి

**-రఘునాథపాలెం గ్రామంలోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్**



**ఖమ్మం, మే 01( నినాదం న్యూస్):** పల్లె దవాఖానా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారి పట్ల సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం రఘునాథపాలెం మండల కేంద్రంలోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్యసేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అందించనున్న వైద్య సేవలు, ఔషధ వివరాలను, గర్భిణులకు అందించు వైద్య సేవలు, రాబోయే వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, స్థానికంగా వచ్చే రోగాలు వాటి పై వైద్య సిబ్బంది చేపట్టే నివారణ చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు, సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, పల్లె దవాఖానలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించాలని, వారితో మమేకమై ప్రభుత్వపరంగా అందిస్తున్న వైద్య సేవలపై భరోసా కల్పించాలని, గ్రామ పరిధిలో ఉన్న గర్భిణీలు అనీమియాతో బాధపడకుండా ఐరన్ టాబ్లెట్లు విధిగా అందించాలని, ఏఎన్ఎంలు దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు.ఆనతరం 108 అంబులెన్స్ ను పరిశీలించి సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు వారు ప్రాథమికంగా అందించే చికిత్స విధానం అడిగి తెలుసుకున్నారు. ఇంక ఏమైనా వసతులు, వైద్య అవసరాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మీరు రోగులకు అందించే సహాయం ఎంతో విలువైనదని వారిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా 139వ మేడే దినోత్సవం




**నేరేడుచర్ల మే01(నినాదం న్యూస్):** నేరేడుచర్ల పట్టణ మరియు మండల వ్యాప్తంగా 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకున్న సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ...నేరేడుచర్ల మండలంలోని అన్ని అనుబంధ సంఘాల కార్మికులు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను వాడ వాడలా గ్రామ గ్రామాన జండాలని ఎగరవేయడం పట్ల ఆయన హర్ష వ్యక్తం చేశారు.పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి శ్రమ దోపిడీ నుండి శాశ్వతంగా విముక్తి కావాలన్నా,కార్మికుల లక్ష్యాన్ని పునరుద్ఘటించే రోజే మేడే అని అన్నారు. రోజుకు 8 గంటల పని దినం కోసం 1880 నుండి సాగిన పోరాటం 1886 మే 1న చికాగో నగరంలో జరిగిన మహత్తర ప్రదర్శనలో యాజమాన్య గుండాలు జరిపిన కాల్పుల్లో చనిపోయిన కార్మికుల రక్తంతో తడిసిన బట్టలే ఎర్రజెండాలై నేటికీ ప్రతి మేడే రోజున ఎగరవేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం,జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొమ్రరాజు వెంకట్,సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్,భాస్కర్,ముళ్ళ జానయ్య,గొట్టే నాగయ్య, బత్తుల శ్రీనివాస్,శీలం రాంబాబు,రావిరాల భ్రమరాంబ పాల్గొన్నారు.

# గోదావరిలో ఇసుక తోడేళ్లు

**నది మధ్యలోనే అక్రమ తవ్వకాలు**

**ప్రభుత్వ నిబంధనలను ఇసుకలో పాతర**






**మణుగూరు మే 1(నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో రావి గూడెం అన్నవరం తిర్లాపురం సాంబయ్య గూడెం గోదావరి నదిపై ఇసుక తోడేళ్లు సైరవిహారం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను ఇసుకలో పాతర వేసి, ఇష్టానుసారంగా నదిలోనే రహదారులు నిర్మించి గోదావరి మధ్యలో తోడేళ్లు ఇసుకను తోడేస్తున్నారు.మనుషుల సహాయంతో ఇసుకను గోదావరి నది నుండి ఒడ్డు పైభాగానికి తీసుకొని వచ్చి ఆ తర్వాతనే లారీలకి లోడ్ చేసుకోవాలని నిబంధనలు ఉన్నాయి. కానీ ఇసుకతోడేళ్లు నిబంధనలను ఇసుకలో పాతర వేసి వాళ్ళ ఇష్టరాజ్యంగా నది మధ్యభాగంలో జెసిబిలు సహాయంతో ఇసుకను తోడేస్తున్నారు. ఒక్కొక్క లారీకి 40 టన్నుల ఇసుకను తీసుకొని ప్రధాన రహదారులపై రావడంతో రహదారులన్నీ ధ్వంసం అయిపోతున్నాయి. కానీ పట్టించుకునే నాధుడే లేకుండా పోయింది. సంబంధిత మైనింగ్ శాఖ అధికారులు ఇసుక తోడేళ్లకు వంతపడుతూ కాలయాపన చేస్తున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు సైతం ఇసుకతోడెల్ని ప్రోత్సహిస్తూ ఫిర్యాదులను తుంగలోకి తొక్కేస్తున్నారు. గోదావరి నది మధ్యలో జెసిబిలు ఇసుక లోడ్ చేస్తుండగా రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు నోరు మెదపడం లేదు. ఈ వ్యవహారం వెనకాల ఇసుక తోడేళ్లకు మైనింగ్ డిపార్ట్మెంట్ కి రెవెన్యూ డిపార్ట్మెంట్ కి లావాదేవీలు సెటిల్మెంట్ అయినట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుకతోడేల్లిపై రాజకీయ పార్టీలు ప్రజలు మీడియా సంస్థలు సైతం ఆరోపణలు చేస్తూ, ఇసుక తోడేళ్లు పై ఫిర్యాదులు చేసిన అధికారులు తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పట్టపగలు ప్రజల కళ్ళముందే ఇంత దారుణానికి ఒడిగట్టి ఇసుకనుతోడేళ్లు తవ్వుతున్న పట్టించు కునే వాళ్లు లేకపోవడం ఈ సమాజానికి ప్రభుత్వ అధికారులు ఇస్తున్న సమాచారం ఏంటని ప్రజలు నిలదీస్తున్నారు. ప్రభుత్వపరంగా వచ్చిన పర్మిషన్లను పక్కనపెట్టి అందుబాటులో ఉన్నంతవరకు గోదావరి నది మధ్యలో జెసిబిలు సహాయంతో తోడేస్తున్న ఎవరు తమకేమీ పట్టినట్టు ఉంటున్నారు. ఇసుక క్వారీలు వద్ద లారీలను తూకం వేసేందుకు ఏర్పాటు చేసిన వే బ్రిడ్జిలు కేవలం ప్రదర్శన కొరకు ఏర్పాటు చేసి పక్కదారిలో 40 టన్నుల నుంచి 50 టన్నుల వరకు ఇసుకను రవాణాచేస్తున్నారు. అధికలోళ్లుతో ప్రధాన రహదారులని ధ్వంసం అయిపోతున్నఆర్ అండ్ బి అధికారులు సైతం నోరు మెదపడం లేదు. ఇసుక తోడేళ్లు అడ్డుపడేందుకు ఏ ప్రభుత్వ అధికారి కూడా ముందుకు రాకపోవడం ప్రజలకు ఈ ప్రభుత్వము అధికారులు ఏమి మెసేజ్ ఇస్తున్నట్లు అని ప్రజలు మధ్య తీవ్ర చర్చ కొనసాగుతోంది. సమీప గ్రామస్తులు రహదారులు ధ్వంసం అవుతున్న ఆందోళన చేస్తున్న ప్రభుత్వ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇసుక తోడేళ్లకు ప్రభుత్వము ఎన్ని క్యూబిక్ మీటర్లు పర్మిషన్ ఇచ్చింది ఏ మేరకు ఇసుక ఇసుకను తోడేస్తున్నారు. అనే విషయంపై సంబంధిత మైనింగ్ శాఖకి తెలియని పరిస్థితిలో ఉంది. ఎవరినైనా ఇసుకతోడేళ్లు డబ్బులు ఆశ చూపించి అనుకున్న లక్ష్యానికి నెరవేర్చుకుంటూ పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇసుక లారీలు రవాణా తో మణుగూరు సమీప గ్రామాల్లో రోజుకి ఒకటి రెండు పెద్ద పెద్ద యాక్సిడెంట్లు జరుగుతూ వాహనదారులు పాదచారులు మృత్యువాత పడుతున్న వాళ్లని నిరోధించే ప్రయత్నం ఎవరూ చేయకపోవడం చాలా ఆశ్చర్యానికి గురి చేస్తున్నట్లు ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. డబ్బు హెూదా హంగాబలం ఉంటే ఏదైనా చేయొచ్చని ఇసుకతోడేళు ఛాలెంజ్ చేస్తున్నారు. అడ్డొచ్చిన గ్రామస్తులు కూడా పోలీసుల సాయంతో భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారు. ఇసుక తోడేలు తీరుతో ప్రభుత్వ అధికారులకు నడిసొచ్చే కొడుకు ఉంటే కలిసి వచ్చే కాలం అదృష్టంలా పడుతున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. దీపమున్నప్పుడే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని ప్రభుత్వ అధికారులు లక్షల కొద్దిజీతాలు తీసుకుంటూ, ఇసుక తోడేళ్ళకి కొమ్ముకోస్తున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. గిరిజన సంఘాలకు గిరిజన సొసైటీల పేరుతో ప్రభుత్వం ఇచ్చే పర్మిషన్లను గిరిజనులకు ఉపయోగపడకపోగా, ఆ పరిమిషన్తో ఇసుక తోడేళ్లు కు కాలం కలిసి వస్తుంది. గ్రామ సొసైటీలు గిరిజనుల పేరు మీద ఇచ్చే పరిమిషన్లు ఏ ఒక్క గిరిజనుడు కూడా ఇసుకను రవాణా చేసిన దాఖలాలు లేవు. బినామీ వ్యవస్థ పేరుతో ఇసుక తోడేళ్లు విజృంభిస్తున్నారు . గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాల్లో ఇప్పటికి అనేక రోడ్లు ధ్వంసం అయిపోయాయి. రాబోవు వర్షాకాలంలో రోడ్డుమీద మనుషులు నడిచే పరిస్థితి లేకుండా పోతుంది. ఇదే కాకుండా అధికలోడుతో ప్రయాణించి లారీలతో ప్రధాన రహదారులు కూడా ధ్వంసం అయిపోతుంది. ఈ పరిస్థితి ఇంకా కొంతకాలం కొనసాగితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రధాన రహదారులన్నీ గుంతల మయంగా మారే అవకాశం ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

### రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను
## ఎంపీడీవో కార్యాలయంలో సబ్మిట్ చేయాలి ఎంపీడీవో సరోజ



**గరిడేపల్లి మే 01 ( నినాదం న్యూస్):** నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సరోజ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆమె దరఖాస్తు ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించి మాట్లాడు పథకంలో అందుబాటులో ఉన్న యూనిట్లపై ఆన్లైన్లో అప్లై చేసిన ఆ దరఖాస్తు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లో సబ్మిట్ చేయాలన్నారు. సంబంధిత సిబ్బంది దరఖాస్తుల వివరాలను కులాల వారీగా రిజిస్ట్రార్లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకు 3400 మంది యువతీ యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేశారని,2820 దరఖాస్తులు కార్యాలయానికి అందాయని,ఇంకా మిగిలిన 580 దరఖాస్తులు కార్యాలయంలో నేడు మధ్యాహ్నం 2 గంటల వరకు అందించాలని కోరారు.

## మానవత్వం చాటిన ఎస్సై నరేష్ కుమార్



**సుల్తానాబాద్, మే 1 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం నర్సయ్య పల్లి గ్రామం వ ద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో ఆటో బోల్తా పడ టం తో అందులో ప్రయాణిస్తున్న మహిళ ,ఆటో డ్రైవర్ తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న స్థా నిక ప్రజలు అంబులెన్స్ కు సమాచారం అందిం చారు. సమాచారం తెలిసిన నరేష్ కుమార్ హు టా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని పోలీస్ వాహనంలో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. దీంతో సుల్తానాబాద్ ఎస్సై నరేష్ కుమార్, పోలీస్ సిబ్బందిని ప్రజలు అభినందించారు.

## కొత్తకొండ మాల సంఘం అధ్యక్షునిగా సిద్ధమల్ల కృష్ణ



**భీమదేవరపల్లి మే 1 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో గురువారం రోజు మాల సంఘం అధ్యక్షునిగా సిద్ధమల్ల కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు సిద్ధముల కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో సంఘ సభ్యులు అందరూ కృష్ణ ను అధ్యక్షు నిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధ ముల కుమారస్వామి, శ్రీనివాస్ వెంకట స్వామి వెంకటేష్ చిరంజీవి రమేష్ రాజేందర్ రమేష్ శంకర్ కృష్ణ బాలయ్య కొమురయ్య పోచయ్య ఎల్లయ్య సారయ్య చంద్రమౌళి రాజు రాజేందర్ వేణు మీనయ తదితరులు పాల్గొన్నారు.

## పూసల కులస్తుల మండల కమిటీ ఎన్నిక
### అధ్యక్షునిగా కోల రమేష్
### ప్రధాన కార్యదర్శిగా ముదరబోయిన ఐలయ్య



**భీమదేవరపల్లి మే1 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గురువారం రోజు పూసల కులస్తుల మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి సంపత్ ప్రధాన కార్యదర్శి పన్నీర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరగగా, భీమదేవరపల్లి మండలం పూసల కుల గౌరవ అధ్యక్షులు కూల వెంకటాద్రి, అధ్యక్షులుగా కోల రమేష్, ప్రధాన కార్యదర్శిగా మధుర బోయిన ఐలయ్య, ఉపాధ్యక్షులుగా ముదర కుల సురేందర్, సంయుక్త కార్యదర్శి, కోల సదానందం, ఆర్గనైజ్ సెక్రెటరీ కోలచందు, కోశాధికారి రాము, సంయుక్త కార్యదర్శి లుగా కోల రమేష్, కోల శ్రీనివాసులు ఎన్నుఉన్నారు.

## దివాకరన్న పెరుగన్నం ప్రారంభం



**మంచిర్యాల ప్రతినిధి, మే 1 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివాకరన్న పెరుగన్నం కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, ట్రస్ట్ చైర్మన్ నడిపెల్లి విజిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల ఆకలి తీర్చడానికి పెరుగన్నం ప్రారంభించామని పేర్కొన్నారు.

## అమరుల పోరాట స్ఫూర్తితో కార్మిక సమస్యలపై పోరాటాలు



**వనపర్తి ప్రతినిధి, మే1 (నినాదం న్యూస్)** చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. గురువారం మేడే పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మాత శిశు సంక్షేమ హాస్పిటల్, మెడికల్ కళాశాల, ఇందిరాపార్క్ లలో ఏఐటీయూసీ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఎనిమిది గంటల పని విధానం కోసం 1886లో చికాగో నగరంలో కార్మికులు కదం తొక్కారని చెప్పారు. కార్మికులపై పోలీసుల కాల్పులకు 8 మంది కార్మికులు అమరులయ్యారని, వారి రక్త తర్పణతోనే ఎర్రజెండా పురుడు పోసుకున్నదని, కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం చేసి 8 గంటల పని విధానాన్ని సాధించుకున్నారని తెలిపారు. కార్మికుల పోరాటంతోనే అనేక సమస్యలకు పరిష్కారాలను చట్టాలను సాధించుకున్నామన్నారు. మెడికల్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ కిరణ్మయి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు ఎనిమిది గంటలు పని చేయాలని, బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంధం శ్రీను, లక్ష్మి, వరుణ్, నరసింహ, శాంతన్న, రాముడు, కళావతమ్మ, కృష్ణ, కురుమయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**వనపర్తి ప్రతినిధి, మే1 (నినాదం న్యూస్)** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని మే 1న జరుపుకుంటారని, ఎనిమిది గంటల పని కోసం కార్మిక సంఘం ఏర్పడిందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ టీటీడీపీ అడ్ హక్ కన్వీనర్ బి.రాములు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని టీటీడీపీ కార్యాలయంలో గురువారం మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు ఎన్టీఆర్ భవన్ నుండి పంపించడం జరిగిందని, నాయకులు, కార్యకర్తలు ఈ కార్డులు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త గొల్ల శంకర్, ఆవుల శ్రీను, కాగితాల లచ్చన్న, నక్క వెంకటేష్, ఏర్పుల చిన్నయ్య, ఎండి. ఫారూఖ్, డి.బాలరాజు, గంధం కృష్ణయ్య, దస్తగిరి తదితరులున్నారు

### సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి
## మారగాని బాలకృష్ణ

- కార్మికపక్షపతి గౌరవ అధ్యక్షులు పానుగోత్ రాంలాల్ నాయక్




**డోర్నకల్/మరిపెడ మే 01 (నినాదం న్యూస్):** శ్రామిక కార్మిక కర్షక బడుగు బలహీన బలహీన పేదల ప్రపంచవ్యాప్తంగా జరిగే వేడుక లే మేడే ధనిక పెట్టుబడి విధానంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి కార్మికులకు శ్రామికులకు కర్షకుల కు 8 గంటల పని దినాలను కల్పించి వారికి సమాన పనికి సమాన వేతన చెల్లించాలని వివిధ పరిశ్రమల్లో సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు శ్రామికులకు ఉద్యోగ భద్రత కల్పించి వారి ఆరోగ్యం బీమా సౌకర్యాలు కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని శ్రామికులకు హక్కుల కు వారికి కావాల్సిన హక్కులను సాధించుకోవాలని మేడే సందర్భంగా శ్రామిక వర్గం ప్రభుత్వాలపై సమస్యలపై పోరాటాల ద్వారా ఒత్తిడి తెచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవాలి దీనికోసం కార్మికులు శ్రామికులు వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ఏక తాటికే వచ్చి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాల ద్వారా సాధించుకోవాలి కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 15 చట్టాలను కేంద్ర ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేసింది మిగిలిన 29 చట్టాలలో చట్టాలలో నాలుగు లేబర్ కోడ్ ఆమోదించి అమలు చేయడం వలన కార్మికులు కట్టు బానిసలుగా మారుతున్నారు మారుతున్నారు అసంఘటిత కార్మిక వర్గానికి ఎలాంటి సెక్యూరిటీ లేదు సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత విదేశీ పెట్టుబడులకు గేట్లు చేర్చారు. పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలపై కోతలు పెడుతున్నారు.సేవ పేరుతో ఒకసారి ఎమ్మెల్యే అయినా ఎంపీ అయినా ప్రజా ప్రతినిధి అయిన లక్షలాది రూపాయలు పెన్షన్ రూపంలో పొందుతున్నారు.కానీ శ్రామికులు కార్మికులు కర్షకులు ఉద్యోగులు కూడా పెట్టుకున్న సొమ్ము పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నాయి..శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధి చెంది టెక్నాలజీలో ప్రపంచం మొత్తం ముందుకు పోతుందని చెపుతున్న మనము కానీ అందులో పని చేసే ఉద్యోగులు మాత్రం 18 గంటల కార్పొరేట్ సంస్థలకి కట్టు బానిసలుగా పని చేస్తున్నారు.ఈ మేడే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలన్నిటి నీ సమూలంగా రద్దు చేయాలని అలాగే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను చేసి సమాన పనికి సమాన వేతన అమలు చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కర్మాగారాల్లో పరిశ్రమల్లో సమస్యల్లో పనిచేస్తున్న శ్రామికులకు కార్మికులకు పిఎఫ్ ఈ ఎస్ఐ సంక్షేమ బోర్డుల కి పోరాడాలని వారి హక్కులు సాధించుకోవాలని ఉద్యోగ భద్రత కల్పించాలని శ్రామికులందరం ఐక్యంగా కలిసికట్టుగా ముందుకు పోవాలని మేడే సందర్భంగా పిలుపునిస్తున్నాము.ఈ కార్యక్రమంలో మే డే గౌరవ అతిథిగా మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,మరిపెడ మండలం సిపిఐ సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్,కార్మికుల పక్షపాతి అలవాల ఉపేందర్,సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న,ఏఐటీయూ నాయకులు నారాయణ,అంజి,రమేష్ నాయక్,బాణాల రాజన్న, గంగయ్య, మరిపెడ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ధరావత్ వెంకన్న,సుధాకర్ నాయక్,యాకుబ్ ఫాషా,జానీ,వీరేందర్,గిరిపురం మాజీ సర్పంచ్ జనార్దన్,దుండి వీరన్న,కార్మికులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో
## మేడే పండుగ



**అల్వాల్, మే 1( నినాదం న్యూస్):** ఏ ఐ టి యు స ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, మహేందర్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని వారికి కావలసిన పనులను కలిసి సాధించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహదేవ్, కౌసర్ శేఖర్, శ్రీనివాస్, తిరుపతి, కార్మికులు పాల్గొన్నారు.

## కులగణనపై కేంద్రం నిర్ణయం అభినందనీయం



**కొడంగల్,మే 01 (నినాదం న్యూస్):** జనాభా లెక్కలతో పాటు, కులగణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీ యమని కురుమ సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి నాగప్ప అన్నారు. ప్రజాసంఘాల పోరాట ఫలితే కేంద్ర ప్రభుత్వం నిర్ణయమని అభిప్రాయపడ్డారు. జనాభా లెక్కలు, కులగణన చేయడంతో కులాల వారిగా జనాభా లెక్కతేలుతుందనీ, లెక్క తేలితేనే విద్య ఉద్యోగాలలో ఎవరికి దక్కాల్సిన వాటా వారికి దక్కుతుందన్నారు.

### లైట్ మేన్ టెక్నాలజీకి
## అనుగుణంగా పని చేయాలి

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న దిల్ రాజు
### తెలుగు సినిమా యూనియన్ మీటింగ్ హాల్ ప్రారంభోత్సవం



**హైదరాబాద్, సిటీబ్యూరో, మే 1 (నినాదం):** లైట్ మేన్ పాత్ర చాలా కీలక మని, రానున్న రోజుల్లో టెక్నాలజీకి అనుగుణంగా పనిచేయాలని సినీ యూనియన్ ఫెడరేషన్ ఛైర్మన్ దిల్ రాజు సూచించారు. తెలుగు సినిమా అవుట్ డోర్,ఇండోర్ యూనియన్ అధ్యక్షులు సిసి శ్రీను, జనరల్ సెక్రెటరీ నారాయ ణగౌడ్ జూబ్లీ హిల్స్‌లో సమావేశ హాలు ఏర్పాటుచేసారు.మేడే సందర్భంగా ఏర్పాటుచేసిన దీని ప్రారంభానికి దిల్ రాజు ముఖ్యాతిధిగా హాజరయ్యారు. ముందుగా జెండా ఆవి ష్కరించి యూనియన్ మీటింగ్ హాల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సినిమా ఇండస్ట్రీలో లైట్ మెన్ పని చాలా అవసరమని రానున్న రోజుల్లో టెక్నాలజీకి అనుగుణంగా పనిచేసే సినిమా ఇండస్ట్రీ ఎదుగుదలకు పని చేయాలని సూచిం చారు. హైదరాబాదులో సినిమా ఇండస్ట్రీ చాలా ఎదుగుతుం దని రానున్న రోజుల్లో మరింత టెక్నాలజీ పెరగనుం దన్నారు. కార్మికులకు సినిమా ఇండస్ట్రీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ తోడుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫిలిం ఛాంబర్ ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షులు వి అనిల్ కుమార్ జనరల్ సెక్రెటరీ అమ్మిరాజు, క్యాషియర్ ఈశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్ శ్రీనివాస్, వాసుదేవరెడ్డి, నాగ శీను, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేష్, తిరుమల్ రెడ్డి, ఈసీ సభ్యులు లైట్ మ్యాన్ సభ్యులు సినిమా 23 సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మంగళపల్లిలో ఘనంగా మేడే వేడుకలు

### జెండా ఆవిష్కరించిన కార్మిక సంఘం అధ్యక్షుడు సంపత్



**భీమదేవరపల్లి ఏప్రిల్ 1 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మంగళపల్లిలో గురువారం మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్మిక సంఘం అధ్యక్షులు పార్నంది సంపత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి స్వీట్ల పంపిణీ చేశారు. ప్రభుత్వాలు కార్మికులకు ఇవ్వాల్సిన వసతులు హక్కులను పొందాలంటే కార్మికులంతా ఏకమై పోరాటాలు చేస్తేనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా అధ్యక్షుడు సంపత్ అన్నారు. ఈ కార్యక్రమంలో కనకం సురేష్, పార్నంది మల్లయ్య, ప్రభాకర్ ఆంజనేయులు, వడ్లకొండ ఆగయ్య, వడ్లకొండ సంపత్, గొనేల రవి, కనకం నరేష్, జక్కినపల్లి రాజు, బోనగిరి సుదర్శన్, ఓల్లాల వేణు, బల్ల శీను, బోనగిరి సంపత్, కనకం చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**మల్హార్ మే 1 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రంలో మల్లారం లో మేడే సందర్భంగా హమాలీ సంఘం కార్మికులు జెండా ఎగరవేయడం జరిగింది మేడే అనేక ఉద్యమాలకు ప్రాణం పోసుకున్న సందర్భంలో హమాలీ కార్మికులు విజయోత్సవాలు జరిపారు. కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు, మేడే వస్తుంది అంటే కార్మికుడికి పండగ లాంటిదే అన్నారు. తమ ఆర్థిక స్వాతంత్ర్యంతో పాటు వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించిన రోజుగానే భావిస్తారు అన్నారు. కార్మికులు ఒక చోట చేరి సంబరాలు చేశారు, ఇందులో హమాలీ సంఘం అధ్యక్షుడు, నక్క బొందయ్య ,హమాలీ సంఘం సభ్యులు, ప్రజలు లీడర్స్, పాల్గొన్నారు.

# కార్మికుల కలిమి దేశానికే బలిమి !

(1 మే "అంతర్జాతీయ కార్మిక దినోత్సవం" సందర్భంగా)

01 మే 1886 నాడు అమెరికా చికాగో నగరం నడిబొడ్డున "హేమార్కెట్ స్వైర్ ప్రాంతం"లో రోజుకు 8-గంటల పని దినాలు మాత్రమే ఉండాలని కార్మికులు చేసిన నిరసనలు హింసాత్మకంగా మారడమే కాకుండా ఏడుగురు పోలీసులు, నలుగురు పౌరులు ప్రాణాలు సహితం కోల్పోవడం జరిగింది. ఈ నిరసన తర్వాత తాము కోరిన రోజుకు 8 గంటల పని విధానం అమలులోకి రావడంతో అలనాటి కార్మికుల నిరసనకు గుర్తుగా ప్రతి ఏట 01 మే రోజున "అంతర్జాతీయ కార్మిక దినోత్సవం" లేదా "కార్మిక దినోత్సవం" లేదా "మే డే" రూపంలో జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. దాదాపు 80 దేశాల్లో కార్మికుల దినోత్సవం రోజున సెలవు దినంగా ప్రకటించడం, ఆ రోజున శ్రామిక వర్గాలు ర్యాలీలు, సెమినార్లు, కవాతులు లాంటి పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. కార్మిక హక్కుల హననం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం, వారి ఆరోగ్య భద్రతే దేశ అభివృద్ధికి దోహదపడుతుందని తెలుసుకోవడం మన కనీస బాధ్యత అవుతుంది.

**కార్మికుల హక్కుల పరిరక్షణే అసలైన దేశాభివృద్ధి:**

శ్రామికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి దారపోస్తూ దేశాభివృద్ధికి గొడుగులు పడుతున్నారు. శ్రామికుల ప్రాధాన్యాన్ని వివరించడం, దేశ సమగ్రాభివృద్ధిలో వారి పాత్రను గుర్తించడం, ఉత్తమ సేవలు అందించిన కార్మికులకు అభినందనలు తెలుపడం, కార్మిక ఉద్యమాలను గుర్తు చేసుకోవడం, కార్మికులకు తగు గౌరవం ఇవ్వడం, వారి కుటుంబాలకు అండగా నిలువడం, అన్ని వర్గాల శ్రామికులను ఒకే విధంగా చూసుకోవడం లాంటివి 01 మే రోజున చేయదగిన కనీస కార్యక్రమాలుగా ఉండాలి. 01 మే 1889 నుంచి కార్మిక దినోత్సవాలు పవిత్రంగా పాటించడం జరుగుతోంది.

భారత్‌లో కార్మిక దినోత్సవం:

కామ్రేడ్ సింగివేలు చెట్టియార్ చొరవతో 1923 నుంచి భారత్‌లో మే డే వేడుకలు జరుగుతున్నాయి. కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య సంరక్షణకు ఊతం ఇవ్వగల వాతావరణం కల్పించడం యాజమాన్యాల కనీస బాధ్యత అంటూ కార్మిక చట్టాలు కూడా చేయడం జరిగినప్పటికీ అమలు ఇంకా ఎంతో సాధించాల్సి ఉంది. కార్మికుల హక్కుల పరిరక్షణలో భాగంగా వారి గౌరవం, సమానత్వం, ట్రేడ్ యూనియన్ల ఏర్పాటు, పని ప్రదేశంలో వివక్షరహిత వాతావరణ కల్పన, అందరి భద్రతకు పెద్దపీట వేయడం జరుగుతుంది. భారత శ్రామిక వర్గంలో దాదాపు 90 శాతం అసంఘటిత కార్మికులు ఉండగా వారికి కనీస హక్కులు కల్పించడంలో విఫలం కావడం కొంత కలవరానికి దారి తీస్తున్నది. భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికిల్స్ 23 %ఒ 24, 39, 41 ఒ% 42 కార్మికుల హక్కుల పరిరక్షణకు చట్టబద్ధత ఇవ్వడం జరిగింది. కార్మిక చట్టాల సంస్కరణతో 29 చట్టాలు చేయగా అందులో నాలుగు రకాల కోడ్‌లు కార్మికుల వేతనాలు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని ప్రదేశ పరిస్థితులుగా విభజించారు. ఈ నాలుగు కోడ్‌ల ద్వారా వేతనాల సవరణలు, పని గంటల నిర్ణయాలు, పారిశ్రామిక విధానాలు, పిఎఫ్/ఈఎస్ఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేదిక ఒక చారిత్రక వేడుక మాత్రమే కాకుండా అది ఒక సమకాలీన సందర్భంగా కూడా గుర్తించడం జరుగుతోంది. నేడు డిజిటల్ వేదికలు అందుబాటులోకి రావడంతో ఆర్థిక గమనం వేగం పుంజుకోవడం, కార్మికుల హక్కులను కాపాడుకుంటూ సాంకేతికతకు అనుగుణంగా శ్రమజీవి కూడా తన మార్గాన్ని సవరింతుకుంటూ ముందడు వేస్తేనే దేశం బహుముఖంగా ఎదుగుతుందని నమ్మాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## అక్రమంగా నల్ల రేగడి మట్టిని ఇటుక బట్టీలకు తరలింపు

- ఒకవైపు విద్య హెర్బల్ కారం మిల్లు కాలుష్యం
- మరోవైపు ఇటుక బట్టీల కాలుష్యం
- ఇరిగేషన్ ఏఈ నుంచి ఈ ఈ వరకు ఫోన్ చేసిన ఫలితం శూన్యం.
- చివరికి ఆర్డీఓ పట్టింపు, పోలీసులు రంగ ప్రవేశం
- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన మరిపెడ గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ లీడర్లు





**డోర్నకల్/మరిపెడ మే 01 (నినాదం న్యూస్)** మరిపెడ మండలంలోని అనేక చెరువులలో అక్రమంగా నల్ల రేగడి మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు.ఈ క్రమంలో మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని నల్ల చెరువులో నుంచి సుమారు 40 ట్రాక్టర్లు,మూడు జెసిబిల సహాయంతో వందల ట్రాక్టర్ల ట్రిప్పుల నల్లరేగడి మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు.ఒకవైపుకు గత నాలుగు సంవత్సరాల నుండి విద్యా హెర్బల్ కారం మిల్లును మరిపెడకు సుమారు ఒక కిలోమీటర్ దూరంలోనే స్థాపించారు.అయితే కారం మిల్లు నుంచి సాయంత్రం వేళలో విష వాయువు మిల్లు నుంచి వదిలిపెడతారు.కారం మిల్లు నుంచి వెలువడే విషవాయువును సుమారు ఐదు కిలోమీటర్ల వరకు విస్తరిస్తుంది. దీంతో మరిపెడ,శివారు తండాల్లోనే ప్రజలు అల్లాడిపోతున్నారు. మరోవైపు ఇటుక బట్టీలలో చెరువుల నుండి అక్రమంగా నల్లరేగడి మట్టిని తరలించడంతో మరోసారి వాయు కాలుష్యం ఏర్పడుతుందని మరిపెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ లీడర్లు, గ్రామస్తులు అడ్డుకునే ప్రయత్నం చేశారు.కుమ్మరి సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు అలవాల ఉపేందర్ ప్రజాపతి సంబంధిత ఇరిగేషన్ ఏఈ,డి ఈ, ఈఈ లకు ఫోన్ చేసినా ఫలితం లేదని వాపోయాడు. దీంతో తొర్రూర్ ఆర్డీవోకు ఫోన్ చేయగా ఆయన వెంటనే స్పందించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి మూడు జెసిబిలను, సుమారు 40 ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. వెంటనే జెసిబిల యజమానులకు నోటీసులు అందజేశారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే పక్కనే ఇటుక బట్టీలు ఉండటంతో వాహనదారులకు కాలుష్యంతో అనేక రోగాలు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా ద్విచక్ర వాహనదారులు కు ఇటుక బట్టీల నుంచి వెలువడే పొగ,దూళితోపాటు అనేక విషపదార్థాలు కళ్ళల్లోకి వెళ్లి ప్రమాదాలు కూడా సంభవించాయన్నారు. అంతేకాకుండా చెరువులలో సుమారు 8 నుంచి 10 ఫీట్ల లోతు వరకు మట్టిని తవ్వడంతో లోతైన ప్రదేశంగా మారుతుంది.చెరువులలో చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్యకారులకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.నల్లా రేగడి మట్టితో మండలంలో ఉన్న అనేకమంది కుమ్మరులు కూడా ఉపాధి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద మొత్తంలో జరిగిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరించడం కోచనీయం..ఏది ఏమైనా ఎప్పటికీ చెరువులలో నల్ల రేగడి మట్టిని తరలింపును ఆపాలని అధికారులను వేడుకుంటున్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎస్.కె తాజుద్దీన్,ఎస్.కె అజీజ్, ఎండి అప్సర్ ఫాష,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బాసిపొంగు రవికాంత్,దేవరశెట్టి లక్ష్మీనారాయణ, అలవాల యుగేందర్,పర్వతం చంద్రశేఖర్,బంక ప్రమోద్,రవి,లింగమూర్తి, ఎల్లయ్య,బొందయ్య,రమేష్, ఉపేందర్,తదితరులు ఉన్నారు.



## విజయవంతంగా ఉచిత ఆరోగ్య శిబిరం

**చింతపల్లి, మే 1 (నినాదం న్యూస్ )** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా వైద్యురాలు ఇందిర మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా బాబా ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరంలో అనేకమంది ఆయుర్వేద మందులు వాడుతూ దీర్ఘకాలిక రోగాల నుంచి ఉపశమనం పొందారని తెలిపారు. ఆయుర్వేద వైద్యం దీర్ఘకాలిక రోగాలను దూరం చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు కుంభం పుల్లారెడ్డి, ఆశా వర్కర్లు బాలమణి, అలివేలు, గిరిజ, అటెండర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల సహకారంతోనే మొదటి స్థానం

- పన్నుల వసూళ్లలో సిబ్బంది కృషి అభినందనీయం
- రాష్ట్రంలోనే జమ్మికుంట మున్సిపాలిటీ మొదటి స్థానం
- మీడియా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్




**జమ్మికుంట, మే 1(నినాదం న్యూస్) :** రాష్ట్రంలోనే జమ్మికుంట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో అగ్రగామిగా నిలిచి చరిత్ర సృష్టించిందని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, 2024, 2025 సంవత్సరానికి గాను పన్నుల వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలోనే మొదటి స్థానం సంపాదించిందని అన్నారు. సుమారు మూడు కోట్ల 16 లక్షల రూపాయల పన్నులు మున్సిపల్ సిబ్బంది వసూలు చేశారని ఈ ఘనత పట్టణ ప్రజలకే చెందుతుందని కమిషనర్ తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ ప్రజల సహకారం మరువలేనిదని అందుకు సహకరించిన మాజీ ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు రైస్ బిల్లుల యజమానుల తోపాటు గృహస్తులు అందరు కూడా మేము ఇచ్చిన పిలుపుకు స్పందించి జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపాలనే మా సంకల్పానికి వారు చేయూతనిచ్చి సకాలంలో పన్నులు చెల్లించి మాకు అండగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. చాలామంది పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా మాకు ఫోన్ చేసి మేము మా ఇంటి పన్ను కడతాము నల్ల పన్ను కడతాము అని ఫోన్ చేసి మాకు సహకరించడం మరచిపోలేని ఘటనలు అని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే జమ్మికుంట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలవడంతో సిడిఎంఏ స్పందించి మూడు కోట్ల రూపాయల ఇన్సెంటివ్ ను జమ్మికుంట మున్సిపాలిటీకి అందించ నున్నారని కమిషనర్ తెలిపారు. మున్సిపాలిటీకి మూడు కోట్ల రూపాయల ఇన్సెంటివ్ రావడానికి ప్రజల సహకారమే కారణమని దానికి కృషిచేసిన మా సిబ్బందిని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని కమిషనర్ తెలిపారు. ఐదు శాతం రిబేట్ తో ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మాకు సహకరించడం సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో మా సిబ్బంది పని చేస్తారని దానికి పట్టణ ప్రజలు సహకారం అందించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కమిషనర్ ఆఫ్ డెవలప్మెంట్ మున్సిపల్ అథారిటీ అందించే మూడు కోట్ల రూపాయల ఇన్సెంటివ్తో పట్టణంలోని పలు చౌరస్తాలను సుందరీ కరణ చేస్తామని దానితోపాటు పలు పార్కులను అభివృద్ధి చేస్తామని ప్రజల సౌకర్యార్థం హౌసింగ్ బోర్డ్ కాలనీలో యోగా షెడ్డు నిర్మిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో సత్తాచాటిన వికాస్ స్కూల్ విద్యార్థులు

- తేజస్ బెహరా 565మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది
- వికాస్ హై స్కూల్ చైర్మన్ రాచమల్ల శారద శ్రీనివాస్




**కరీంనగర్, మే 1(నినాదం న్యూస్):** పదవ తరగతి ఫలితాలలో వికాస్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించారు. తేజస్ బెహారా 565, డి. రుచితబి532, ఆర్. సంజన -530, డి సాయి వరుణ్-529, కె .వీరబి528, కే. ధృతికబి525, బి. అశ్వితబి524,ఇ. వాసవిబి521,యన్. నితీశ-520, జె. రశ్మిత-520, ప్రదీప్-510, కె. రమ్య-508, డి. హర్షవర్ధన్-500. 13 మందికి పైగా500 మార్కులు సాధించడమే కాకుండా, 100% ఉత్తీర్ణత సాధించినట్లు వికాస్ హై స్కూల్ చైర్మన్ రాచమల్ల శారద శ్రీనివాస్ తెలిపారు. ఒక్కొక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, ఒక పటిష్టమైన ప్రణాళికతో నిరంతరం వివిధ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నధం చేయడం మూలంగానే ఈ అద్భుత ఫలితాలను సాధించడం సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ , ప్రిన్సిపల్ శారద శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌గా సిహెచ్ రాజు బాధ్యతల స్వీకరణ



**జమ్మికుంట, మే 1 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండల తాసిల్దార్‌గా పనిచేసిన రమేష్ బాబు సాధారణ బదిలీలో భాగంగా శంకర పట్నం కు బదిలీ కాగా కరీంనగర్ రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాజు జమ్మికుంటకు బదిలీ అయ్యారు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో రాజు బాధ్యతలు స్వీకరించగా సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు తమ సమస్యలు ఉన్నట్లయితే నేరుగా కార్యాలయానికి వచ్చి తమను కలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానని పేర్కొన్నారు.

## అవాకులు చెవాకులు పేలుతున్న పురుమల్ల శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలి

**కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి**



**కరీంనగర్ మే 1(నినాదం న్యూస్):** తెలంగాణ లెజెండ్ పొన్నం ప్రభాకర్ పై అవాకులు చెవాకులు పేలుతున్న కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాసును కాంగ్రెస్ పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి సభ్యులు పార్టీ అధిష్టానాన్ని కోరారు గురువారం నాడిక్కడ కరీంనగర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పారాచుట్ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీలోకి ప్రవేశించిన పురుమల్ల శ్రీనివాస్ పార్లమెంటరీ ఎలక్షన్లో కరీంనగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వేయించారో లెక్క తేల్చాలని అలాగే ఎమ్మెల్సీ ఓట్లలో కూడా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పట్టభద్రుల ఓట్లు ఎన్ని వేయించారో లెక్క తేల్చాలని డిమాండ్ చేశారు . ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికలలో మీ నియోజకవర్గంలో మీరు ఓట్లు వేయించడంలో విఫలమైంది నిజం కాదా అలాగే మంత్రి నియోజకవర్గంలో ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లీడ్ వచ్చింది నిజం కాదా అని వారు ప్రశ్నించారు అలాగే పురుమల్ల శ్రీనివాస్ కు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే వారం పది రోజుల వరకు ప్రచారానికి రాక కరీంనగర్లో ఉన్న 60 డివిజన్లలో 10 డివిజన్లు కూడా ప్రచారం చేయక టిఆర్ఎస్ అభ్యర్థులకు లొంగిపోయాడని విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రభుత్వం పనులు అప్పగిస్తే ఎవరెవరికి పనులు కేటాయించారో శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు తాను తప్పులు చేస్తూ నిజాయితీగా మెదులుతున్న మంత్రిపై అవా కలు చెవాకులు పేలుతూ నిరాధారణమైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నాడని అటువంటి వ్యక్తిని పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నట్లు కరీంనగర్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి సభ్యులు ఈ సందర్భంగా వెల్లడించారు. వ్యక్తిగత దూషణలకు బదులుగా మా పనితీరు చర్యల ద్వారానే సమాధానం ఇస్తామని అన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో సభ్యులు మడుపు మోహన్, ముక్క భాస్కర్, బొమ్మరాతి సాయికృష్ణ, ముద్దసాని క్రాంతి, రేగొండ సందీప్, నాగుల సతీష్, లక్ష్మణ్ రాజు, ఏ విద్యాసాగర్, మంగి రవీం దర్, మార్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో భారీ అవకతవకలు

- డబ్బులు తీసుకొని ఇండ్లను కేటాయించారు..?
- టిఆర్ఎస్ నేత సాజిద్ ఆలీ ఆరోపణ...



**జమ్మికుంట, మే 1 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ల్లో భారీగా అవక తవకలు జరిగాయని గ్రామాలలో నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. రెండు రోజుల క్రితం ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు పారదర్శకంగా జరగలేదని మహిళలు రోడ్డుపై వ్యక్తం చేసిన ఘటన మరువకముందే జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కాంగ్రెస్ పార్టీ అనుకూల వర్గానికే ఇండ్లను కేటాయించారని గ్రామంలో విమ ర్శలు వెళ్ళు వేత్తుతున్నాయని టీఆర్ఎస్ నాయకులు సాజిద్ అలీ ఆరోపించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామంలో డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లను వారికి అనుకూలంగా ఉన్నవారికి కేటాయించినట్లు గ్రామంలో నిరసనలు వ్యక్తం పోతున్నాయని గతంలో ఇల్లు ఉన్నవారికి కాంగ్రెస్ పార్టీ నాయకుల బంధువులకు కేటాయించినారని కాంగ్రెస్ నేతలు ఇచ్చిన లిస్టు ని ఎంపీడీవో ఫైనల్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. వెంటనే అధికారుల స్పందించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ఎంపికను పారదర్శకంగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మేడే దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**టిడిపి శ్రేణులకు పిలుపు వంచ శ్రీనివాస్ రెడ్డి పిలుపు**



**కరీంనగర్, మే 1(నినాదం న్యూస్):** తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో మే 1న తెలుగు దేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయుటకు తెలుగుదేశం పార్టీ శ్రేణులందరిని ఆహ్వానించడమైనది. కావున అందుబాటులో ఉన్న రాష్ట్ర పార్టీ మాజీ నాయకులు, నియోజకవర్గ మాజీ ఇన్చార్జులు, పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ సభ్యులు, కార్మిక విభాగం నాయకులు, వివిధ అనుబంధ సంఘాల రాష్ట్ర, పార్లమెంట్ మాజీ నాయకులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఇతర కమిటీ నాయకులు, కార్యకర్తలు మే 1న తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించే కార్మిక దినోత్సవ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయగలరని కోరారు.

## చలివేంద్రంలో రంజన్లను ఎత్తుకుపోయిన దొంగలు



**జమ్మికుంట, మే 1 (నినాదం న్యూస్):** వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఉన్న రంజన్ లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటన కమలాపూర్ మండల కేంద్ర పరిధిలోని కానిపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. కమలాపూర్ మండల కేంద్రం పరిధిలోని కానిపర్తి గ్రామంలో స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలోని రంజన్లు దొంగిలించిన వైనం వెలుగులోకి వచ్చింది. వేసవిలో ఎండాకాలం ఎక్కువ కావడంతో బాటసారుల దాహార్తి తీర్చడం కోసం గ్రామం లోని బస్టాండ్ వద్ద స్నేహ సేవా ఫౌండేషన్ వారు ఏర్పాటు చేశారు.గ్రామస్తుల కథనం ప్రకారం కేవలం స్నేహ సేవా ఫౌండేషన్ పై ఉన్న ఈర్ష ద్వేషాలతో నచ్చని గ్రామస్తులే ఇలా చేసి ఉంటారని అనుకుంటున్నారు. గత 12 సంవత్సరాలుగా మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలకు సేవ చేయాలన్న సదుద్దేశంతో గ్రామ ప్రజల సహకారంతో స్నేహ సేవా ఫౌండేషన్ సంస్థను స్థాపించి అహర్నిశలు పేద ప్రజల భాగు కోసం తనకు ఉన్నంతలో సేవ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. తన కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి ప్రజా శ్రేయస్సు తన శ్రేయస్సుగా భావించి స్నేహ సేవా ఫౌండేషన్ లో గ్రామ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ తన అనుకున్న లక్ష్యానికి చేరాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నాడు. ప్రజలకు సేవ చేయాలన్న మంచి ఉద్దేశాన్ని విస్మరిస్తూ దొంగలకు సపోర్ట్ చేస్తున్న వారిని ఏమనాలో అర్థం కావట్లేదని ప్రజలు వాపోతున్నారు. మన కోసం ఆలోచించే వ్యక్తి మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న పనులను జీర్ణించుకోలేక కొందరు ఇలాంటి తప్పుడు పనులు చేస్తున్నారని మాటలు ప్రజల నుండి వినబడుతున్నాయి. తరాలు మారుతున్న గ్రామంలో మంచి పనుల కోసం ఐక్యత కనుమరుగవడం జీర్ణించుకోలేకపోతున్నాము అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరు మంచి కార్యము ప్రజల కోసం తలపెట్టిన తమలో ఉన్న స్వార్థాన్ని పక్కన పెట్టి ప్రజా శ్రేయస్సు కోసం ముందడుగు వేసే లక్షణాలు మన గ్రామ ప్రజల్లో లేకపోవడం సోషనీయమని విద్యావంతులు, మేధావులు ,విచారణ వ్యక్తం చేస్తున్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజల్లో ఐక్యత అవసరమని రాజకీయాలు స్వార్థాలు పక్కనపెట్టి రేపటి తరం భవిష్యత్తు కోసంఅందరూ కలిసికట్టుగా ప్రయాణం చేస్తే వారికి మంచి భవిష్యత్తుకు మార్గదర్శ కుళం అవుతామని గ్రామపెద్దలు ,రిటైర్డ్ ఉద్యోగులు,స్నేహ సేవా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అంటున్నారు . ఏది ఏమైనా మన ఊరిలో ఇలాంటి సంఘటన జరగడం హేయమైన చర్య అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## మహిళా కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన

**సుడా చైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, మే 1(నినాదం న్యూస్):** నగరంలోని ముప్పై అయిదవ డివిజన్ శ్రీనగర్ కాలనీలో మహిళా సమాఖ్య భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక మాజీ కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, మహిళా సమాఖ్య సభ్యుల కోరిక మేరకు సుడా నిధులు పది లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, నేతికుంట యాదయ్య,సరిల్ల ప్రసాద్,పిట్టల శ్రీనివాస్,డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ సతీష్, మహిళా సమైఖ్య సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఆర్పి విజయ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



**వెల్గటూర్,మే 01(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా శాఖ నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం లో భాగంగా గురువారం వెల్లటూరు మండల కేంద్రంలో వాలీబాల్ క్రీడలో అండర్ 14 విభాగంలో ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభమైంది. వెల్గటూర్ మాజీ సర్పంచ్ మేరుగు మురళి,స్థానిక నాయకులు గుండాటీ సందీప్ రెడ్డి, బందెల ఉదయ్, మెరుగు నరేష్ గంధ్ర శ్రీకాంత్ రావు లు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కోచ్ కాంపెల్లి సతీష్ మాట్లాడుతూ.. ఈ శిబిరాన్ని 14 లోపు ఉన్న ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇట్టి కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఆటలతో శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసంతో ఇతర వ్యసనాలకు దారి తీయకుండా క్రమశిక్షణలో మెరుగులు దిద్దుకోవడానికి తోడ్పడుతుందని అన్నారు.కార్యక్రమంలో సీనియర్ వాలిబాల్ క్రీడాకారులు మూగల సంతోష్, ఆకుల సుమన్, మేకల వికాస్, నక్క సురేష్,సాయి పటేల్, క్రీడాకారులు, ఆశా వర్కర్లు విజయ, శారద తదితరులు పాల్గొన్నారు.

## జన గణనలో కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

**బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**




**కరీంనగర్, మే 1(నినాదం న్యూస్):** దేశవ్యాప్తంగా కుల గణన పై కేంద్ర ప్రభుత్వం రాబోయే జనాభా లెక్కలతో పాటు కుల గణన నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయం. గురువారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన, బీసీ సంఘం నాయకులు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ,కుల గణనలో జన గణన చేపడతామని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. బ్రిటిష్ కాలంలో 1931లో చివరిసారిగా కుల గణన జరిగిందని ఆ తర్వాత నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్ల పాలనలో ఏ ఒక్కనాడు కూడా కుల గణన చేయలేదు అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గత 30 సంవత్సరాలుగా 160 సార్లు ఢిల్లీలో ధర్నాలు, సభలు, వందలసార్లు హైదరాబాదులో ఉద్యమాలు, సభలు పెట్టి కుల గణన చేపట్టాలని ఉద్యమాలు చేశారు. ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితమే ఈరోజు దేశవ్యాప్తంగా కుల గణనలో జన గణన కు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం యావత్ ఓబీసీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కుల గణన చేపట్టడం వల్ల దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాలలో న్యాయం జరుగుతుందని వారి వాటా వారికి తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 94 సంవత్సరాల తర్వాత బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ కుల గణన చేపడతామని ప్రకటించడం పట్ల బీసీ సంఘాలు, కుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి మహిళా సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు గున్నాల గన్నాంబ, యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, మండల అధ్యక్షులు బెల్లం నరేందర్, కార్యదర్శి మహేష్ ,బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్, మే 1(నినాదం న్యూస్):** బిఆర్టియు, బిఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో నగరంలో పలుచోట్ల నిర్వహించిన మేడే వేడుకల్లో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పాల్గొని జెండాలను ఆవిష్కరించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు గంగుల కమలాకర్ శుభాకాంక్షలు తెలిపారు. మొదటగా మున్సిపల్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తా వద్ద గల బిఆర్టియు యూనియన్, ఆటో డ్రైవర్ యూనియన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో పాల్గొన్నారు. తదనంతరం సుభాష్ నగర్ లో గల భవన నిర్మాణ కార్మిక సంఘం, వ్యవసాయ మార్కెట్లో గల హమాలీ సంఘం ఆధ్వర్యంలో, అంబేద్కర్ నగర్లోని ఐఎఫ్టియు కార్పెంటర్స్ యూనియన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో పాల్గొని. జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ, మీ అందరి ఆశీర్వాదంతో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, కార్మికుల సమస్యలను కృషి చేసేందుకు ఎల్లప్పుడు పోరాటం చేస్తానన్నారు. కేసీఆర్ సీఎంగా కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని ఈ సందర్భంగా గంగుల గుర్తు చేశారు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి కార్మికులను మోసం చేసిందని ఫైర్ అయ్యారు. సంవత్సరన్నర కాలంగా కరీంనగర్ అభివృద్ధికి నోచుకో లేదన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై మున్సిపల్ కార్మికులతో కలిసి త్వరలోనే జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇయ్యనున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ , మాజీ కార్పొరేటర్లు మేచినేని అశోక్ రావు, కుర్ర తిరుపతి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దావ రాజమల్లు, పట్టణ అధ్యక్షులు సంపత్, మున్సిపల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పొన్నం లింగయ్య, ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షులు రాజేందర్, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు బొంకురి రాములు, అమరి సంఘం అధ్యక్షులు రమేష్, నాయకులు సంపత్ మల్లేశం కార్మిక సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాలధారణతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

**పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ పూజారి ప్రసాదాచార్యులు..**

**హనుమాన్ మాల స్వీకరిస్తున్న భక్తులు**



**జమ్మికుంట,మే 1 (నినాదం న్యూస్):** హనుమాన్ మాల ధరించడం వల్ల మానసిక ప్రశాంతత పాటు క్రమశిక్షణ అలవాటు అవుతుందని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రధాన పూజారి సముద్రాల ప్రసాదాచార్యులు అన్నారు. గురువారం మారుతి నగర్‌లో గల పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో సుమారు వంద మంది భక్తులు ఆంజనేయ స్వామి మాల స్వీకరించారు. సందర్భంగా అర్చకులు ప్రసాదాచార్యులు మాట్లాడుతూ, మండలం, అర్ధమండలం హనుమాన్ దీక్ష తీసుకొని భక్తిశ్రద్ధలతో ఆ భగవంతుడిని పూజిస్తే సకల శుభాలు జరుగుతాయని మాల ధరించడం వల్ల క్రమశిక్షణ అలవాటు అవుతుందని చెడు అలవాట్లకు దూరంగా ఉండటం వల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటారని అన్నారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని భక్తులు వీలైనం తవరకు ఎండలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటి కప్పుడు మంచి నీటిని ఎక్కువగా తీసుకోవాలని వీలైతే కొబ్బరినీళ్లు తాగవచ్చునని పండ్లు తినవచ్చునని భక్తులకు సూచించారు. ఉదయం సాయంత్రం స్నానం ఆచరించి స్వామివారి సన్నిధిలో భక్తులు ప్రత్యేక పూజలు భజనలు చేసుకుంటూ మాల విరమణ వరకు ఇలాగే కొనసాగాలని తెలిపారు.

## పురమళ్ళ శీనును పార్టీ నుంచి బహిష్కరించాలి

**మంత్రి పొన్నంపై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు**

**డిసిసి బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**



**కరీంనగర్, మే 1(నినాదం న్యూస్)** గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా అహర్నిశలు కృషి చేస్తూ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కాపాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ పై కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి పురమాల శ్రీనివాస్ తప్పుడు ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని బలహీనపరుస్తున్నాడు గతంలో కూడా పొన్నంపై పరోక్షంగా విమర్శలు చేసి అదేవిధంగా మొన్న ఏఐసిసి ఇన్చార్జ్ పి విశ్వనాథన్ సమక్షంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఇష్టాను రీతిలో పొన్నంపై ఆరోపణలు చేసి సమావేశాన్ని గందరగోలానికి దారి తీసే విధంగా ప్రవర్తించిన పురముల శీను పై తక్షణమే పార్టీ వేటి వేయాలని డిమాండ్ చేశారు..మాలాంటి నిజమైన కార్యకర్తలు ఏ రోజు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా గాని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి వ్యతిరేకంగా గానీ ఏ రోజు కూడా ఎదురు వెళ్లలేదు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నామినేటెడ్ పదవుల విషయంలో ఒకవైపు ఇంకా కసరత్తు చేస్తున్నప్పటికీ ఏదో మునిగిపోయిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గందరగోళానికి గురిచేసుతున్న ఇలాంటి వారి వల్ల నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నష్టం జరుగుతుందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.. వార్తల్లో నిలవడమే ధ్యేయంగా మాట్లాడుతున్న పురమాల్ల ఇప్పటికైనా పునరాలోచించు కోవాలని హితువు పలికారు. ఈ సమావేశంలో నాయకులు మల్యాల సుజిత్ కుమార్, పురం రాజేశం,లింగంపల్లి బాబు, రామిడి రాజిరెడ్డి,పొన్నం శ్రీనివాస్ గౌడ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,నాగుల సతీష్, ముక్క భాస్కర్,కుంభాల రాజ్ కుమార్, మార్గరాజు, యాగండ్ల అనిల్ కుమార్ గౌడ్, ఆడెపు సాగర్,అనరాసు కుమార్, లక్ష్మణ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

### షుగర్ ఉన్నవారు నెయ్యి తింటే
## ఏమౌతుందో తెలుసా..?



నెయ్యి అనగానే చాలా మందికి నోరూరుతుంది. తెల్లబియ్యం అన్నం మీద నెయ్యి వేస్తే వచ్చే రుచి అమోఘం. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు నెయ్యిని ఇష్టంగా తీసుకుంటారు. అయితే మధుమేహం ఉన్నవాళ్లు నెయ్యిని తీసుకోవచ్చా లేదా అన్న సందేహం చాలా మందిలో ఉంటుంది. నెయ్యి మధుమేహం ఉన్నవాళ్లకు సరిపోయే ఆహారమా అన్నది స్పష్టత లేని విషయం. ఎందుకంటే నెయ్యి వంద శాతం కొవ్వుతో తయారవుతుంది. కొవ్వు అంటేనే మనకు తక్కువ రుచి ఉండే ఆహారంగా భావిస్తారు. కానీ కొవ్వులోనూ మంచి కొవ్వు, చెడు కొవ్వు అనే తేడా ఉంటుంది.



నెయ్యిలో బ్యూటిరిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మంచి కొవ్వు పదార్థం. అలాగే నెయ్యిలో విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె కూడా ఉంటాయి. ఇవి శరీరానికి తక్కువ పరిమాణంలో అవసరం. ఈ పోషకాలు శరీరాన్ని బలంగా ఉంచడంలో సహాయపడతాయి.

నెయ్యిలో ఉండే బ్యూటిరిక్ యాసిడ్ వల్ల ఇన్సులిన్ సున్నితత మెరుగవుతుంది. అంటే.. శరీరంలో ఇన్సులిన్ హార్మోన్ సరిగ్గా పనిచేసేలా సహాయపడుతుంది. ఇది మధుమేహం నియంత్రణకు అవసరం. ఇలా చూస్తే మధుమేహం ఉన్నవాళ్లు కొంతమేర నెయ్యిని మితంగా తీసుకోవచ్చు.

నెయ్యి రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనే సూచికను తగ్గించడంలో కూడా ఉపయోగపడుతుంది. అంటే మనం తినే ఆహారం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరగకుండా ఇది సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా తీసుకుంటే మంచిది కాదు. కానీ రోజూ మితంగా తీసుకుంటే శరీరానికి హాని కలగదు. ఉదయం అన్నం లేదా చపాతీలో తక్కువ మోతాదులో నెయ్యి వాడటం మంచిదే.

గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నవాళ్లు, అధిక కొలెస్ట్రాల్ ఉన్నవాళ్లు నెయ్యిని తీసుకోవడంలో జాగ్రత్త పడాలి. వీరికి నెయ్యిలో ఉన్న కొవ్వు శరీరంలో బరువు పెరిగేలా చేయొచ్చు. ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వైద్యుల సలహాతో మాత్రమే నెయ్యి తీసుకోవాలి. మధుమేహం ఉన్నవారు నెయ్యిని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. కానీ మోతాదు తగ్గించాలి. తక్కువ పరిమాణంలో తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఆరోగ్యంగా ఉండాలంటే తగిన మోతాదులో ఆహారాన్ని తీసుకోవడమే ముఖ్యమైన విషయం.

### ఉప్పు ఎక్కువగా తింటే
## మీ ప్రాణానికే ప్రమాదం..
### ఎందుకో తెలుసా..?



ప్రతిరోజూ తినే ఆహారంలో ఉప్పు అవసరం. కానీ దాన్ని అధికంగా తీసుకుంటే శరీరానికి హాని కలుగుతుంది. కొంతమంది పదార్థాల రుచి కోసం ఎక్కువ ఉప్పు వాడతారు. ఇది ఆరోగ్యానికి పెద్ద ముప్పుగా మారుతుంది. ఉప్పు ఎక్కువ తినడం వల్ల బీపీ పెరుగుతుంది అనే విషయం చాలా మందికి తెలుసు. ఇది ప్రారంభ సమస్య మాత్రమే.. దీని వల్ల గుండెకు బాగా ఒత్తిడి పెరుగుతుంది. శరీరంలో రక్తప్రసరణ క్రమం తప్పుతుంది.

బీపీ పెరిగినప్పుడు గుండెపై ఒత్తిడి అధికంగా ఉంటుంది. దీని వల్ల గుండె నెమ్మదిగా బలహీనపడుతుంది. కొంతమందికి గుండె జబ్బులు రావచ్చు. గుండె పేస్ సరిగా పనిచేయకపోవచ్చు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే దీని వల్ల స్ట్రోక్ ప్రమాదం కూడా ఉంటుంది.

ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే కిడ్నీలపై ప్రభావం పడుతుంది. ఎందుకంటే కిడ్నీలు ఫిల్టర్ చేసే పని ఎక్కువ అవుతుంది. దీని వల్ల కిడ్నీ వేగంగా అలసిపోతుంది. చివరికి కిడ్నీ పనితీరు తగ్గిపోతుంది. దీని ప్రభావం తీవ్రమవుతుంది. శరీరంలో ఉప్పు స్థాయి అదుపులో లేకపోతే మెదడుపై ప్రభావం పడుతుంది. మెదడు క్రమంగా మందగిస్తుంది. ఆలోచన శక్తి తగ్గిపోతుంది. నిద్రలేమి సమస్య వస్తుంది. అలసట కూడా అధికమవుతుంది. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల ఎముకలు బలహీనపడతాయి. శరీరంలో కాల్షియం తక్కువవుతుంది. దీని కారణంగా బోలు ఎముకల వ్యాధి వచ్చే అవకాశం ఉంది. ఎముకలు సులభంగా విరిగే ప్రమాదం కూడా ఉంటుంది. శరీరంలో ఉప్పు మోతాదు ఎక్కువగా ఉండటం వల్ల కడుపు ఉబ్బినట్లు అనిపిస్తుంది. ఆహారం పేగులలో సరిగ్గా జీర్ణం కాకపోవచ్చు. ఇది గ్యాస్ సమస్యకు దారి తీస్తుంది.

ఉప్పు శరీరంలో నీటిని నిలుపుతుంది. దీంతో చేతులు, కాళ్లు, ముఖం వాపుతో బాధపడతాయి. ఇది రోజురోజుకూ పెరిగితే సౌకర్యంగా ఉండదు. పని చేయడంలో కూడా ఇబ్బంది కలుగుతుంది. ఇప్పటికే నీరు తక్కువ తాగే వాళ్లకు ఉప్పు ఎక్కువ తినడం వల్ల శరీరం ఇంకాస్త నీటిని కోల్పోతుంది. ఈ పరిస్థితిని డీహైడ్రేషన్ అంటారు. దీనివల్ల నోటిలో పొడిబారడం, చర్మం పొడిబారడం మొదలవుతాయి. దీనికి తగిన నీరు తీసుకోవడం తప్పనిసరి. ఉప్పు తీసుకోవడాన్ని నియంత్రించాలి. రోజుకు అవసరమైనంత మాత్రమే వాడాలి. బయట దొరికే అధిక ఉప్పు ఉన్న స్నాక్స్, ప్యాకెట్ల ఫుడ్ తగ్గించాలి. ఇంట్లో తాజా పదార్థాలతో తక్కువ ఉప్పుతో వండిన ఆహారం తీసుకోవాలి. బీపీ ఉన్నవాళ్లు ఉప్పు పూర్తిగా తగ్గించాలి. ఈ చిన్న అలవాట్లు జీవితంలో పెద్ద మార్పులు తీసుకురాగలవు

# మీ ముఖం మెరిసిపోవాలంటే..!



ప్రతి ఒక్కరికీ ముఖం చక్కగా మెరియాలని ఉంటుంది. అందుకే మార్కెట్‌లో దొరికే ఎన్నో రకాల క్రీములు, లోషన్లు, మాస్కులు ఉపయోగిస్తున్నారు. కానీ బాహ్య సంరక్షణతో పాటు లోపల నుంచి శరీరాన్ని బలంగా ఉంచడం ముఖ్యం. చర్మాన్ని లోపల నుంచి మెరిసేలా చేయాలంటే కొన్ని సహజమైన ఆహారాలు అవసరం. ముఖ్యంగా కొన్ని పండ్లు దీనిలో కీలక పాత్ర పోషిస్తాయి. చర్మం ఆరోగ్యంగా మెరిసేలా కావాలంటే శరీరానికి సరైన పోషకాలు అందాలి. పండ్లు ఇలా పని చేస్తాయి. వీటిలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి. ఇవి చర్మాన్ని గ్లోయింగ్ గా మార్చడంలో సహాయపడతాయి. ఇవి మొటిమలు, మచ్చలు, పొడితనాన్ని తగ్గించడంలో ఉపయోగపడతాయి. ఇప్పుడు అలా ఉపయోగపడే నాలుగు పండ్ల గురించి వివరంగా తెలుసుకుందాం.



### బొప్పాయి

బొప్పాయి చాలా శక్తివంతమైన పండు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని లోపల నుంచి శుభ్రంగా ఉంచుతాయి. చర్మంపై వచ్చే మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. బొప్పాయి తినడం వల్ల చర్మం మెత్తగా మారుతుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### కివీ

కివీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. కొల్లాజెన్ వల్ల చర్మం తేలికగా క్షయించదు. ముఖంపై వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపిస్తాయి. కివీ తినడం వల్ల చర్మం సాఫీగా మారుతుంది.



ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని సురక్షితంగా ఉంచుతాయి. రోజూ ఒక కివీ తినడం వల్ల మంచి మార్పులు కనిపిస్తాయి.

### బెర్రీలు

బ్లూబెర్రీ, రాస్ప్బెర్రీ, బ్లాక్ బెర్రీ లాంటి పండ్లు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి.

బెర్రీలు తినడం వల్ల చర్మంపై వచ్చే దద్దుర్లు, పొడితనం తగ్గుతుంది. శరీరంలోని విష పదార్థాలను తొలగించడంలో ఇవి ఉపయోగపడతాయి. ఫలితంగా ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. వీటిని తినడం వల్ల చర్మానికి సహజ మెరుపు వస్తుంది.

### స్ట్రాబెర్రీ


స్ట్రాబెర్రీలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మానికి కాంతిని ఇస్తుంది. నిస్తేజంగా ఉన్న ముఖాన్ని చైతన్యంగా మారుస్తుంది. స్ట్రాబెర్రీ తినడం వల్ల చర్మం తాజాగా కనిపిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని వయసు బట్టి తగ్గించే లక్షణాల నుంచి కాపాడతాయి. ఇది ముఖానికి సహజ మెరుపును తీసుకొస్తుంది.

ఈ నాలుగు పండ్లు ఆరోగ్యానికి మంచివే కాదు.. చర్మానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. పండ్లు సహజంగా దొరికే వస్తువులు కావడంతో వీటిని ప్రతిరోజూ తినవచ్చు. ఇవి చర్మాన్ని లోపల నుంచి శక్తివంతంగా చేస్తాయి. క్రీములు వాడటానికి ముందు.. ఈ పండ్లను ఆహారంగా తీసుకోవడం మొదలు పెట్టండి. కొన్ని రోజుల్లోనే మీ ముఖంలో సహజమైన మెరుపు కనిపించడం మొదలవుతుంది.

### ప్రపంచంలో అత్యంత
## ధనవంతుడైన నటుడు ఎవరు?

నినాదం మార్కెట్

**ఇటీవల వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ తన ట్విట్టర్ హ్యాండిల్‌లో ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన నటుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో చేర్చిన కళాకారుల మొత్తం సంపద గణాంకాలను కూడా పంచుకున్నారు. ఈ జాబితాలో జెర్రీ సీన్‌ఫెల్డ్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన నటుడు. ఈ అమెరికన్ హాస్యనటుడు, టీవీ స్టార్ దాదాపు ౨1 బిలియన్ (సుమారు రూ. 8,300 కోట్లు) విలువైన ఆస్తులను కలిగి ఉన్నారు. అతను ప్రధానంగా తన హిట్ సిట్‌కామ్ "సీన్‌ఫెల్డ్" ద్వారా అపారమైన ప్రజాదరణ, సంపదను పొందాడు.**



టైలర్ పెర్రీ రెండవ ధనిక నటుడు:

అదే సమయంలో ఈ జాబితాలో రెండవ స్థానం అమెరికన్ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రసిద్ధ హాస్యనటుడు, చిత్రనిర్మాత, స్క్రిప్ట్ రచయిత అయిన టైలర్ పెర్రీ ఇచ్చింది. అతని మొత్తం సంపద కూడా దాదాపు $1 బిలియన్లు. పెర్రీ తన టీవీ కార్యక్రమాలు, లు, స్టూడియో పెట్టుబడుల ద్వారా భారీ లాభాలను ఆర్జించాడు.

ది రాక్ డ్వాయెన్ థర్డ్:

ఈ ఇద్దరు ధనిక సూపర్ స్టార్ల తర్వాత ది రాక్ గా ప్రసిద్ధి చెందిన డ్వేన్ జాన్సన్ పేరు వస్తుంది. ది రాక్ నికర విలువ ($890 మిలియన్లు). దీని తరువాత టామ్ క్రూజ్ పేరు జాబితాలో ఐదవ స్థానంలో ఉంది. టామ్ క్రూజ్ నికర విలువ ($800 మిలియన్లు). ఇప్పుడు మీరు అనుకుంటూ ఉండవచ్చు.

షారుఖ్ ఖాన్ ర్యాంకింగ్:

ఈ జాబితాలో నాల్గవ స్థానంలో భారతదేశం, బాలీవుడ్ నటుడు కింగ్ ఖాన్ అంటే షారుఖ్ ఖాన్ ఉన్నారు. ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన నటులలో షారుఖ్ ఖాన్ పేరు నాల్గవ స్థానంలో ఉంది. అతని సంపద దాదాపు $876.5 మిలియన్లు (సుమారు రూ. 7,300 కోట్లు).

ఈ ధనిక నటుల జాబితాలోని ప్రత్యేకత ఏమిటంటే ఇందులో చేర్చిన ఎనిమిది మంది నటులలో ఆరుగురు అమెరికాకు చెందినవారు మాత్రమే. ఇది కాకుండా, ఒక భారతీయుడు, ఒక చైనా నటుడు ఈ జాబితాలో చోటు సంపాదించారు. అమెరికన్ నటుడు, ఓషన్స్ ఎలెవెన్ నటుడు జార్జ్ క్లూనీ $500 మిలియన్ల నికర విలువతో ఏడవ ధనిక నటుడు. ఇది కాకుండా రాబర్ట్ డి నీరో $500 మిలియన్లతో ఎనిమిదో స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో బ్రాడ్ పిట్ $594.23 మిలియన్ల నికర విలువతో ఆరో స్థానంలో టామ్ హాంక్స్ తొమ్మిదవ స్థానంలో, జాకీ చాన్ పదవ స్థానంలో ఉన్నారు.

### జూన్ 16 నుంచి..
## వేగంగా యూపీఐ లావాదేవీలు



న్యూఢిల్లీ: యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీ లు జూన్ 16 నుంచి వేగవంతం కానున్నా యి. కొన్ని సేవల ప్రతిస్పందన సమయం గణనీయం గా తగ్గనున్నది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) దీని కోసం ఒక విధానాన్ని రూపొందించింది. ఏప్రిల్ 26న దీనికి సంబంధించిన ఉత్తర్వును జారీ చేసింది. వివిధ కేటగిరీల యూపీఐ లావాదేవీల కోసం సవరించిన సమయ పాలనను అందులో ప్రకటించింది. కాగా, డెబిట్, క్రెడిట్ చెల్లింపుల సమయం ఇప్పటి వరకు ఉన్న 30 సెకన్లకు బదులుగా 15 సెకన్లు ఉంటుంది. లావాదేవీల స్థితిని తెలుసుకోవడానికి గతంలో ఉన్న 30 సెకన్ల సమయాన్ని 10 సెకన్లకు సవరించారు. అలాగే లావాదేవీల రివర్సల్ కోసం ఉన్న ప్రతిస్పందన సమయం 30 సెకన్లను తాజాగా 10 సెకన్లకు తగ్గించారు. చిరునామా ధృవీకరణ సమయాన్ని 15 సెకన్ల నుంచి 10 సెకన్లకు కుదించారు. మరోవైపు ఇటీవల యూపీవీ లావాదేవీల్లో సమస్యలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో యూపీఐ వినియోగదారులకు మెరుగైన సేవల కోసం ఈ సవరణలు చేస్తున్నట్లు ఎన్‌పీసీఐ పేర్కొంది. బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు (పీఎస్‌పీ)లు తమ వ్యవస్థలో ఈ మేరకు అవసరమైన మార్పులు చేసుకోవాలని సూచించింది. సవరించిన సమయ ప్రతిస్పందనలకు అనుగుణంగా అన్ని భాగస్వామ్య, వ్యాపార, ఇతర పక్షాలు చర్యలు చేపట్టాలని పేర్కొంది.

## కేవలం రూ.10 వేలు ఉంటే చాలు..!



ఇండియన్ ఆయిల్, సన్ మొబిలిటీ కలిసి ఇండో ఫాస్ట్ ఎనర్జీ అనే సంస్థను ఏర్పాటు చేశాయి. ఈ సంస్థ ద్వారా ఏఆర్ఏఐ సర్టిఫైడ్ ఎలక్ట్రిక్ స్కూటర్ కిట్లను అందిస్తున్నారు. ఈ కిట్ ఖరీదు కేవలం రూ.పది వేలు మాత్రమే. వీటిని హెూండా యాక్టివా, ఏవియేటర్, డియో, క్లిక్, సుజుకీ యాక్సెస్, స్విస్, టీవీఎస్ జూపీటర్, వీగో, యమహా ఫాసినో తదితర స్కూటర్లకు ఈజీగా అమర్చుకోవచ్చు. వాటిలోని పెట్రోల్ ఇంజిన్, ఇతర భాగాలను తొలగించి, వాటి స్థానంలో ఎలక్ట్రిక్ కిట్ ను ఏర్పాటు చేసుకోవచ్చు.

ప్రస్తుతం ఎలక్ట్రిక్ స్కూటర్ల ధర సుమారు రూ.లక్ష పైబడి ఉంది. వాటిని కొనడానికి అంత సొమ్ము పెట్టడంతో పాటు ఇప్పటికే వాడుతున్న పెట్రోలు వాహనాన్ని తక్కువ ధరకు విక్రయించాలి. ఇలా చేయడం వల్ల సామాన్యులకు తీవ్ర నష్టం కలుగుతుంది. ఈ సమస్యకు కేవలం రూ.పది వేలతో పరిష్కారం లభిస్తుంది. ఏఆర్ఏఐ కిట్ ను కొనుగోలు చేసి, పాత స్కూటర్ కు బిగించుకుంటే చాలు. పెట్రోలు ఖర్చు బాధ లేకుండా, విద్యుత్ ను ఉపయోగించి చక్కగా నడుపుకోవచ్చు.

కిట్ లోని స్వాపబుల్ బ్యాటరీని బెంగళూరులోని 900 బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్లలో మార్చుకోవచ్చు. వాహనం రిజిస్ట్రేషన్ ను పెట్రోలు నుంచి ఎలక్ట్రిక్ వాహనంగా మార్చుకోవచ్చు. బీమా విషయంలో కూడా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. యాక్టివాతో పాటు 11 రకాల పెట్రోలు స్కూటర్లకు కిట్లను చాలామంది మార్చుకుంటు న్నారు. పెరుగుతున్న పెట్రోలు ధరల నుంచి తప్పించుకోవడానికి చాలామంది ఎలక్ట్రిక్ స్కూటర్లవైపు మొగ్గు చూపుతున్నారు. వాటిని కొనుగోలు చేసేందుకు రూ.లక్షలు ఖర్చు చేయడం కన్నా, రూ.పది వేలతో ఎలక్ట్రిక్ కిట్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సులభం. తక్కువ ఖర్చుతోనే చాలా సులభంగా పని పూర్తవుతుంది. బెంగళూరులో మొదలైన ఈ ట్రెండ్ దేశంలో క్రమంగా విస్తరిస్తోంది.

### వినియోగదారులకు గుడ్ న్యూస్..
## తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర



ధరల మోతతో ఇబ్బంది పడుతున్న గ్యాస్ వినియోగదారులకు దేశీయ చమురు సంస్థలు ఉపశమనం కలిగించాయి. వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను తగ్గించాయి. 19 కేజీల సిలిండర్‌పై రూ.14.50 తగ్గిస్తున్నట్లు ప్రభుత్వరంగ చమురు కంపెనీలు ప్రకటించాయి. తగ్గిన ధరలు ముంబై, కోల్‌కతా, చెన్నై సహా దేశవ్యాప్తంగా నేటి నుంచి అంటే మే 1వ తేదీ నుంచే అమల్లోకి వస్తాయని వెల్లడించాయి. ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా ఇవాళ కూడా సవరించిన ధరలను ప్రకటించాయి. తాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,747.50కి చేరింది. కోల్‌కతాలో రూ.1,851.50కి, ముంబైలో రూ. 1,699కి, చెన్నైలో రూ. 1906కి చేరింది. అయితే, ఇంట్లో వినియోగించే సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పూ లేదు. మరోవైపు విమాన ఇంధన ధరలనూ చమురు కంపెనీలు తగ్గించాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో లీటరుకు 4.4 శాతం మేర తగ్గించాయి. అంటే రూ.3,954 మేర తగ్గింది. దీంతో కిలోలీటర్ 85,486.80కు దిగొచ్చింది. ఏటీఎఫ్ ధరలు తగ్గడం వరుసగా ఇది రెండోసారి. ఏప్రిల్ 1న కూడా ఏటీఎఫ్ ధరల్ని 6.15 శాతం (రూ.5,870) మేర చమురు కంపెనీలు తగ్గించిన విషయం తెలిసిందే.

## కార్మికదినం.. అంబటి ఆత్మీయ గుణం



గోదావరిఖని, మే 01 (నినాదం న్యూస్): గురువారం నాటి అంత ర్జాతీయ కార్మిక దినం సందర్భంగా ప్రముఖ కాం ట్రాక్టర్ అంబటి సంతోష్ రావు కార్మికులకు ఉచితం గా చీరలు పంచిపెట్టారు. స్థానిక భాస్కర్ రావ్ భవన్ లో ఏఐటియూసీ నాయకు లు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.కార్యక్రమాన్నుద్దేశించి అంబటి మాట్లాడుతూ కార్మికుల శ్రమే అభివృద్ధికి పెట్టుబడని, శ్రమే దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తుందని తెలిపారు. శ్రమనే నమ్ముకొని జీవిస్తున కార్మికులందరికీ మేడే శు భాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ కార్మికులను సన్మానించిన మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్



సుల్తానాబాద్, మే 01 (నినాదం న్యూస్): అంతర్జాతీయ కార్మిక దినోత్స వంను పురస్కరిం చుకొ ని సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని విద్యుత్ కార్మికులు కాంపెల్లి సుధాకర్ లైన్ ఇన్స్పెక్ట ర్, కొంగుల లక్ష్మణ్ లైన్ మెన్ కొలడినేష్ అసిస్టెంట్ లైన్మెన్, ఒడ్నాల రమేష్ ఆన్ మాన్, నాంపల్లి సదా నందంలను ఘనంగా సన్మానించి, బహుమతి అం దజేశారు, ఈ సందర్భంగా విద్యుత్ కార్మికులు ఉం డే ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్ సందర్శించి, అక్కడి రే కుల షెడ్ లోని వేడిని చూసి చెలించివెంటనే సీలిం గ్ ఫ్యాన్ అందజేశారు.అనంతరం మిట్టపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ, ఆక్సిజన్ తర్వాత అతిముఖ్య మైనది విద్యుత్ అని,విద్యుత్ నిరంతరాయసర ఫరాలో పనిచేస్తున్నవారికి మెరుగైన సదుపాయా లు కల్పించాలని,వారు శ్రమదోపిడికి గురికాకుండ చూడాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమం లో ఇరికిల్ల శ్రీనివాస్,సర్వర్ పాషా పాల్గొన్నారు.


## కేంద్ర ప్రభుత్వ నిర్ణయంచారిత్రాత్మకం

### -జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్ గౌడ్



సుల్తానాబాద్, మే 01(నినాదం న్యూస్): ఎన్నో ధర్నాలు, సభలు, సమావేశాలు , ప్రధాన మంత్రి నుంచి కేంద్ర మంత్రులు ముఖ్య మంత్రులపై ఒత్తిడి తెచ్చి అన్ని వర్గాలు కుల గణనతోనే సా మాజిక న్యాయం అని పార్లమెంట్ లోపల బయట గళం విప్పి గర్జించిన ఉద్యమనేత టైగర్ ఆర్ కృష్ణ య్య అని జాతీయ బిసి విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్ గౌడ్ కొనియా డారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేం ద్ర క్యాబినెట్లో జనగణనలో కులగణన చేపట్టాల ని కేంద్ర ప్రభుత్వాన్ని నిర్ణయంనీ స్వాగతిస్తున్నాం అని,కుల గణన ద్వారా విద్యా, ఉద్యోగ,రాజకీ య,సామాజిక , ఆర్థిక పరంగా వారి స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయి,ఎవ్వరి ప్రాతి నిధ్యం ఎంత? అనే లెక్కలు బయటకు వస్తాయన్నారు.తద్వారా సామాజిక న్యాయం సాధ్యంకేంద్ర ప్రభుత్వ నిర్ణ యాన్నిప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వైశ్య సంఘం నాయకులు



మంథని మే 1 (నినాదం న్యూస్): తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో, పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నలమాచూ ప్రభాకర్ ఆధ్వర్యం లో జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ ఎల్లంకి లింగమూర్తి, కోశాధికారి ఎల్లంకి రాజేందర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, మంత్రి శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమురవెల్లి విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, వాసవి మాత దేవాలయం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వచ్చే నెల ఏడో తారీఖు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించారు.

## ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు




మంథని మే 1 (నినాదం న్యూస్): అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా గురువారం మంథని పట్టణంలో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మంథని కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి భవాని ఆధ్వర్యంలో మే డే దినోత్సవ వేడుకలను న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి భవాని మాట్లాడుతూ కార్మికుల హక్కుల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థ పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ జూనియర్ సివిల్ జడ్జీ కీర్తి సింహ, ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి బి. అనురాధ, బార్ అసోషియేషన్ అధ్యక్షులు హరిబాబు, ఉపాధ్యక్షులు రఘోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి, ఎపిపి సందీప్, ఎజీపి బి.ఆంజనేయులు, సహాయ కార్మిక సంక్షేమ అధికారి రవీందర్, న్యాయవాదులు శశి భూషణ్ కాచే, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తాం



మంథని మే 1(నినాదం న్యూస్): మేడే స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అన్నారు. గురువారం మంథనిలో మే డే ను దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. మంథని పుర వీధులనుండి ర్యాలీ నిర్వహించై గాంధీ చౌక్ లో సిఐటియు సీనియర్ నాయకులు చింతల గోవింద్ ఆర్టీసీ డిపో వద్ద ఎస్డబ్ల్యుఎఫ్ అధ్యక్షులు ఆంజనేయులు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సర్కార్ మే డే స్ఫూర్తితో స్వాతంత్ర్య పోరాట పూర్తితో కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య నాయకులు చిప్పకుర్తి చందు సింగారపు గట్టయ్య మల్లేష్ అనిల్ అజయ్ రాజయ్య పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేరు లేదని ఆత్మహత్యాయత్నం





చెన్నూరు, మే 1 (నినాదం న్యూస్): పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అర్హుల పేర్లు కనిపించడం లేదని చాలా చోట్ల నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తమ పేరు రాకపోవడం ఓ వ్యక్తి మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రొయ్యలపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రవీందర్ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తన పేరు రాకపోవడంతో మనస్థాపానికి గురయ్యాడు. బుధవారం రాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి తరలించడం చికిత్స పొందుతునాడు. బాధితుడు మాట్లాడుతూ గ్రామ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఇండ్ల జాబితా నుండి పేరు తొలగించి తనకు అన్యాయం చేశారని ఆరోపంచారు. అర్హులకు కేటాయించకుండా అనర్హులకు కేటాయిస్తున్నారని వాపోయాడు. నాకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని నాకు ఇందిరమ్మ ఇళ్ళు వచ్చేలా చీరలు తీసుకోవాలని పేర్కొన్నారు. లిఅక్రమాలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక. ఎమ్మెల్యే, వివేక్ వెంకటస్వామి ఇందిరమ్మ ఇండ్లలో ఎలాంటి అక్రమాలకు తావులేదని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఉన్న పేర్లను డబుల్ వెరిఫికేషన్ అయిన తర్వాతనే మంజూరు చేయడం జరుగుతుందనీ పేర్కొన్నారు.అర్హులైన వారికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు.కావాలనే కొంత మంది ఇందిరమ్మ ఇండ్ల పైన అసత్య ప్రచారం చేస్తున్నారు..వాటిని నమ్మొద్దని ప్రజలకు సూచించారు.కోటపల్లి మండలంలోని రొయ్యలపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రవీందర్ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు లేదని మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేసుకోవడం బాధాకరం అన్నారు.రవీందర్ ఆత్మహత్యాయత్నం విషయం తెలుసుకున్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి బాధితుడు రవీందర్ తో ఫోన్ లో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్లలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుం దన్నారు. అర్హులైన లబ్ధి దారులకు ఎట్టి పరిస్థితులో అన్యాయం జరగకుండా ఎంపిక ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఆత్మహత్యాయత్నం చేయడం సరికాదు.గందరగోళం సృష్టిస్తా అంటే ఊరుకోమని తెలిపారు.రవీందర్ కు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సూచించారు.చట్టపరంగా న్యాయబద్ధంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు.

## దేశంలో సామాజిక ఐక్యత బలపడేందుకే కులగణన



పెద్దపల్లి, ఏప్రిల్ 01(నినాదం న్యూస్): భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ,బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి,పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్,దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచనల మేరకు గురువారం పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి జెండా కూడలిలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సంధర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుందని, పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్టు ప్రకటించిందన్నారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్ధ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయని,ఇలాంటి వాటితో సమాజంలో సందేహాలు చాలా ఉంటాయని అన్నారు.కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండా లన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుందన్నారు. తొలినుంచే కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకమని,బిజెపి ప్రభుత్వం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుంద తెలిపారు.ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చామని,అదేవిధంగా అందరికీ న్యాయం జరిగేలా కుల గణన ఉంటుందని కేంద్ర సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారు. తెలంగాణ,కర్ణాటకల్లో కులగణన కాంగ్రెస్ జరిపిన కుల అస్తవ్యస్తంగా ఉందని,అది కేవలం వారి రాజకీయంగా స్వార్థం కోసం చేశారని ఆరోపించారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదని, 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని, ఆమేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారని కానీ, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే(ఎస్ఈసీసీ)-2011ను నిర్వహించారు.కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి అని ఆయన ఆరోపించారు.జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. జనగణన రాజ్యాంగం బద్దంగా చేస్తోంది అన్నారు.రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది అన్నారు.ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు.తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని,దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు.దేశ, సమాజ ప్రయోజనాలకు,విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు,తంగేడ రాజేశ్వర్ రావు,పోల్సాని సంపత్ రావు,మేకలశ్రీనివాస్,కావేటి రాజగోపాల్,ఈర్ల శంకర్,వొల్లే తిరుపతి,రాజాం మహంత కృష్ణ, పూరేళ్ల రాజేశం,ఉప్పుకిరన్,ఎర్రోళ్ల శ్రీకాంత్,బొడ్డుపల్లి కుమార్,జాపతి శ్రీనివాస్,గాదాసి సతీష్, ఉమేష్, వేణు,బొడ్డుపల్లి సంపత్,పడాల శ్రీనివాస్,బొడ్డుపల్లి కుమార్,బొడ్డుపల్లి అంజి, పొగుల రాజు,కుక్క అంజి,శివ సాయి,శివయ్య, జె.సంపత్, అజయ్ నాయక్,మహేష్, వంశీ,సురేష్,సతీష్ సాగర్ పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాల రాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్
- మే డే స్ఫూర్తితో మే 20 సమ్మెన జయప్రదం చేయండి




సుల్తానాబాద్, మే 01(నినాదం న్యూస్): కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షు లు భూపాల్ స్పష్టం చేశారు.139వ మే డే పురస్క రించుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలో సిఐ టియు ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నుండి తెలంగా ణ చౌరస్తా, బస్టాండ్ మీదుగా మున్సిపల్ ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించిన అనంతరం బ హిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ, కార్మిక లోకమంతా ఒకటే పోరా డవలసిన సమయం వచ్చిందని, పోరాడితే పోయే ది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదం తో చికాగో వీరులస్ఫూర్తిగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఎర్ర జెండా ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల,సౌకర్యాల, చట్టాల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించి కష్టజీవులకు అండగా ని లిచిందని అన్నారు. చికాగో నగరంలో 8 గంటల పని కోసం పోరాట స్ఫూర్తితో అనేక దేశాల్లో కార్మిక వర్గం ఎర్ర జెండా అండతో తిరుగుబాటు చేసింద ని, భారత దేశంలో కార్మిక వర్గం స్వాతంత్యానికి ముందు, తర్వాత అనేక పోరాటాలు, సమ్మెలు, త్యాగాలు, ఉద్యమాలు నిర్వహించి 29 కార్మిక చట్టాలను సాధించిం దని అన్నారు. 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న దే శవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని,కార్మిక, ఉద్యో గ సంఘాలు సంయుక్తంగా పిలుపు మేరకు, జిల్లా లోని కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాల ని కోరారు.ఈ కార్యక్రమం లో సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్, రైస్మిల్ గుమస్తాల సంఘం అధ్య క్షులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్ లారీ డ్రైవ ర్స్ యూనియన్ అధ్యక్షులు పోగుల తిరుపతి, రై స్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యద ర్శి బ్రహ్మచారి, రైస్ మిల్ ఆపరేటర్ యూనియన్ ఉపాధ్యక్షుడు వీరగోనీ కిరణ్ గౌడ్ రైస్ మిల్ గు మాస్తాలు హరికిషన్ రావు, వేగోళం శంకర్ గౌడ్, భగవాన్ తిరుపతి రెడ్డి, మంజూర్, అంజయ్య, మ హిళ కార్మిక సంఘం అధ్యక్షురాలు గున్నాల అన్న పూర్ణ, స్వరూప, మున్సిపల్ సంఘం అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, రామ్మూర్తి, రాజమౌళి, అసరి మహేష్ ప్రసాద్, మహేందర్, స్వామి, వివిధ సం ఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



పెద్దపల్లి,మే 01(నినాదం న్యూస్): ప్రభుత్వ ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి,ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇటీవల ఫలితాలు సాధించిన మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాల, మైనారిటీ బాలికల గురుకుల కళాశాల 10వ తరగతి,ఇంటర్ విద్యార్థులు కలిసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. మంథని లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించిందని,అత్యుత్తమ మార్కులు సాధించిన ఎం.అజయ్ కుమార్ 573, ఆర్ అభినవ్ 566,ఆర్ కౌశిక్ భార్గవ్ 563,పి.చందు 561,డి.శివ చరణ్ తేజ 558 మార్కులు విద్యార్థులను, ఫలితాలు రావడానికి కష్టపడ్డ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు (మంథని) 96శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు.జె.శ్రీనివాస్ ఎం.పీ.సీ,983 మార్కులు,జే సంతోష్ 963 అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను,ఫలితాలు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంథని లో ఉన్న బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 93 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని,మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్,మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్మా జబీన్, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో ఘనంగా 139వ మే డే దినోత్సవం





చెన్నూర్, మే 1 (నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని చెన్నూర్ కార్మికుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ తగరం మదురాజ్ మాట్లాడుతూ కొన్ని జాతీయ సంఘటనలు ఆ సమాజానికి పర్వదినాలు అవుతాయి. కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారు.ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు. ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిన మార్పు పట్టణంలోనే కార్మికులు జెండా ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో అమాలి సంఘం అధ్యక్షులు పున్నం దుర్గయ్య పోచం ప్రశాంత్ శ్రీధర్ శ్రీనివాస్ కృష్ణ వెంకన్న భాస్కర్ అశోక్ దుర్గాప్రసాద్ మల్లేష్ నాయకులు పాల్గొన్నారు

## అభ్యంతరకర పోస్టులు పెడితే చర్యలు : సీఐ దేవేందర్ రావు



చెన్నూరు మే 01 (నినాదం న్యూస్): చెన్నూర్ సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని చెన్నూరు సిఐ దేవేందర్ హెచ్చరించారు.ఒకరిని కానీ ఒక వర్గాన్ని కానీ కించపరిచే విధంగా లేదా నిందించే విధంగా సోషల్ మీడియా ఫేస్బుక్, వాట్సఅప్ గ్రూపులలో ఎలాంటి పోస్టులు చేయవద్దని చెన్నూరు ప్రజలకు సూచించారు.సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన షేర్ చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎవరైనా అభ్యంతరకర పోస్టులు పెడితే దానికి పూర్తి బాధ్యులు వాట్సప్ గ్రూప్ అడ్మిన్ లో బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలను సోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి వాదంతులను నమ్మవద్దని పట్టణ సీఐ దేవేందర్ రావు కోరారు.

## ఘనంగా మేడే వేడుకలు



మంచిర్యాల ప్రతినిధి మే 1(నినాదం న్యూస్) : జిల్లాలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ 3, 3 ఏ గని ఆవరణలో 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్రీ మోత్కూరి కొమురయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తౌటం మల్లేష్, రాజశేఖర్ రాచర్ల రవీందర్, ఆడెపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు, రంగారెడ్డి

# రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయండి



### రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, మే1 (నినాదం న్యూస్)** పాలమూరు, రంగారెడ్డి రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లాలోని నార్లపూర్, వనపర్తి జిల్లాలోని ఏదుల ఫేజ్ 2 రిజర్వాయర్లను సందర్శించారు. ఏదుల రిజర్వాయర్ వద్ద హెలికాప్టర్ ద్వారా చేరుకోగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మంత్రికి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నా రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బి.సంతోష్, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లతో కలిసి ఏదుల రిజర్వాయర్ ఫేజ్ 2ను పరిశీలిం చారు. అనంతరం ఏదుల టన్నెల్ ను సందర్శించి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ విజయ భాస్కర్ రెడ్డి, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.




## నాటి.. నేటి.. మంత్రి కృషి ఫలితమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి

**మహాదేవపూర్ మే 1, ( నినాదం న్యూస్):** నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పౌరసరఫరాల శాఖ మంత్రి, నేడు తెలంగాణలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రిగా కొనసాగుతున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కృషి ఫలితంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని మహాదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలో అకాల వర్షానికి కల్లాల వద్ద తడిసిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద నుండి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలని ఉద్దేశంతో నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉన్న శ్రీధర్ బాబు రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా ఆలోచన చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని దాంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యం అమ్మి మోసపోకుండా ప్రస్తుత ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కృషి వల్లనే రైతులు వరి ధాన్యంపై గిట్టుబాటు ధరను అందుకుంటున్నారని ఆయన తెలిపారు. తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని



హామీ ఇచ్చారు. మంథని నియోజక వర్గంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో రాజబాబు, కాంగ్రెస్ నాయకుడు బుర్రి శివరాజ్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

**కరీంనగర్, (నినాదం):** కరీంనగర్‌లో గురువారం చాకలి ఎస్సీ సాధాన సమితి సభ్యులు నగునూరి ఎల్లన్న ఆధ్వర్యంలో జరిగిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సాధాన సమితి అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, ఉమేష్ రాచకొండ, రామడుగు లక్ష్మి, పద్మ, హేమ, వెదిరే వెంకటేష్, రాచర్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, మే 1, (నినాదం న్యూస్):** వేసవిలో విద్యతో పాటు కళలు, చిత్ర లేఖనం, పెయింటింగ్ లతో పాటు శారీరక కార్యకలాపాలలో విద్యార్థులకు శిక్షణ అందించేందుకు వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యతో కలిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో వేసవి శిక్షణ శిబిరం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో కళలు, చిత్రలేఖనం, పెయింటింగ్, క్రీడాంశాలలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని, శారీరక, మానసిక ఎదుగుదలకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. శిక్షణ శిబిరాల నిర్వహణ కొరకు జిల్లాలోని 50 పాఠశాలలు సిద్ధంగా ఉన్నాయని, 15 రోజుల పాటు శిబిరాలు నిర్వహించాలని, ఒక్కొక్క శిబిరానికి 50 వేల రూపాయల నిధులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి శిబిరంలో 100 మంది విద్యార్థులకు శిక్షణ అందించాలని, ఉపాధ్యాయులు, వాలంటీర్ల ద్వారా గ్రామ పంచాయతీల వారీగా శిబిరాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు శిబిరాలకు నాయకత్వం వహించాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు విద్య లో ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓపై తప్పుడు కేసు సమంజసం కాదు

### డీహెచ్ వీపీపీ సూపరింటెండ్ శ్రీధర్



**పెద్దపల్లి,మే 01(నినాదం):** విధినిర్వహణలో తనిఖీకి వెళ్లిన డిఎంహెచ్ఓ జి.అన్నప్రసన్నపై తప్పుడు కేసు పెట్టించడం సమంజసం కాదని జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండు డా శ్రీధర్ తెలిపారు.గురువారం ఆయన డిఎంహెచ్ఓను కలిసి పరామర్శించారు. తనపై జరిగిన దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాకు పై అంశంపై లేఖవిడుదల చేసారు. తనకు వచ్చిన ఫిర్యాధుమేరకే డిఎంహెచ్ ఓ గోదావరిఖనిలోని సదరు ప్రైవేట్ ఆసుపత్రికి తనిఖీకోసం వెళ్లారన్నారు. అక్కడ అన్ రిజిస్టర్డ్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించి తగిన చర్యలకు ఉపక్రమించగా,అక్కడి కొందరు ఆమె విధులకు అడ్డుపడ్డట్లు శ్రీధర్ సదరు లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా ఆమె పైనే ఆసుపత్రి ఉద్యోగితో తప్పుడు కేసు పెట్టించడం సమంజసం కాదన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సూపరిండెంట్ డా శ్రీధర్ తెలిపారు.,ఆయన వెంట ఉన్న సీనియర్ డాక్టర్లు సైతం డిఎంహెచ్ఓకు సంఘీభావాన్ని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే అధికారులకు సహకరించాలని కోరారు.

## రేషన్ బియ్యం విక్రయిస్తే కార్డు రద్దు

### అదనపు కలెక్టర్ మోతిలాల్



**మంచిర్యాల ప్రతి నిధి, మే 1, (నినాదం న్యూస్):** అర్హులైన నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఈ బియ్యం విక్రయించిన లబ్ధిదారుల రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. చౌక ధరల దుకాణాల ద్వారా జిల్లాలోని తాండూర్ మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన 11మంది రేషన్ కార్డుదారులు తాము ప్రభుత్వం ద్వారా పొందిన సన్నబియ్యంను విక్రయించిన సమాచారం మేరకు సంబంధిత లబ్ధిదారుల రేషన్ కార్డులు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. 11 మంది రేషన్ కార్డుదారులు అచలాపూర్ గ్రామానికి చెందిన కుంకుమొట్టి మహేష్‌కు బియ్యం విక్రయించిన సమాచారంతో మహేష్ నివాసంలో తనిఖీలు చేయగా సన్నబియ్యం విలువలు లభించాయని, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సంబంధిత రేషన్ కార్డుదారుల కార్డులను రద్దుచేయడం జరిగిందని తెలిపారు. నిరుపేదల కోసం చౌక ధరల దుకాణాల ద్వారా అర్హత గల రేషన్ కార్డుదా రులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం విక్రయిం చినట్లయితే సంబంధిత కార్డులు రద్దు చేయడంతో పాటు కార్డుదారులు, బియ్యం కొనుగోలు చేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

NINADAM CINEMA

## వేవ్స్ సమ్మిట్‌లో ఒక్కటైన తారలు...



నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ వేవ్స్ ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్‌తో ఈ వేవ్స్ సమ్మిట్‌ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు అయ్యారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్, రణ్‌బీర్ కపూర్, దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్‌లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్‌లాల్, హేమమాలినీ, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్‌లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

## ఆచితూచి అడుగులేస్తున్న విశ్వక్‌సేన్

టాలీవుడ్ యంగ్ హీరోలలో మాస్‌క దాస్ విశ్వక్ సేన్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. లైలా డిజాస్టర్ తో కాస్త డిస్సాయింట్ అయిన విశ్వక్ సేన్ ఇప్పుడు చేయబోయే సినిమాల పట్ల ఆచి తూచి అడుగులు వేస్తున్నాడు. ఈ సారి ఎలాగైనా సూపర్ హిట్ కొట్టాలని కసితో ఉన్నాడు విశ్వక్ సేన్. బూతు, వల్గారిటీ లేకుండా ఫ్యామిలీ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టుకుని సినిమాలు చేస్తున్నాడు విశ్వక్. అందులో భాగంగా జాతి రత్నాలు దర్శకుడు కెవి అనుదీప్‌తో ఫంకీ అనే చేస్తున్నాడు. సితార ఎంటర్‌టైనెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాతో పాటు మరి కొన్ని కథలు వింటున్న విశ్వక్ సేన్ మరో సినిమాను కూడా లాక్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాకు కల్ట్ అనే టైటిల్ కూడా రిజిస్టర్ చేసినట్టు సమాచారం. దర్శకుడు తదితర వివరాలు ఏవి తెలియలేదు కానీ ఈ సినిమాను మాజీ మంత్రి శ్రీనివాస యాదవ్ తనయుడు నిర్మిస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబందించి ప్రీ ప్రొడక్షన్ వర్క్ పనులు చక చక జరుగుతున్నాయట. మిగిలిన వివరాలను త్వరలో అధికారకంగా ప్రకటించనున్నారు.






### మూవీ డిజిస్టర్‌పై రకుల్ భర్త జాకీ భగ్నాని ఆవేదన

## సినిమాల కోసం ఆస్తులు అమ్ముకున్నాం

టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో అవకాశాలు తగ్గాక బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ ఆడపాదడపా సినిమాలు చేస్తూ తన స్నేహితుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. పెళ్లయ్యాక కూడా వీరి రాత మారడం లేదు. రకుల్ నటిగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతుంది. అలానే రకుల్ ప్రీత్ సింగ్ భర్త అయిన జాకీ నిర్మాతగా రాణించలేకపోతున్నారు. ఆయన బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలలో 'బడే మియా ఛోటే మియా' అనే భారీ బడ్జెట్ చిత్రం నిర్మించారు. గత ఏడాది వేసవిలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. అయితే ఈ మూవీ వైఫల్యంపై తాజాగా జాకీ స్పందించారు. ఈ చిత్రం వలన తాము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సినిమా కోసం ఆస్తులు సైతం తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని జాకీ స్పష్టం చేశారు. ఇది నాకు జీవితంలో ముఖ్యమైన గుణపాఠం నేర్పింది. ఒక ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తే సరిపోదని, మూవీ రిలీజ్ అయ్యాక అర్థమైంది. మా కథతో ప్రేక్షకులు ఎందుకు కనెక్ట్ కాలేకపోయారనే దానిపై ఒక్కసారి విశ్లేషించుకోవాలి. ప్రేక్షకుల నిర్ణయం సరైనదే కావచ్చు, వారిని తప్పు పట్టకుండా దీనిని ఒక పాఠంగా స్వీకరించి భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడాలి అని జాకీ అన్నారు. ఇక ఈ మూవీ కలెక్షన్స్ గురించి మాట్లాడిన ఆయన మేము పెట్టిన పెట్టుబడిలో 50 శాతం తక్కువే వసూళ్లు వచ్చాయి. ఈ విషయాలు చెప్పడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు కాని, లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో చిత్రం తీసాం.కాని అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయాం అని జాకీ భగ్నానీ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా' బడే మియా ఛోటే మియా' తెరకెక్కగా, ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, అలయ ఎఫ్, సోనాక్షి సిన్హా వంటి తారలు కీలక పాత్రలు పోషించారు.

## నాని నట విశ్వరూపం

### చీకటి కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం



తెలుగు ప్రేక్షకులకు ఫ్రాంఛైజీ రుచిని 'హిట్' సినిమాలు బలంగా చూపించాయి. నాని కీలక పాత్రలో 'హిట్: ది థర్డ్ కేస్'తో మూడో చిత్రం విడుదలయ్యింది. ప్రచార చిత్రాలు, ఫ్రాంఛైజీపై ఉన్న నమ్మకం ఈ సినిమాపై మరిన్ని అంచనాల్ని పెంచాయి. దర్శకుడు శైలేష్ కొలను మూడో సినిమాతో ఎలాంటి ప్రభావం చూపించాడు. క్రూరత్వం నింపుకొన్న అర్జున్ సర్కార్ అనే పోలీస్ పాత్రలో నాని నటన ఎలా ఉందన్నదే సినిమా కథ. అర్జున్ సర్కార్ (నాని) ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్‌లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో క్రూరమైన ఓ హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అది ఎవరు చేశారో పరిశోధిస్తుండగా అచ్చం అదే తరహాలో దేశవ్యాప్తంగా 13 హత్యలు జరిగిన సంగతి వెలుగులోకి వస్తుంది. దీని వెనుక ఓ పెద్ద నెట్‌వర్క్ ఉందని అర్జున్ తెలుసుకుంటాడు. దాన్ని ఛేదించేందుకు బీహార్, గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళ్తాడు. ఆ కేస్ కొలిక్కి వచ్చేలోపు అర్జున్ విశాఖకి బదిలీ అవుతాడు. అక్కడికి వచ్చాక కూడా ఈ కేస్‌ని ఛేదించేందుకు ఏం చేశాడు? వరుసగా జరుగుతున్న ఈ హత్యల వెనుక దాగిన చీకటి కోణాలేమిటి?వాటిని చేయిస్తున్నది ఎవరు? ఆయనకీ మృదుల (శ్రీనిధి)కీ మధ్య ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై ఆవిష్కరించారు. ఫ్రాంఛైజీ వచ్చిన తొలి రెండు 'హిట్' సినిమాల్లో పరిశోధనాత్మక కోణమే ఎక్కువ. మూడో కేసుగా రాసుకున్న ఈ కథలో నేర పరిశోధనతో పాటు, ఓ చీకటి ప్రపంచాన్నీ ఆవిష్కరించాడు దర్శకుడు. భయపెట్టే ఆ ప్రపంచంలోకి హీరో వెళ్లడం, తను అనుకున్న లక్ష్యాన్ని ఛేదించడం ఇందులో కీలకం. అయితే, ఆ చీకటి ప్రపంచాన్ని చూపించిన విధానంలోనే సమస్యలున్నాయి. నాని సినిమాలో అలాంటి ప్రపంచాన్ని చూడటం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. సమాజంలో హింసాత్మక ఆలోచనల్ని మరింతగా ప్రేరేపించినట్టుగా ఉండే ఈ చీకటి కోణం, రక్తం ఏరులై పారే సన్నివేశాలు సున్నిత మనస్తత్వమున్న ప్రేక్షకులకు మింగుడు పడవు. నిజంగా మన చుట్టూ ఉన్న మనుషులకి ఇలాంటి ఆలోచనలు వస్తే ఏమిటనే భయాన్ని పెంచుతుందీ చిత్రం. పలు హాలీవుడ్ చిత్రాల్ని గుర్తు చేసే ఈ కథ, నేపథ్యం... ఓ మంచి క్రైమ్ థ్రిల్లర్ అనుభూతినైతే పంచుతుంది. కథ, కథనాలు చాలావరకూ ఊహకు తగ్గట్టుగా సాగినా నాని నటన, ఆయన పోషించిన అర్జున్ సర్కార్ పాత్ర సినిమాని నిలబెడతాయి. సీటీకే ప్రపంచం ఒకటి ఉందని హీరో కనిపెట్టే సన్నివేశాలు సినిమాకి కీలకం. పద్మవ్యూహంలాంటి ఆ ప్రపంచంలోకి హీరో అడుగు పెట్టడం, అక్కడ చేసే పోరాటం ద్వితీయార్థంలో కీలకం. ఓ గేమ్ తరహాలో సాగే యాక్షన్ ఘట్టాలు సినిమాకి హైలైట్. నాని తనలోని పతాక స్థాయి నటనను ఆవిష్కరించాడు. చాలాసార్లు నాని వన్ మ్యాన్ షో చేశాడు. అర్జున్ సర్కార్ పాత్రలో ఆయన ఒదిగిన తీరు, గాఢతతో కూడిన ఆయన నటన, పోరాట ఘట్టాలు ఈ సినిమాకి హైలైట్. కథానాయిక శ్రీనిధి శెట్టి పాత్రలోనూ బలం ఉంది. ప్రతినాయకుడిగా ప్రతీక్ బబ్బర్ నటన మెప్పించినా, విలనిజం హీరోకి సవాల్ విసిరేలా ఉండదు. సముద్రఖని, కోమలి ప్రసాద్ అలవాటైన పాత్రల్లోనే కనిపిస్తారు. పతాక సన్నివేశాల్లో పలువురు నటుల మెరుపులు సినిమాకి ప్రధాన ఆకర్షణ.

## శ్రీవిష్ణు సింగిల్ మూవీ డైలాగ్‌ల వివాదం



మంచువిష్ణుకు క్షమాపణలు చెప్పిన శ్రీవిష్ణు టాలీవుడ్ యంగ్ హీరో శ్రీవిష్ణు హ్యాట్రిక్ హిట్స్‌తో దూసుకెళ్తున్నాడు. సినిమా సినిమాలు తన మార్కెట్ పరిధి పెంచుతుంటూ తనకంటూ మినిమం గ్యారెంటీ మార్కెట్ ఉండేలా చేసుకున్నాడు. ఈ యంగ్ హీరో నటించిన లేటెస్ట్ సినిమా సింగిల్. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద సమర్పణలో డైరెక్టర్ కార్తిక్ రాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో హాట్ బ్యూటీ కేతికాశర్మ, లవ్ టుడే భామ ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. వేసవి కానుకగా మే 9న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. అందులో భాగంగా ఇటీవల ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు. అయితే ట్రైలర్‌లో మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమాలోని శివయ్యా డైలాగ్‌ను అలాగే మంచు కురిసి పోవడం వంటి కొన్ని డైలాగ్స్ ఇప్పుడు పలు వివాదాలకు కారణం అయ్యాయి. శ్రీ విష్ణు చెప్పిన ఈ డైలాగ్స్‌కు కన్నప్ప టీమ్ నొచ్చుకోవడంతో వారికి క్షమాపణలు చెప్తూ శ్రీ విష్ణు మాట్లాడుతూ మా సింగిల్' మూవీ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ట్రైలర్‌లోని కొన్ని డైలాగ్స్‌కు 'కన్నప్ప' టీమ్ హర్ట్ అయిందని తెలిసింది. తెలిసిన వెంటనే ఈ వీడియో చేస్తున్నాం. ఆ డైలాగ్స్ ఉద్దేశపూర్వంగా చేసినవి కాదు, అది తప్పుగా కన్వే అయింది. వెంటనే మేము ఆ సన్నివేశాలను సినిమాలో నుండి తొలగించాం. చిరు, బాలయ్య, వెంకటేష్, అల్లు అరవింద్ గారి రిఫరెన్స్‌లను పాజిటివ్‌గా తీసుకున్నాం. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే సారీ. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకుంటాం. మేమంతా ఓ కుటుంబంలా ఉంటాం. ఒకరిని ఒకరం బాధపెట్టుకోవాలనే ఉద్దేశం నాకు లేదని వీడియో రిలీజ్ చేసాడు శ్రీ విష్ణు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741